జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | మంగళవారం 28 జనవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 300 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




# సంపద సృష్టించాలి



- ఫిజికల్ హెల్త్ ఇండెక్స్‌లో ఏపీ స్థానం ఇదే...
- వైసీపీ హయాంలో ప్రభుత్వ కార్యాలయాల తాకట్టు
- "ఆర్థిక పరిస్థితి చూసి.. ఆ రాష్ట్ర పరిస్థితి చెప్పగలం
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటేనే సంక్షేమం, అభివృద్ధి
- ఏ రాష్ట్రమైనా బాగుపడాలంటే సంపద సృష్టించాలి
- ఆదాయం పెంచి.. సంక్షేమానికి డబ్బు కేటాయించాలి
- అప్పులు చేసి తిరిగి చెల్లించే శక్తి ఏపీకి లేదు
- అందుకే గత ప్రభుత్వం ప్రభుత్వ ఆఫీసులను తాకట్టు పెట్టారు
- నీతి ఆయోగ్ ఇచ్చిన రిపోర్టుపై మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు
- ప్రభుత్వ కార్యాలయాలను తాకట్టు పెట్టింది
- గత ఐదేళ్లలో వచ్చిన డబ్బును ఏం చేశారో తెలియడం లేదు

**అమరావతి**

ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించిందని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఏపీ ఆర్థిక పరిస్థితిని నీతి ఆయోగ్ నివేదిక వివరించిందని అన్నారు. నీతి ఆయోగ్ నివేదికలో ఏపీ ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ఆర్థిక విధ్వంసానికి నీతి అయోగ్ నివేదికే నిదర్శనమని చెప్పారు. రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం అందరూ ఆలోచించాలని తెలిపారు. ఆరోగ్యం, ఆర్థిక అంశాల్లో ఏపీలో ఉన్న పరిస్థితిని నీతి ఆయోగ్ వెల్లడించింది. ఈ నివేదికపై సీఎం చంద్రబాబు స్పందించారు. నాయకుల సమర్థత ఆధారంగా ఆ రాష్ట్ర ప్రజల భవిష్యత్ ఆధారపడి ఉంటుందని అన్నారు. నాయకుల అసమర్థత, తెలియని తనంతో రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారుతుందని సీఎం చంద్రబాబు చెప్పారు.

వైసీపీ హయాంలో ప్రభుత్వ కార్యాలయాల తాకట్టు..

నీతి అయోగ్ ఇచ్చిన నివేదిక ఏపీ ఆర్థిక పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందనేది వివరించిందని అన్నారు. 2014-2015 నుంచి 2022-2023 వరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నీతి ఆయోగ్ సమీక్షించిందని అన్నారు. ఫిజికల్ హెల్త్ ఇండెక్స్‌లో ఏపీ చివరిలో ఉందని నీతి ఆయాగ్ చెప్పిందని గుర్తుచేశారు. ఏపీకి కనీసం అప్పు తీసుకునే అర్హత కూడా లేకుండా గత జగన్ ప్రభుత్వం చేసిందని మండిపడ్డారు. కనీసం చేసిన అప్పులకు వడ్డీలు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అభివృద్ధి పనులపై - మిగతా3లో



## ఉత్తరాంధ్రకు ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి

- సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ చరిత్ర సృష్టించింది
- విశాఖలో ప్రజాప్రతినిధుల సమావేశంలో మంత్రి నారా లోకేష్
- క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలను బలోపేతం చేయడంపై నేతలు దష్టిసారించాలి.

**విశాఖపట్నం**

ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ఇంటింటికి వెళ్లి నేతలు వివరించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన అందుబాటులో ఉన్న ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులు, నాయకులతో లోకేష్ సమావేశమయ్యారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలతో పాటు సంస్థాగత అంశాలపై దాదాపు రెండున్నర గంటల పాటు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలను బలోపేతం చేయడంపై నేతలు దష్టిసారించాలి. కోటికి పైగా సభ్యత్వ నమోదుతో తెలుగుదేశం పార్టీ చరిత్ర సష్టించింది. కార్యకర్తలకు అన్ని విధాల అండగా నిలవాలి. పార్టీ సుప్రీం. పార్టీ వల్లే ఈ స్థాయిలో ఉన్నామని నాయకులు గుర్తుంచుకోవాలి. పార్టీ వల్లే నేను యువగళం పాదయాత్ర చేయగలిగా. ఏపీ అభివద్ధికి ప్రధాని మోడీ సహకరిస్తున్నారు. ఎన్డీయే ప్రభుత్వ సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్న కసి ఉండాలి. ప్రతి అంశాన్ని సీరియస్ గా తీసుకోవాలి. ప్రజా సమస్యల పరిష్కారానికి కషి చేయాలని మంత్రి లోకేష్ నేతలకు - మిగతా3లో

## రైతులు కన్నీరు పెట్టినా కనికరించలేదు

- ఇరిగేషన్ శాఖలో అనేక కీలక ప్రాజెక్టుల పనులు నిలిపివేశారు
- కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం ఆధ్వర్యంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు చేపట్టాం
- ఉత్తరాంధ్ర, రాయలసీమకు నీరు ఇవ్వాలని చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారు
- ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకున్నా కొంతవరకైనా నీరు ఇచ్చేలా పనులు చేస్తున్నాం
- మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యలు



**విజయవాడ**

గత ఐదేళ్లల్లో విధ్వంసకరమైన పాలన సాగిందని.. ఇరిగేషన్ శాఖలో అనేక కీలక ప్రాజెక్టు ల పనులు నిలిపివేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. నీరు అందక రైతులు కన్నీరు పెట్టినా జగన్ ప్రభుత్వం కనికరం చూపలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం ఆధ్వర్యంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు చేపట్టామని తెలిపారు. - మిగతా3లో



## ప్రధాని మోదీకి పేద ప్రజల కంటే 'వారే' ముఖ్యం

- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- అదానీ, అంబానీ లాంటి వాళ్లకు దేశ సంపదను దోచి పెడుతోన్నారు
- రాజ్యాంగం లేకుంటే దేశంలో ఎవరు మిగలరు
- రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను మోదీ ప్రభుత్వం అవమానిస్తోంది

## కూటమి పార్టీలపై స్పందించవద్దు

- జన సైనికులకు పవన్ కల్యాణ్ కీలక సూచనలు
- సోషల్‌మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు, కూటమి అంతర్గత విషయాలపై ఎవరైనా నాయకులు స్పందించినా సరే.. ఎవరూ ప్రతిస్పందించవద్దు
- 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ - టీడీపీ - బీజేపీ కూటమి సాధించిన అద్వితీయ ఘన విజయం చారిత్రాత్మకం
- అనవసరమైన వివాదాల జోలికి, విభేదాల జోలికి వెళ్ళవద్దని విజ్ఞప్తి




**అమరావతి**

జనసేన కార్యకర్తలకు, నాయకులకు ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక సూచనలు చేశారు. అనవసరమైన వివాదాల జోలికి వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. సోషల్‌మీడియాలో వచ్చే తప్పుడు వార్తలు, కూటమి అంతర్గత విషయాలపై ఎవరైనా నాయకులు స్పందించినా సరే.. ఎవరూ ప్రతిస్పందించవద్దని సూచించారు. ఈ మేరకు జనసైనికులకు పవన్ కల్యాణ్ సుదీర్ఘ లేఖ రాశారు. పవన్ కల్యాణ్ రాసిన లేఖ యదాతథంగా.. ప్రియమైన జనసైనికులకు, వీరమహిళలకు, జనసేన నాయకులకు నా హృదయపూర్వక నమస్కారం, 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ - టీడీపీ - బీజేపీ కూటమి సాధించిన అద్వితీయ ఘన విజయం చారిత్రాత్మకం. ఇది కేవలం ఒక్క కూటమి బలం మాత్రమే కాదు.. గత ఐదేళ్ల వైసీపీ నిరంకుశ పాలనపై, పాలకుల అవినీతిపై, సంఘ విద్రోహక చర్యలపై, చట్ట సభల్లో వారు - మిగతా3లో

## వక్ఫ్ సవరణల బిల్లుకు జేపీసీ ఆమోదం

- ఎన్డీయే ప్రతిపాదించిన 14 సవరణలకు ఆమోదం
- విపక్షాలు సూచించిన మార్పులకు తిరస్కరణ
- "మొత్తం 44 సవరణలు చర్చకు వచ్చాయి
- సభ్యులందరిని సవరణలు సూచించాల్సిందిగా కోరాం
- 6 నెలలపాటు సమగ్ర చర్చ జరిపాం
- జేపీసీ కమిటీ ఛైర్మన్ జగదాంబికా పాల్ ఆ వివరాలు వెల్లడి



## జగన్‌కు సుప్రీంకోర్టులో ఊరట

- కేసులను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని రఘురామ కృష్ణంరాజు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది
- జగన్ బెయిల్ రద్దు, కేసుల విచారణ వేరే కోర్టుకి తరలించాలంటూ రెండు పిటిషన్లు వేశారు
- బెయిల్‌పై ఉన్న జగన్, ఇప్పటివరకు నిబంధనలు ఉల్లంఘించినట్టు లేదని తెలిపింది న్యాయస్థానం

**హైదరాబాద్**

జగన్‌కు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఆయనపై ఉన్న కేసులను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని రఘురామ కృష్ణంరాజు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఆయన బెయిల్ రద్దు చేయాలని వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు పిటిషనర్. సోమవారం వాదనల్లో అసలేం జరిగింది? జగన్ బెయిల్ రద్దు, కేసుల విచారణ వేరే కోర్టుకి తరలించాలంటూ రెండు పిటిషన్లు వేశారు ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు. ఈ రెండింటిపై - మిగతా3లో



# ప్రధాని మోదీకి పేద ప్రజల కంటే 'వారే' ముఖ్యం

**భోపాల్, జనవరి 27:** ప్రధాని నరేంద్ర మోదీకి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యమని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అదానీ, అంబానీ లాంటి వాళ్లకు దేశ సంపదను దోచి పెడుతోన్నారంటూ ప్రధాని మోదీపై ఆయన మండిపడ్డారు. రాజ్యాంగం లేకుంటే దేశంలో ఎవరు మిగలరని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను మోదీ ప్రభుత్వం అవమానిస్తోందని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బీఆర్ అంబేద్కర్ జన్మస్థలమైన మధ్యప్రదేశ్‌లోని మోవ్ వేదికగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ మాట్లాడారు.



ఈ సందర్భంగా మోదీ పాలనలో అంబేద్కర్‌కు జరుగుతోన్న అవమానాన్ని ఆయన వివరించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా జరగనుంది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేతోపాటు వయనాడ్ ఎంపీ ప్రియాంక వాద్రా తదితర అగ్రనేతలు హాజరయ్యారు. అలాగే వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఆ పార్టీ ముఖ్య నేతలు సైతం ఈ ర్యాలీకి విచ్చేశారు. దాదాపు 2 లక్షల మంది పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ ర్యాలీ గురించి మధ్యప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడు జీతు పట్వారీ మాట్లాడుతూ.. ప్రజల హక్కులు.. మరి ముఖ్యంగా 'భావ ప్రకటనా స్వేచ్ఛ'ను కాపాడటంతోపాటు రాజ్యాంగాన్ని రక్షించడమే లక్ష్యంగా చేసుకొని ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశాన్ని నిరంతరం ఆయన ప్రజల మధ్యకు తీసుకు వెళ్తారన్నారు. మరోవైపు స్వాతంత్ర్య సమరయోధులను అవమానించడం.. రాజ్యాంగాన్ని బలహీన పరుస్తోందంటూ బీజేపీపై కాంగ్రెస్ పార్టీ నేతలు తరచూ ఆరోపిస్తున్నారు. అలాగే రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను సైతం బీజేపీ నేతలు అవమానిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశాన్ని ప్రజల మధ్యకు బలంగా తీసుకు వెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ చర్యలు చేపట్టింది. అందులోభాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఆ క్రమంలో గ్రామాలు, మండలాలు, జిల్లాలు, రాష్ట్ర స్థాయిలో ర్యాలీలు, పాదయాత్రలు నిర్వహించి.. ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా చొచ్చుకు వెళ్లేలా ఆ పార్టీ అడుగులు వేస్తోంది. ఇంకోవైపు నిన్న అంటే.. జనవరి 26వ తేదీ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్.. బీఆర్ అంబేద్కర్ జన్మించిన మోవ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని పరోక్షంగా విమర్శించారు. కొంత మందికి బీఆర్ అంబేద్కర్ జన్మస్థలం మోవ్ పర్యాటక ప్రాంతమైందంటూ ఆయన వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఇక మోవ్‌లో రాహుల్ గాంధీ ప్రసంగించే ర్యాలీలో రాజకీయ ప్రసంగాలపై స్థానిక జిల్లా యంత్రాంగం ఆంక్షలు విధించింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండిపడుతోన్నాయి. ఇది అప్రజాస్వామికమని ఆ పార్టీ నేతలు అభివర్ణిస్తున్నారు.

# మహా కుంభమేళా సందర్భంగా గంగా నదిలో మునిగితే పేదరికం తొలగిపోతుందా?

**భోపాల్:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా సందర్భంగా బీజేపీ నేతలు పవిత్ర స్నానాలు ఆచరించడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్రంగా విమర్శించారు. వారు గంగా నదిలో మునిగితే దేశంలో పేదరికం తొలిగిపోతుందా? ఆకలితో ఉన్నవారి కడుపులు నిండుతాయా? అని ప్రశ్నించారు. సోమవారం మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జరిగిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధన్' సభలో మల్లికార్జున్ ఖర్గే మాట్లాడారు. 'నేను ఎవరి విశ్వాసాన్ని ప్రశ్నించాలనుకోవడం లేదు. ఎవరైనా తప్పుగా భావిస్తే నేను క్షమాపణలు కోరుతున్నా. అయితే నాకు చెప్పండి. ఒక పిల్లవాడు ఆకలితో చనిపోతున్నప్పుడు, స్కూల్‌కు వెళ్లనప్పుడు, కార్మికులకు వారి బకాయిలు అందనప్పుడు, అటువంటి సమయంలో ఈ వ్యక్తులు (బీజేపీ నేతలు) వేల రూపాయలు ఖర్చు చేసి (గంగా నదిలో) మునగడానికి పోటీ పడుతున్నారు. ఫొటోల్లో బాగా కనిపించే వరకు వారి స్నానాలు కొనసాగుతాయి' అని విమర్శించారు. కాగా, ఇలాంటి వ్యక్తులు దేశానికి మేలు చేయలేరని మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. 'దేవుడిపై మాకు విశ్వాసం ఉంది. ప్రజలు ప్రతిరోజూ ఇంట్లో పూజలు చేస్తారు. అందరు మహిళలు పూజ తర్వాత తమ ఇళ్ల నుంచి బయటకు వస్తారు. ఎటువంటి సమస్య లేదు. కానీ మతం పేరుతో పేదలు దోపిడీకి గురవుతున్నారన్నది మా సమస్య' అని అన్నారు. అయితే ఖర్గేకు ముందు మాట్లాడిన రాహుల్ గాంధీ కూడా బీజేపీపై మండిపడ్డారు. మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ, అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ ద్వేషంతో కోట్లాది మంది హిందువుల విశ్వాసంపై దాడి చేస్తున్నదని ఆరోపించారు.



మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మరే ఇతర మత విశ్వాసం గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారా? అని తాను సవాల్ చేస్తున్నానని అన్నారు.

## వక్ఫ్ సవరణల బిల్లుకు జేపీసీ ఆమోదం



**న్యూఢిల్లీ:** వక్ఫ్ సవరణ బిల్లు పరిశీలనకు ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ పలు సవరణలతో బిల్లుకు సోమవారంనాడు ఆమోదం తెలిపింది. భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని ఎన్డీయే ప్రతిపాదించిన 14 సవరణలకు ఆమోదం లభించగా, విపక్షాలు సూచించిన మార్పులు తిరస్కరణకు గురయ్యారు. జేపీసీ సమావేశానంతరం కమిటీ చైర్మన్ జగదాంబికా పాల్ ఆ వివరాలను వెల్లడించారు. "మొత్తం 44 సవరణలు చర్చకు వచ్చాయి. సభ్యులందరిని సవరణలు సూచించాల్సిందిగా కోరాం. 6 నెలలపాటు సమగ్ర చర్చ జరిపాం. ఇదే మా చివరి సమావేశం. మెజారిటీ నిర్ణయం ప్రాతిపదికగా 14 సవరణలను కమిటీ ఆమోదించింది. విపక్షాలు సైతం సవరణలు సూచించాయి. ప్రతి సవరణను ఓటింగ్‌కు పెట్టాం. అయితే వారు సూచించిన సవరణలను సమర్థిస్తూ 10 ఓట్లు, వ్యతిరేకిస్తూ 16 ఓట్లు వచ్చాయి" అని జగదాంబిక పాల్ తెలిపారు.

**విపక్షాలు అసంతృప్తి**

కాగా, కమిటీలో ఎన్డీయే సూచించిన మార్పులకు ఆమోదం లభించడం, తాము సూచించిన మార్పులు తిరస్కరణకు గురికావడంపై ప్రతిపక్ష ఎంపీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ జరగలేదని అన్నారు. తమ వాదనలు వినలేదని, నియంతృత్వ ధోరణిలో జగదాంబికా పాల్ వ్యవహరించారని టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ ఆరోపించారు. "మేము ఏదైతే ఊహించామో ఇవాళ అదే జరిగింది. మమ్మల్ని మాట్లాడేందుకు అనుమతించ లేదు. నిబంధలు, విధివిధానాలను పాటించలేదు. సవరణలపై క్లాజ్ బై క్లాజ్ చర్చించాలని మేము కోరినప్పటికీ మమ్మల్ని మాట్లాడనీయలేదు. ఇది ప్రజాస్వామ్యానికి దుర్దినం" అని బెనర్జీ అన్నారు. అయితే బెనర్జీ ఆరోపణలను పాల్ తోసిపుచ్చారు. మొత్తం ప్రక్రియ అంతా ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిందని, మెజారిటీ అభిప్రాయలను కమిటీ ఆమోదించిందని చెప్పారు. వక్ఫ్ చట్టం-1995లో పలు మార్పులు తీసుకు వస్తూ కేంద్రం గత ఆగస్టులో బిల్లు తీసుకువచ్చింది. అనంతరం బిల్లు పరిశీలనను 21 మంది సభ్యులతో కూడిన జేపీసీకి అప్పగించింది.

## పాలపుంతలా కంభమేళా..
## స్పేస్ స్టేషన్ నుంచి ఫోటో తీసిన ఆస్ట్రోనాట్



**న్యూఢిల్లీ:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ్‌లో పవిత్ర స్నానాలు చేసేందుకు కోట్లాది జనం వెళ్తున్నారు. ఆ త్రివేణి సంగమ ప్రదేశం ఇప్పుడు రాత్రిపూట దీపకాంతులతో వెలిగిపోతున్నది. కోట్లాది జనాల్ని ఆకర్షిస్తున్న ఆ కుంభమేళా.. ఆకాశం నుంచి కూడా అద్భుతంగా కనిపిస్తోంది. ఆ సనాతన సంప్రదాయ సమ్మేళనాన్ని.. నాసాకు చెందిన ఆస్ట్రోనాట్ తన కెమెరాలో బంధించారు. ఆస్ట్రోనాట్ డాన్ పెటిట్ కుంభమేళాకు చెందిన ఫోటోను రిలీజ్ చేశారు. రాత్రి పూట త్రివేణి సంగమ ప్రదేశం.. లైట్ల వెలుతురులో ఓ నక్షత్ర కూటమిలా కనిపిస్తున్నది. ఆస్ట్రోఫోటోగ్రఫీకి పెటిట్ చాలా ఫేమస్. గంగానది ఒడ్డున జరుగుతున్న కుంభమేళా ఫోటో ఇదే అని, ప్రపంచంలో ఒకే చోట హాజరైన అతిపెద్ద మానవ సమాహారం అని ఆ ఫోటోకు క్యాప్షన్ ఇచ్చాడతను. గంటకు 28 వేల కిలోమీటర్ల వేగంతో భ్రమిస్తున్న అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ఫోటోను తీశారు. హైపవర్డ్ కెమెరాల ద్వారా ఈ అద్భుతాన్ని బంధించారు. ఆ ఫోటోపై ఇంటర్నెట్ యూజర్లు కూడా స్పందిస్తున్నారు. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయంటూ కామెంట్ చేస్తున్నారు.

## ప్రయాగ్ రాజ్ నీటితో
## ఇంట్లో చేయవచ్చా

**అలహాబాద్ :** ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్సవాల్లో మహా కుంభమేళా ఒకటి. నేటి నుంచి మహా కుంభమేళా ప్రారంభం అయ్యింది. ఫిబ్రవరి 26 వరకు ఈ మహా కుంభమేళా జరగనుంది. దీన్ని ఘనంగా ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లోనిర్వహిస్తున్నారు. ఈ మహా కుంభమేళాకి లక్షలాది భక్తులు వెళ్తుంటారు. పవిత్ర నదులు అయిన గంగా, యమునా, సరస్వతి మూడు నదుల సంగమంలో స్నానం చేయడానికి భక్తులు ఎక్కువగా వస్తుంటారు. మొత్తం నాలుగు ప్రదేశాల్లో ఈ మహా కుంభమేళాజరుగుతుంది. అలహాబాద్ ప్రయాగ్‌రాజ్ , హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్‌ల జరుగుతుంది. ఎంతో అంగరంగ వైభవంగా జరిగే ఈ మహా కుంభమేళాను 12 ఏళ్లకు ఒకసారి నిర్వహిస్తారు. వివిధ దేశాల నుంచి కూడా ఈ కుంభమేళాకు భక్తులు వెళ్తుంటారు. అయితే కొందరికి ఈ కుంభమేళాకు వెళ్లడానికి వీలు కుదరదు. వ్యక్తిగత సమస్యలు, దూరం వంటి కారణాల వల్ల చాలా మంది కుంభమేళాలో స్నానం చేయలేరు. దీంతో పుణ్యం రాదేమో అని బాధపడుతుంటారు. అయితే మీరు మహా కుంభమేళాకు వెళ్లకపోయిన కూడా స్నానం చేసే ప్రతిఫలం పొందాలంటే మాత్రం కొన్ని నియమాలు పాటించాలని పండితులు చెబుతున్నారు.మహా కుంభమేళాకు వెళ్లడానికి అందరికి కూడా వీలుపడదు. అలాంటి వారు ఎవరైతే వెళ్తారో వారిని నీరు తీసుకురమ్మని చెప్పండి. వారు తీసుకొచ్చిన నీటిలో మీరు కాస్త నీరు కలిపి ఆ నీటితో స్నానం చేయండి. కనీసం చుక్క నీరు అయిన కూడా మీకు పుణ్యం లభిస్తుందని పండితులు చెబుతున్నారు. మీరు తెలిసిన వారు కూడా ఎవరూ కుంభమేళాకు వెళ్లడం లేదు అనుకుంటే.. కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఇక్కడి నీరు, ప్రసాదాలు పంపుతాయి. వాటిలో మీరు మీ డిటైల్స్ అన్ని కూడా నమోదు చేసుకుంటే మీకు తప్పకుండా అన్ని వస్తాయి. ఇలా చేయడం వల్ల కూడా మీకు పుణ్యం లభిస్తుందని పండితులు చెబుతున్నారు. ఈ పవిత్ర స్నానం చేయడానికి ఎందరో భక్తులు భారీ సంఖ్యలో తరలి వెళ్తుంటారు. 12 ఏళ్లకు ఒకసారి జరిగే ఈ మహా కుంభమేళాకి తప్పకుండా వెళ్లాలని చాలా మంది ప్లాన్ చేసుకుంటారు.ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమంలో ఎక్కువగా పవిత్ర స్నానాలు చేస్తారు. ఇక్కడ స్నానం చేయడం వల్ల పాపాలు అన్ని కూడా తొలగిపోతాయని నమ్ముతారు. అయితే ఈ త్రివేణి సంగమం నుంచి నీరు ఇంటికి తీసుకొచ్చి చల్లితే ఇంట్లో ఉన్న గ్రహ, వాస్తు దోషాలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు. త్రివేణి ఘాట్ నుంచి తీసుకొచ్చిన నీటిని స్నానం చేసే వాటర్‌లో కలపడం వల్ల మానసిక సమస్యలు అన్ని కూడా క్లియర్ అయి ప్రశాంతంగా ఉంటారు. ఈ మహా కుంభమేళా నీటిలో స్నానం మాత్రమే ఆచరించకుండా.. ఇంటికి తీసుకొచ్చి చల్లితే పాపాలు అన్ని కూడా తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు.

## మహారాష్ట్రలో విజృంభిస్తున్న గుల్లెయిన్ బారే సిండ్రోమ్..!
## పుణేలో వందకుపైగా బాధితులు..!

గుల్లెయిన్ బారే సిండ్రోమ్‌తో మహారాష్ట్రలో తొలి మరణం నమోదైనట్లుగా



తెలుస్తున్నది. సోలాపూర్‌లో ఓ వ్యక్తి మరణించగా.. మరణానికి జీబీఎస్ కారణంగా మరణిం చినట్లుగా ఆరోగ్యశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలో సిండ్రోమ్ బారినపడుతున్న రోగుల సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉన్నది. పుణేలోనే వంద మందికిపైగా రోగులున్నారు. మృతుడిని సోలాపూర్ నివాసిగా గుర్తించారు. సదరు వ్యక్తి కొద్దిరోజుల కిందట పుణేకు వచ్చాడని.. ఆ సమయంలోనే సిండ్రోమ్ సోకినట్లుగా భావిస్తున్నారు.

**పుణేలో పెరుగుతున్న రోగులు..**

ఇమ్యునోలాజికల్ నరాల వ్యాధి గుల్లెయిన్ బారే సిండ్రోమ్ వ్యాప్తి పుణేలో ఎక్కువగా కనిపిస్తున్నది. ఆదివారం నాటికి సంఖ్య వందకుపైగా దాటింది. పుణేలో జీబీఎస్ సోకిన వారి సంఖ్య 101కి పెరిగింది. ఇందులో 68 మంది పురుషులు, మరో 33 మంది మహిళలు ఉన్నారు. ఇందులో 16 మంది రోగుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వారికి వెంటిలేటర్ సహాయంతో చికిత్స అందిస్తున్నారు. పుణే మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన రాపిడ్ రెస్పాన్స్ టీం, ఆరోగ్యశాఖ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. ముఖ్యంగా పుణేలోని సింఘాడ్ రోడ్డులో గరిష్ఠ సంఖ్యలో రోగులను గుర్తించారు. ప్రస్తుతం ప్రత్యేకంగా నిఘా వేశారు. ఇప్పటివరకు, రాష్ట్రంలో 25,578 ఇళ్లను సర్వే చేశారు. ఇందులో 15,761 ఇండ్లు పుణే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయి. మరో 3,719 నివాసాలు చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయి. 6,098 ఇండ్లు రూరల్ ప్రాంతానికి వస్తాయి.

**జీబీఎస్ అంటే ఏంటీ?**

గుల్లెయిన్ బారే సిండ్రోమ్.. జీబీఎస్ అనేది రోగనిరోధక నాడీ వ్యాధి. వ్యాధి సోకితే చేతులు, కాళ్లు అకస్మాత్తుగా తిమ్మిరి వస్తాయి. కండరాలు బలహీనంగా మారుతాయి. వ్యాధి లక్షణాల్లో బలహీనత.. విరేచనాలు ఉంటాయి. సాధారణంగా జీబీఎస్ సమస్య బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్ రోగనిరోధక శక్తిని కూడా బలహీనంగా మారుస్తుంది. పిల్లలు, యువత ఎక్కువగా ఈ వ్యాధి బానిపడుతున్నారు. వ్యాధి బారినపడ్డ వారంతా కోలుకుంటుండడం విశేషం. తాగునీటిని శుభ్రంగా ఉంచుకోవాలని, మరిగించి చల్లార్చిన నీటినే తాగాలని ప్రభుత్వం ప్రజలకు సూచించింది. ఆహారం సైతం శుభ్రంగా ఉంచుకోవాలని.. కూరగాయాలను శుభ్రంగా కడుక్కోవాలని.. బాగా ఉడికించి తినాలని వైద్యశాఖ అధికారులు

CORRIGENDUM TO THE DETAILED PUBLIC STATEMENT FOR ATTENTION TO THE SHAREHOLDERS OF

**MIZZEN VENTURES LIMITED**

(Formerly known as Jyothi Infraventures Limited) ("MVL"/ "TARGET COMPANY" / "TC")
(Corporate Identification No. L70200TG1995PLC019867)
Registered Office: Flat No 704, D Block Tower A, Aparna heights, Kondapur Main Road, Laxmi Nagar, Kondapur, K. V. Rangareddy, Serilingampally, Telangana, India, 500084;
Phone No.: +91- 8639410322; Email id: cs@jyothiinfra.com; Website: www.jyothiinfra.com

In compliance with Regulations 3 (1) and 4 read with Regulations 15 of the SEBI (SAST) Regulations, 2011

This corrigendum to the detailed public statement is being issued by Navigant Corporate Advisors Limited, on behalf of Mr. Sandeep Dsilva ("Acquirer-1"), Mr. Anil Anand Khot ("Acquirer-2"), Mr. Nimesh Sahadeo Singh ("Acquirer-3"), Mr. Chetan Mehrotra ("Acquirer-4"), Mr. Rajiv Jaisukhlal Vaghani ("Acquirer-5") and Mr. Hiren Kishor Deshpande ("Acquirer-6") (Acquirer-1, Acquirer-2, Acquirer-3, Acquirer-4, Acquirer-5 and Acquirer-6 hereinafter collectively referred to as the "Acquirers") in compliance with the Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011, as amended **("SEBI (SAST) Regulations")** and the SEBI Observation Letter No. SEBI/HO/CFD/RAC/DCR-2/P/OW/2404/2025 dated January 22, 2025 in respect of Open Offer **("Offer")** for the acquisition up to 57,21,300 Equity Shares of Rs. 10/- each representing 26.01%* of the expanded equity and voting share capital of the Target Company. The Detailed Public Statement **("DPS")** pursuant to the Public Announcement **("PA")** made by the Acquirers have appeared in Financial Express - English Daily (all editions); Jansatta - Hindi Daily (all editions); Pratahkaal - Marathi Daily (Mumbai edition); Prajajyothi - Telugu Daily – (Rangareddy - Telangana edition) on 23rd August, 2024.

***Note: The Board of Directors of the Target Company at their meeting held on August 16, 2024, has authorized a preferential allotment of 1,96,47,117 equity shares (1,31,46,949 equity shares to Acquirers and 65,00,168 equity shares to public category investors) and 8,10,000 Warrants convertible to Equity Shares. Accordingly, offer to public shareholders was given of 26.00% of Expanded Equity and Voting Share Capital. However, Target Company on October 04, 2024 has allotted 1,96,37,117 equity shares (1,31,46,949 equity shares to Acquirers and 64,90,168 equity shares to public category investors) and 8,10,000 Warrants convertible to Equity Shares. Accordingly, expanded Equity and Voting Share Capital has been revised to 2,19,95,000 equity shares on fully diluted basis and offer of 57,21,300 given to public shareholders stands of 26.01% of Expanded Equity and Voting Share Capital.***

**THE SHAREHOLDERS OF THE TARGET COMPANY ARE REQUESTED TO KINDLY NOTE THAT THE FOLLOWING INFORMATION RELATED TO OFFER:**

1. **Update in the schedule of Activities:** The original and revised schedule of activities is set forth as below:

| Activity | Original Date | Original Day | Revised Date | Revised Day |
|---|---|---|---|---|
| Public Announcement | 16.08.2024 | Friday | 16.08.2024 | Friday |
| Publication of Detailed Public Statement in newspapers | 23.08.2024 | Friday | 23.08.2024 | Friday |
| Submission of Detailed Public Statement to BSE, Target Company & SEBI | 23.08.2024 | Friday | 23.08.2024 | Friday |
| Last date of filing draft letter of offer with SEBI | 30.08.2024 | Friday | 30.08.2024 | Friday |
| Last date for a Competing offer | 13.09.2024 | Friday | 13.09.2024 | Friday |
| Receipt of comments from SEBI on draft letter of offer | 23.09.2024 | Monday | 22.01.2025 | Wednesday |
| Identified date* | 25.09.2024 | Wednesday | 24.01.2025 | Friday |
| Date by which letter of offer be dispatched to the shareholders | 03.10.2024 | Thursday | 31.01.2025 | Friday |
| Last date for revising the Offer Price | 08.10.2024 | Tuesday | 05.02.2025 | Wednesday |
| Comments from Committee of Independent Directors of Target Company | 08.10.2024 | Tuesday | 05.02.2025 | Wednesday |
| Advertisement of Schedule of activities for open offer, status of statutory and other approvals in newspapers and sending to SEBI, Stock Exchange and Target Company | 09.10.2024 | Wednesday | 06.02.2025 | Thursday |
| Date of Opening of the Offer | 10.10.2024 | Thursday | 07.02.2025 | Friday |
| Date of Closure of the Offer | 23.10.2024 | Wednesday | 21.02.2025 | Friday |
| Post Offer Advertisement | 30.10.2024 | Wednesday | 03.03.2025 | Monday |
| Payment of consideration for the acquired shares | 07.11.2024 | Thursday | 10.03.2025 | Monday |
| Final report from Merchant Banker | 14.11.2024 | Thursday | 18.03.2025 | Tuesday |

2. In the Notice of Extra Ordinary General Meeting dated 16th August, 2024 filed with BSE Limited ("BSE") by Target Company, change in the name of the Target Company from "Jyothi Infraventures Limited" to "Mizzen Digital Technologies Limited" or such other name as may be made available for adoption by the Central Registration Centre Ministry of Corporate Affairs. Accordingly, name of the Target Company has been changed to Mizzen Ventures Limited vide Certificate of Incorporation pursuant to change of name dated 17th October, 2024 issued by Tiainla 1, Assistant Registrar of Companies/ Deputy Registrar of Companies/ Registrar of Companies, Central Processing Centre.
3. Preferential allotment of 1,31,46,949 equity shares has been done to the Acquirers has been done in accordance with Regulation 22(2A) of Takeover Regulations and Acquirers do not have any voting rights to its allotted equity shares. Further the equity shares allotted to them are being credited to their respective demat escrow account. In accordance with Regulation 31(1)(c) of SEBI (LODR) 2015, Target Company already filed a shareholding pattern with BSE Limited, which reflects "The shares are held in Demat Escrow Account" against the name of Acquirers.

All other terms and conditions remain unchanged. Capitalized terms used in this announcement, but not defined, shall have the same meaning assigned to them in the PA, DPS and LOF.

**ISSUED BY MANAGER TO THE OFFER FOR AND ON BEHALF OF THE ACQUIRERS**

Navigant
Reinventing Business

**NAVIGANT CORPORATE ADVISORS LIMITED**
804, Meadows, Sahar Plaza Complex, J B Nagar, Andheri Kurla Road, Andheri East, Mumbai - 400059.
**Tel No.** +91 22 4120 4837 / 4973 5078
**Email id:** navigant@navigantcorp.com
**Website:** www.navigantcorp.com
**SEBI Registration No:** INM000012243
**Contact person:** Mr. Sarthak Vijlani

**Place: Mumbai**
**Date: January 27, 2025**

# కూటమి పార్టీలపై స్పందించవద్దు..

-మొదటిపేజీ తరువాయి

చేసిన జుగుప్సాకర వ్యవహార శైలిపై, శాంతి భద్రతల వైఫల్యాలపై, ముఖ్యంగా అభివృద్ధికి తావులేకుండా రాష్ట్రాన్ని తిరోగమనం పాలు చేసి, అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చడంపై విసుగు చెందిన రాష్ట్ర ప్రజలు, సుస్థిరమైన ప్రభుత్వం కోసం, స్థిరమైన నాయకత్వం కోసం, రాష్ట్ర పరిపాలనను, అభివృద్ధిని గాడిలో పెట్టేందుకు అనుభవం కలిగిన పాలన, భావి తరాల భవిష్యత్తు గురించి ఆలోచించే నాయకులు కలిసి రావడంతో, కూటమిపై నమ్మకంతో ప్రజలు 94% విజయంతో 164/175 స్థానాలను కూటమికి, 100% స్ట్రైక్ రేట్‌తో పోటీ చేసిన 21/21 అసెంబ్లీ స్థానాలు, 2/2 పార్లమెంటు స్థానాల్లో జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించారు. కట్టబెట్టారు.

ఈ విజయాన్ని ప్రజలు మనకు ఇచ్చిన బాధ్యతగా మలచుకుని అధికారం చేపట్టిన రోజు నుంచి గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో, కేంద్ర సహాయ, సహకారాలతో, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో సమగ్రాభివృద్ధి సాధించే దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తుంది. అధికారం చేపట్టిన 7 నెలల కాలంలో దాదాపు 3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నా,



మారుమూల గ్రామాలలో నాణ్యమైన రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పన జరుగుతున్నా, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, సంక్షేమాన్ని - అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకుకెళ్తున్నా సరే దానంతటికి కారణం 5 కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుని, యువతకు 25 ఏళ్ల భవిష్యత్తు అందించాలనే ధృఢ సంకల్పమే కారణం.

ఇలాంటి పరిస్థితుల్లో కూటమి మూడు పార్టీల శ్రేణులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, కూటమి ఆశయాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది. అనవసరమైన వివాదాల జోలికి, విభేదాల జోలికి వెళ్ళవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలపై కానీ, కూటమి అంతర్గత విషయాలపై కానీ, పొరపాటున ఎవరైనా నాయకులు స్పందించినా సరే, దయచేసి ఎవరూ కూడా ప్రతిస్పందనగా మీ వ్యక్తిగత అభిప్రాయాలు వెల్లిబుచ్చడం కానీ, బహిరంగంగా చర్చించడం కానీ చేయవద్దు. ఎంతో బాధ్యతగా 5 కోట్ల ప్రజల ఆశలను నెరవేర్చాలనే లక్ష్యంతో, 2047 నాటికి స్వర్ణ ఆంధ్ర సాధించి, వికసిత్ భారత్ సాధనలో 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా కలిసి కట్టుగా పని చేస్తున్న సందర్భంలో ప్రతీ ఒక్కరూ చేయీ, చేయీ కలిపి నడవాల్సిన అవసరం ఉంది. నేను ఏ రోజు పదవుల కోసం రాజకీయం చేయలేదు, భవిష్యత్తులో కూడా చేయను, నాకు తెలిసింది కష్టాల్లో ఉన్న వారి కన్నీరు తుడవటం, వారికి అండగా నిలబడటం, నేను పుట్టిన నేలను అభివృద్ధి చేయాలనుకోవడం మాత్రమే. ఈ విషయాన్ని ప్రతీ ఒక్కరూ గ్రహించి కూటమి ఔన్నత్యాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తూ, మార్చి 14 న జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున పార్టీ భవిష్యత్తు లక్ష్యా గురించి సమగ్రంగా చర్చించుకుందామని తెలియజేస్తున్నాను.

# సంపద సృష్టించాలి

-మొదటిపేజీ తరువాయి

ఎక్కువ నిధులు ఖర్చు చేయాలని చెప్పారు. అప్పులు చేసి పనులు చేస్తే ఇబ్బందులు పెరుగుతాయన్నారు. అప్పు చేస్తే తిరిగి చెల్లించే శక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లేదని చెప్పారు. పన్నులు పెరుగుతాయి, అప్పులు చేయాల్సి వస్తోందని అన్నారు. అందుకే వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాలను తాకట్టు పెట్టిందని ఆరోపించారు. గత ఐదేళ్లలో వచ్చిన ఆదాయం ఏం చేశారో తెలియదని సీఎం చంద్రబాబు అన్నారు.

**సంపద సృష్టించాలి..**

"ఆర్థిక పరిస్థితి చూసి.. ఆ రాష్ట్ర పరిస్థితి చెప్పగలం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటేనే సంక్షేమం, అభివృద్ధి. ఏ రాష్ట్రమైనా బాగుపడాలంటే సంపద సృష్టించాలి. ఆదాయం పెంచి.. సంక్షేమానికి డబ్బు కేటాయించాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే.. ప్రజలకు ఇబ్బందులు తప్పవు. వైసీపీ పాలనలో వృద్ధి రేటు సగానికి పైగా పడిపోయింది. నేను గతంలో చెప్పిన విషయాలను ఇప్పుడు నీతి ఆయోగ్ ధ్రువీకరించింది. వెంటిలేటర్‌పై ఉండే ప్రభుత్వాన్ని వెంటిలేటర్ తేసేశాం. కానీ పరిగెత్తే పరిస్థితి లేదు. ఆదాయం పెరగాలి..అందుకనుగుణంగా పనిచేస్తున్నాం. డేట్ రీ షెడ్యూల్‌కు వెళ్తున్నాం. ఇప్పుడు అప్పులు ఇచ్చే పరిస్థితి లేదు. ఆదాయం , తలసరి ఆదాయం పెరగాలి. కానీ తలసరి అప్పు పెరిగింది. వైసీపీ ప్రభుత్వం చేసిన దుర్మార్గం ఇది. నేను మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశాను. కానీ ఈసారి పరిస్థితి ఎప్పుడు లేదు. ప్రజలు అందరికీ చెబుతున్నా...కొంత ఆలస్యం అయింది...అందరు అర్థం చేసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం. ఆదుకోబట్టి కొంతవరకు నిలబడ్డాం. 2019లో టీడీపీ గెలిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదు. నేను ఢిల్లీ వెళ్తే చాలామంది అధికారులు మీరు ఆర్థికంగా నిలవడగలుగుతారా? అని అడిగారు. దీనిని రివైవ్ చేస్తాం.. త్వరలోనే గాడిలో పెడతాం." అని సీఎం చంద్రబాబు తెలిపారు.



**అప్పు తెచ్చి వడ్డీలు కట్టారు..**

"అప్పులు తెచ్చి జల్సాలు చేశారు.. ఆదాయం ఎలా పెరుగుతుంది. గత ఐదేళ్లలో వచ్చిన ఆదాయం ఏం చేశారో తెలియదు. మంచి రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి పడేశారు. ఏపీని అప్పుల ఊబిలోకి నెట్టేశారు. తెచ్చిన అప్పులో కనీసం 50శాతం క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌కు పెట్టాలి. వైసీపీ హయాంలో అప్పు తెచ్చి వడ్డీలు కట్టారు. గత ఐదేళ్లలో కమిటెడ్ ఎక్స్‌పెండీచర్ 11.6శాతానికి చేరింది. స్టేట్ ఓన్ రివెన్యూ గ్రోత్ రేట్ పడిపోతూ వస్తోంది. అప్పు తీర్చలేని పరిస్థితికి తెచ్చారు. ఏపీని శ్రీలంక చేస్తున్నారని అప్పుడే చెప్పాను" అని సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**టెక్నాలజీతో మెరుగ్గా ప్రభుత్వ సేవలు: చంద్రబాబు**

ఆర్టీజీఎస్‌పై ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటిలో ఏఐ ప్రొఫెషనల్ ఉండాలని చెప్పారు. ఏఐను కూటమి ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సహిస్తోందని అన్నారు. టెక్నాలజీతో మెరుగ్గా ప్రభుత్వ సేవలు అందిస్తుందన్నారు. ఆర్టీజీఎస్‌తో అన్ని శాఖల డేటా అనుసంధానం చేస్తామని వివరించారు. త్వరలో వాట్సాప్ గవర్నెన్స్ ప్రవేశపెడతామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

# రైతులు కన్నీరు పెట్టినా కనికరించలేదు

-మొదటిపేజీ తరువాయి

పోలవరం నిర్మాణ పనులు మొత్తం ఆపివేస్తే.. ఇప్పుడు చంద్రబాబు మళ్లీ ఊపిరి పోశారన్నారు. పోలవరం లెఫ్ట్ కెనాల్‌ను ఇటీవల చంద్రబాబు సందర్శించారని.. ఉత్తరాంధ్ర, రాయలసీమకు నీరు ఇవ్వాలని చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు.

**టైం బాండ్ పెట్టుకుని మరీ...**

ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకున్నా కొంతవరకైనా నీరు ఇచ్చేలా పనులు చేస్తున్నారన్నారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులు పూర్తి చేసి 2025 జులైకు ఉత్తరాంధ్రకు నీరు ఇవ్వనున్నారని తెలిపారు. రూ.1050 కోట్ల రూపాయలతో చేపట్టిన పనులకు అన్ని అనుమతులు ఇప్పించారన్నారు. బాటిల్ నెక్‌పై సమీక్ష చేసి పురుషోత్తం పట్నం మీదుగా ఉత్తరాంధ్రకు నీరు ఇస్తామని.. దీనిపై అధికారులతో సమీక్ష చేసి పలు సూచనలు చేశామన్నారు. గత వైసీపీ పాలనలో పార మట్టి, కట్ట సిమెంట్ కూడా వేయలేదని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర ప్రజలకు అన్ని విధాలా అన్యాయం చేసిన ఘనుడు జగన్‌మోహన్ రెడ్డి అంటూ విరుచుకుపడ్డారు. నిర్ణీత టైం బాండ్ పెట్టుకుని మరీ పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఇంకా పోలవరం గురించి వైసీపీ నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు సారథ్యంలో డయా ఫ్రం వాల్ నిర్మాణం చేస్తే.. జగన్ జమానాలో అదే డయా ఫ్రం వాల్ కొట్టుకుపోయేలా చేశారన్నారు. అసెంబ్లీలో పోలవరం ప్రాజెక్టు గురించి అడిగితే వైసీపీ నేతలు చెప్పకుండా పారిపోయారని వ్యాఖ్యలు చేశారు.



**కుర్చీ కోసం రాజకీయ డ్రామాలు..**

జగన్ ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. కుర్చీ కోసం జగన్ రాజకీయ డ్రామాలు ఆడారన్నారు. 2019-24 మధ్య ఎన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మాణం చేశారని ప్రశ్నించారు. పోలవరం రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్‌లో నీరు ఉంటేనే రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఏపీ చరిత్రలో సీఎంగా జగన్ చేసినంత దగా ఎవరూ చేయలేదన్నారు. ఈ యేడాది డిసెంబరు నాటికి డయా ఫ్రం వాల్ పూర్తి చేస్తామని వెల్లడించారు. 2027 చివరి నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు సాగు, తాగు నీరు ఇస్తామన్నారు. చింతలపూడి ప్రాజెక్టును కూడా అటకెక్కించారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల, నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం పడిందన్నారు. ఇప్పుడు ఉన్న అడ్డంకులను అధిగమించి పనులు పూర్తి చేస్తామన్నారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేస్తున్నామని చెప్పారు. కృష్ణా, గోదావరి నదులకు ద్రోహం, దగా చేసిన వ్యక్తి జగన్ అంటూ విరుచుకుపడ్డారు. విభజన చట్టం ప్రకారం మనకు నీరు, ప్రాజెక్టుల వాడకంపై ఒప్పందం జరిగిందని తెలిపారు.

**ఆచితూచి నిధులు...**

జగన్ ప్రభుత్వంలో 2023 సంవత్సరంలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై కేంద్రం నుంచి వచ్చిన సూచనలను పట్టించుకోలేదన్నారు. జగన్ తన కేసుల కోసం తెలుగు ప్రజలు భవిష్యత్తును తాకట్టు పెట్టారన్నారు. ప్రజల హక్కులను హరించే విధంగా జగన్ వ్యవహరించారన్నారు. విభజన చట్టం ప్రకారం నిధులు, నియామకాలు ఉన్నా జగన్ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో తప్పకుండా ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. 14 లక్షల కోట్లు అప్పులు పెట్టి గత పాలకులు వెళ్లారని.. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి పెడతామన్నారు. అన్నీ పూర్తి చేయాలని ఉన్నా ఆర్థిక ఇబ్బందులు ప్రభుత్వానికి ఉన్నాయని తెలిపారు. 2014-2019 మధ్య అభివృద్ధికి నిధులు సీఎం చంద్రబాబు వెంటనే ఇచ్చేవారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల ఇప్పుడు ఆచితూచి చంద్రబాబు నిధులు విడుదల చేస్తున్నారని తెలిపారు. ఐదు సంవత్సరాల్లో జరిగిన విధ్వంసాన్ని సరిచేయడానికి కొంత సమయం పడుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## ఉత్తరాంధ్రకు ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి

-మొదటిపేజీ తరువాయి

దిశానిర్దేశం చేశారు. రైల్వే జోన్, విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యలు 7 నెలల్లోనే పరిష్కరించాం. అనేక ఐటి కంపెనీలు, పరిశ్రమలు తీసుకొస్తున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో పాటు విశాఖ ఎంపీ శ్రీ భరత్, ఉతరాంధ్ర జిల్లాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## జగన్‌కు సుప్రీంకోర్టులో ఊరట

-మొదటిపేజీ తరువాయి

సోమవారం సుప్రీంకోర్టులో జస్టిస్ నాగరత్నం ధర్మాసనం విచారణ చేపట్టింది. బెయిల్‌పై ఉన్న జగన్, ఇప్పటివరకు నిబంధనలు ఉల్లంఘించినట్టు లేదని తెలిపింది న్యాయస్థానం. ఎలాంటి సంఘటనలు జరగలేదని తెలిపింది. దీంతో ఆ పిటిషన్ వెనక్కి తీసుకోవాలని పిటిషనర్ తరపు న్యాయవాది భావించారు. అందుకు ధర్మాసనం అనుమతించింది.జగన్ కేసులకు సంబంధించి హైకోర్టు పర్యవేక్షణ చేస్తుందని, రోజువారీ విచారణ జరపాలని చెప్పింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో వేరే రాష్ట్రానికి బదిలీ చేస్తే విచారణ మరింత జాప్యం జరిగే అవకాశముందని అభిప్రాయ పడింది. దీంతో ఆయన పిటిషన్‌కు కొట్టివేసింది.ఎంపీ, ఎమ్మెల్యేల కేసులకు సంబంధించి విచారణలో రోజువారీ చేపట్టాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెల్సిందే. జగన్ కేసుల్లో మాత్రం శుక్రవారం మాత్రమే విచారణ చేస్తున్నారని పిటిషన్ న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. పదేళ్లు కిందట తెలంగాణ ఏర్పడిందని, కేసుల విచారణ అక్క అడుగు ముందుకు పడలేదన్నారు. ఆరుసార్లు జడ్జిలు బదిలీ అయిన విషయాన్ని గుర్తు చేశారు. జగన్-సీబీఐ కుమ్మక్కు అయినట్టు ఉందని, అందుకే విచారణ ముందుకు వెళ్లలేదన్నారు.

## రామ్మోహన్‌నాయుడికి అవమానం

**గుంటూరు పర్యటనలో మనసులో మాట బయటపెట్టిన కేంద్రమంత్రి**

**గుంటూరు జిల్లా:** వైసీపీ హయాంలో మంత్రులకు ఎలాంటి అధికారం లేదని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు విమర్శించారు. బీసీల ధైర్యాన్ని చూపించి పార్లమెంటులో తాను గట్టిగా నిలబడ్డానని తెలిపారు. తనను గతంలో పార్లమెంటులో అవమానించేలా వైసీపీ సభ్యులు మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రన్నాయుడు వారసుడిగా వచ్చిన తనను 3సార్లు ఎంపీగా గెలిపించారని గుర్తుచేశారు. వయసులో చిన్నవాడినైనా తనకు కేంద్రమంత్రిగా చంద్రబాబు అవకాశం కల్పించారని చెప్పారు. బీసీలంటే చంద్రబాబుకు ఎంత ప్రేమో చెప్పేందుకు తానే నిదర్శనమన్నారు. బీసీలంతా ఐకమత్యంతో పనిచేసి సమస్యల పరిష్కారం కోసం పని చేద్దామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఇవాళ(సోమవారం) గుంటూరు జిల్లాలో రామ్మోహన్ నాయుడు పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రామ్మోహన్ నాయుడు పాల్గొని మీడియాతో మాట్లాడారు. ఏపీలో బీసీల నాయకత్వానికి స్వర్గీయ ఎన్టీఆర్ పునాదులు వేశారని తెలిపారు. నేటి తరానికి ఈ విషయాలన్నీ తెలియజెప్పాల్సిన అవసరముందని అన్నారు. పంచాయతీ మెట్లు ఎక్కలేని బీసీలను పార్లమెంటు మెట్లు ఎక్కేలా తెలుగుదేశం పార్టీ అవకాశం ఇచ్చిందని అన్నారు. ఎన్టీఆర్ వేసిన పునాదులను పటిష్టం చేసేలా చంద్రబాబు పని చేస్తున్నారని అన్నారు. బీసీలకు ఏదైనా కొత్త పథకం ప్రారంభమైందంటే అది కేవలం టీడీపీ హయాంలోనే అని తెలిపారు. చంద్రబాబు ఏర్పాటు చేసిన ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలతో బీసీలు బాగా చదువుకునే అవకాశం వచ్చిందని అన్నారు. బీసీ బిడ్డలు నేడు వైద్యులుగా, ఇంజనీర్లుగా దేశవిదేశాల్లో స్థిరపడేందుకు చంద్రబాబు కృషి చేశారని అన్నారు. సమాజంలో మార్పు రావాలంటే ఒక్కరితో సాధ్యం కాదు... అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ప్రపంచాన్ని ఏలే తరంలో మన బీసీలు కూడా ఉండాలని అన్నారు. రాష్ట్రంలోని బీసీలంతా అండగా నిలిచారు కాబట్టే టీడీపీ అభ్యర్థులకు రికార్డు మెజార్టీలు దక్కాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## పేదలకు చెందిన భూములు మార్చేసిన అధికారులపై చర్యలు

**రాజధాని పరిధిలో రిజిస్ట్రేషన్ విలువను పెంచబోం**

**రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్**

**అమరావతి :** పేదలకు చెందిన భూముల వివరాలు మార్చే ప్రయత్నం చేసిన అధికారులపై చర్యలు ఉంటాయని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో చేసిన భూ అరాచకాలతో ప్రజలకు తీవ్ర సమస్యలు తలెత్తాయని.. రెవెన్యూ సదస్సుల ద్వారా వాటిని తొలగించే ప్రయత్నం చేస్తున్నామని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసఅన్నారు. సమస్యలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని చెప్పారు. సింహాచలం పంచగ్రామాల భూముల సమస్యపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకుని పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. రిజిస్ట్రేషన్ విలువల హేతుబద్ధీకరణ త్వరలో ఉంటుందని అనగాని తెలిపారు. గుంటూరు, మార్కాపురం తదితర ప్రాంతాల్లో బుక్ వాల్యూ తక్కువే ఉందన్నారు. కొన్ని చోట్ల తగ్గిస్తే.. మరికొన్ని చోట్ల రిజిస్ట్రేషన్ విలువలు పెరుగుతాయన్నారు. నాలా పన్ను కూడా రేషనలైజ్ చేస్తున్నామని మంత్రి తెలిపారు. గ్రోత్ కారిడార్లలో రిజిస్ట్రేషన్ విలువల పెంపు ఉంటుందని చెప్పారు. రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామాల్లో రిజిస్ట్రేషన్ విలువలు పెంచకూడదని నిర్ణయించిన్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు రాబోతున్నాయని అనగాని చెప్పారు. దావోస్ పర్యటనలో సీఎం చంద్రబాబును చాలా మంది పారిశ్రామికవేత్తలు కలిసి హామీ ఇచ్చారన్నారు. వైకాపా నిర్బంధాలకు వ్యతిరేకంగా చేసిన 'యువగళం' పాదయాత్రకు నేటితో రెండేళ్లు పూర్తయిందని చెప్పారు. జగన్ ప్రభుత్వ అడ్డంకులన్నీ అధిగమించి లోకేశ్ పాదయాత్ర చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలనూ రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి సత్యప్రసాద్ చెప్పారు.

## రచ్చ లేపిన ఫ్లెక్సీ.. కేడర్ మధ్య కర్రలతో ఫైటింగ్

**ధర్మవరం :** ఏపీలో అధికారం పోయిన తర్వాత వైసీపీ కేడర్ తలో దిక్కు చెదిరిపోతోంది. అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ కార్యకర్తలు టీడీపీ కేడర్‌పై దాడులు చేశారు. ప్రస్తుతం అధికారం లేకపోవడంతో ఫ్యాన్ పార్టీ కేడర్.. వీలైతే జనసేన, లేదంటే బీజేపీ వైపు మొగ్గు చూపుతోంది. చేరిన కేడర్‌తో టీడీపీ కార్యకర్తలతో విభేదాలు మొదలయ్యాయి. చివరకు కొట్టుకునే వరకు వచ్చింది. లేటెస్ట్‌గా అనంతపురం జిల్లా ధర్మవరం టౌన్‌లో ఇలాంటి ఘటన చోటు చేసుకుంది.ఫ్లెక్సీలు కట్టే విషయంలో ధర్మవరంలో టీడీపీ-బీజేపీ కేడర్ మధ్య ఘర్షణ జరిగింది. అది చిలికి చిలికి గాలివానగా మారింది. ఇరువర్గాల మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. ఒకరిపై మరొకరు కర్రలతో దాడులు చేసు కోవడం కలకలం రేపుతోంది. గతంలో వైసీపీ కోసం పని చేసి, ఇప్పుడు బీజేపీలో ఎలా చేరతారని ప్రశ్నిస్తున్నారు టీడీపీ నేతలు.పార్టీ కేడర్ మధ్య ఘర్షణ విషయం తెలియగానే పోలీసులు అలర్ట్ అయ్యారు. వెంటనే ఘటన జరిగిన ప్రాంతానికి చేరుకున్నారు. బాధ్యులపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు పోలీసులు. ఇంతకీ అసలేం జరిగింది. ఇంకాస్త డీటేల్స్‌లోకి వెళ్దాం. మంత్రి సత్యకుమార్ సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు జమీన్ సిద్ధమయ్యారు. ఈ క్రమంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఆయన చేరికను టీడీపీ కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారు. టీడీపీ నేత శ్రీరామ్ మద్దతుదారులు జమీన్ ఫ్లెక్సీని చించివేశారు. దీంతో ఇరువర్గాల కేడర్ మధ్య ఫైటింగ్ కు దారి తీసింది. ఈ ఘటనలో వాహనాలు ధ్వంసమైనట్లు సమాచారం.

## ఆ మంత్రులు ఎవరు...

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ లో మంత్రులకు చెమటలు పట్టించే వార్త ఇది. ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయం నుంచి మంత్రుల పనితీరుపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు అందాయి. అధికారులు ఈ నివేదికను తయారు చేసి పంపాలని కోరడంతో మంత్రుల గుండెల్లో గుబులు బయలుదేరింది. గత కొన్ని మంత్రి వర్గ సమావేశాల నుంచి చంద్రబాబు తమ పనితీరుపై నివేదికలు ఇవ్వాలని పదే పదే చంద్రబాబు కోరుతున్నారు. అయితే ముగ్గురు మంత్రులు మినహా ఎవరూ నివేదికలు అందించలేదు. దీంతో స్వయంగా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. మంత్రుల పనితీరుపై తమ కార్యాలయానికి వెంటనే నివేదిక పంపాలని ముఖ్యమంత్రి కార్యాలయం కోరింది ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు తన మంత్రివర్గంలో తొలిసారి సీనియర్లను పక్కన పెట్టి యువతకు ప్రాధాన్యత కల్పించారు. అయితే ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏడు నెలలు గడుస్తుండటంతో వారి పనితీరును అధ్యయనం చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. పనితీరు ఆధారంగానే మంత్రి పదవిలో వారిని కొనసాగించాలా? లేదా? అన్ననిర్ణయం కూడా తీసుకోనున్నారు. అనేక విషయాల్లో మంత్రులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుండటం చంద్రబాబు దృష్టికి వచ్చింది. దీంతో పాటు కొందరు మంత్రులు తమకు అప్పగించిన శాఖలపై పట్టు సాధించకపోవడంతో పాటు జిల్లాల్లోనూ కూటమి నేతల మధ్య విభేదాలను చక్కబెట్టడంలో విఫమయ్యారన్న అభిప్రాయంతోనే చంద్రబాబు ఈ నివేదికను కోరినట్లు సమాచారం.

## సంపాదకీయం

# అరుణోదయం వైపు అడుగులు

అభివృద్ధి చెందిన దేశమైన ఫ్రాన్స్ పార్లమెంటు ఎన్నికల్లో వామపక్ష గ్రూపు అతిపెద్ద సమూహంగా ఎన్నికైంది. భారతదేశం చుట్టూ కొత్తగాలి వీస్తోంది. బంగ్లాదేశ్‌లో ప్రజావ్యతిరేక పాలకులను ప్రజలు దేశం నుంచే తరిమేశారు. ఉద్యమాలతో అట్టుడికిన శ్రీలంక ఎర్రజెండాకు పట్టం కట్టింది. దశాబ్దకాలానికి పైగా నేపాల్‌లో కమ్యూనిస్టు ప్రభుత్వం నడుస్తున్నది. దక్షిణ అమెరికా పరిణామాలు తెలిసినవే. అంతర్జాతీయ వాణిజ్యంలో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఉన్న అమెరికాను దాటి చైనా మొదటి స్థానంలో నిలిచింది. ఈ గాలుల ప్రభావం భారత దేశం మీద పడకుండా ఉంటుందా? అనే ఆందోళన పాలకవర్గాల్లో మొదలైంది. అందుకేనేమో ప్రశ్నించే ప్రజల ఆందోళనల పట్ల అసహనం ప్రదర్శిస్తున్నారు. పదకొండేండ్లుగా కేంద్రంలో బీజేపీ పాలన చూస్తున్నారు జనం. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చూసిన ప్రజలు ఏడాదిగా మరోసారి గమనిస్తున్నారు. తొమ్మిదిన్నరేండ్లు బీఆర్ఎస్ పాలనను రుచి చూశారు. జెండాల రంగులు, పార్టీల పేర్లు వేరైనా విధానాలొక్కటే కదా! తెలుగురాష్ట్రాల్లో ఎర్రజెండా వారసత్వం ఇంకా ప్రజలు మరచిపోలేదు. తొలి అసెంబ్లీ ఎన్నికల్లోనే అటు ఆంధ్ర ప్రాంతం లోగానీ, ఇటు తెలంగాణ అసెంబ్లీలో గానీ కమ్యూనిస్టులకు గణనీయమైన సంఖ్యలో పట్టంగట్టారు. అటు జాతీయోద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర, ఇటు తెలంగాణలో దొరల పాలనకు, రాచరికానికి వ్యతిరేకంగా రైతాంగ తిరుగుబాటు ఇందుకు పునాదులు వేసింది. ఈ పోరాటాల్లో ఇరువైపులా సరిహద్దు జిల్లాల ప్రజల పరస్పర సహకారం చరిత్రలో మరవలేనిది. పాలకవర్గాలు కూడా ఇది మర్చిపోరు కదా. అందుకే వారి మదిలో ఏదో ఒక మూల ఆందోళన వెన్నాడుతూనే ఉన్నది. ఈ నేపథ్యంలోనే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు జరగబోతున్నాయి. గత అర్ధ శతాబ్ద కాలంలో ఉమ్మడి రాష్ట్రంలో గానీ, ప్రస్తుత తెలంగాణలో గానీ ఆర్థిక, సామాజిక, రాజకీయ మార్పులు అనేకం జరిగాయి. పెట్టుబడిదారీ విధానం బలపడింది. వ్యాపార ధోరణులు విస్తరించాయి. సరళీకృత ఆర్థిక విధానాలు వీటిని మరింత వేగవంతం చేశాయి. ఫలితంగా సమాజంలో విలువల వలువలూడుతున్నాయి. వీటి ప్రభావం అన్ని రంగాలను ఆవహిస్తున్నది. కమ్యూనిస్టేతర పార్టీల ప్రభావాలు, పార్లమెంటరీ భ్రమలు ఎర్రజెండా శ్రేణుల మీద కూడా ఎంతోకొంత ప్రభావం చూపుతున్నాయి. అందుకే కమ్యూనిస్టు శ్రేణులు పోరాటాల్లో అగ్రభాగాన ఉన్నప్పటికీ రాజకీయ క్షేత్రంలో బలహీనపడ్డారు. ఎన్నికల్లో ఉన్నత లక్ష్యాల కోసం కమ్యూనిస్టులు కృషి చేసినప్పటికీ వారితో కలిసి పోటీ చేసిన ఇతర పార్టీలకు మాత్రం చిత్తశుద్ధి లేదు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వామపక్షాల ప్రతిష్టను వాడుకోవడమే తప్ప పొత్తుధర్మం పాటించలేదు. ఇది వారి సహజ వర్గనైజం. వామపక్షాల బాధ్యతాయుత ఎత్తుగడలు, ఇతర పార్టీల బాధ్యతా రహిత కుయుక్తుల మధ్య ప్రజల్లో కొంత గందరగోళం నెలకొన్నది. ఆమేరకు వామపక్షాలకు నష్టం కూడా జరిగింది. సరళీకృత విధానాల నేపథ్యంలో ఓటు, సీటు, పదవి అన్నీ సరుకులుగా మారాయి. అవినీతి అన్ని రంగాలను ఆవహించింది. పార్టీ ఫిరాయింపులకు గౌరవస్థానం దక్కింది. వామపక్ష శ్రేణులకు ఈ పరిణామాలు కొత్త సవాలును విసురుతున్నాయి. ఎర్రజెండా పోరుబాట, సుందరయ్య స్ఫూర్తి వామపక్ష శ్రేణులకు కొత్త దారులు చూపుతున్నాయి. కేంద్రంలో మోడీ సర్కార్ గానీ, రాష్ట్రంలో కాంగ్రెస్ గానీ, నిన్నటిదాకా పాలించిన బీఆర్ఎస్ గానీ అవకాశవాదంతో పోటీపడుతున్నారు. ఏడాది కాలంగా లిక్కర్ కేసు, కాళేశ్వరం, ఫోన్‌ట్యాపింగ్, ఫార్ములా ఇ-రేస్‌ల పేరుతో ఆరోపణలు, ప్రత్యారోపణలే తప్ప ప్రజాసమస్యలు వీరికి పట్టవు. మూసీప్రక్షాళన, హైడ్రా సమస్యలూ అంతే. వికారాబాద్‌లో రాడార్ ఏర్పాటు విషయంలో ఈ మూడు పార్టీలదీ ఒకే దారి. పర్యావరణానికి ప్రమాదం లేని ప్రాంతంలో ఏర్పాటు చేయాలన్న వామపక్షాలు, పర్యావరణవేత్తల సూచనలను ఈ మూడు పార్టీలూ ఖాతరు చేయలేదు. ప్రజా సమస్యలు వీరెవరికీ పట్టవు. వీరిమూలాలు ఒక్కటే కావటమే ఇందుకు కారణం. కంపెనీల్లో వీరికి నచ్చని మాట కనీస వేతనాలు. యజమానులకు ఇష్టం ఉండదు కదా. వ్యవసాయ కార్మికులు, కౌలురైతుల మాటలంటేనే వీరికి గిట్టదు. అసైన్డ్ భూములు వీరికి ఇష్టమైన భోజనం. వీరి దృష్టిలో కార్మిక చట్టాలు, శ్రామికుల హక్కులు అభివృద్ధికి ఆటంకాలు. సింగరేణి బొగ్గుబ్లాకులు, ఆర్టీసీలో విద్యుత్తు బస్సులు పెట్టుబడిదారులకు నైవేద్యం పెట్టగల ఇష్టమైన భక్తులు వీరు. పెట్టుబడి పాదాల దగ్గర పూజారి ఎవరన్నదే వీరి తగాదా. రాజకీయరంగంలో ఇది కుర్చీల కొట్లాట. బడాబాబుల ప్రయోజనాలకు అంకితమైన ఈ పార్టీలు ఓట్లకోసం మాత్రం పేదలను మభ్యపెడుతున్నాయి. ఈ ప్రయత్నాల నుంచే ఓట్ల పథకాలు ఆవిర్భవి స్తున్నాయి. సంక్షేమ జపంలో పోటీ పడుతున్నాయి. పెరుగుతున్న ధరలు, మారుతున్న జీవితా వసరాలతో సరిపడని ఆదాయం జనాల్ని సతమతం చేస్తున్నా యి. సంక్షేమ పథకాల పేరుతో విసిరిన ఓట్ల పథకాలు పేదలకు కొంత ఊరటనిస్తున్నాయి. అందుకే ఆకర్షితులవుతున్నారు. ఈ బలహీనతే బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ లాంటి పార్టీలకు బలం చేకూర్చుతున్నది. తక్షణం ఊరటనిచ్చే పథకాలను వెదజల్లి దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే వాగ్దానాలకు మాత్రం వీరు మొండిచేయి చూపుతున్నారు. బీఆర్ఎస్ పాలనలో దళితులకు మూడెకరాల భూమి, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టుల భర్తీ, పోడు భూములపై హక్కులు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు లాంటి వాగ్దానాలు అటకెక్కాయి. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కూడా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా ఆరు గ్యారంటీలలో మౌలికమైన వాగ్దానాలన్నీ మరుగున పడుతున్నాయి. ఖాళీ పోస్టుల భర్తీలు, ఇండ్లస్థలాలు, సాగుభూములు, కౌలురైతులు వంటి మాటలు పాలకుల నోట రావడంలేదు. బీఆర్ఎస్ పాలనలో పాలకులను అహంభావం ఆవరించింది. హక్కులంటే ఆగ్రహం కలిగించింది. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారంటీగా చెప్పుకున్న కాంగ్రెస్ పాలకులు బీఆర్ఎస్ చెప్పుల్లోనే అడుగులు పెట్టారు. రాజదండం తెచ్చి పార్లమెంటులో పెట్టిన కేంద్ర పాలకులకు రాచరికాలంటే ముద్దు. ప్రజాస్వామ్యం వారి దృష్టిలో పెనుముప్పు. హక్కులడిగినవారంతా వారి భాషలో దేశద్రోహులు. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలన్న తేడాలేదు. కేంద్ర ప్రభుత్వమా, రాష్ట్ర ప్రభుత్వమా అన్న వ్యత్యాసం లేదు. పెట్టుబడిదారులు, ఫామ్‌హౌస్ యజ మానుల పట్ల ప్రేమ, ప్రజల హక్కుల పట్ల అసహనం ప్రదర్శిస్తున్నారు. ప్రజలకు అండగా నిలుస్తున్న వామపక్షాల పట్ల చిర్రుబుర్రులాడుతున్నారు. జనంలో పెరుగుతున్న అసంతృప్తిని పక్కదారులు పట్టించేందుకు దొడ్డిదారులు వెతుకుతున్నారు. ఇందులో బీజేపీది అందెవేసిన చెయ్యి. ఎన్నికలకు ముందు రజాకార్, కాశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ పేర్లతో సినిమాల ద్వారా ప్రజల మధ్య భావోద్వేగాలను రెచ్చగొట్టారు. రాముడిని, రామాలయాన్ని రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకున్నారు. మెజారిటీ మతస్తులను ఓటు బ్యాంకుగా మలుచుకునేందుకు ప్రయత్నించారు. తర్వాత కూడా సమ్మక్క సారలమ్మ జాతర, జైనూరు, ఉట్నూరు ఘటనలు, సికింద్రాబాద్ ఉప్పుగూడ సంఘటనలను కూడా ఇందుకోసమే వాడుకునేందుకు ప్రయత్నించారు. బక్రీద్ పండుగ రోజున మైనారిటీల మీద దాడులకు తెగబడ్డారు. ఇంత జరుగుతున్నా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గానీ, బీఆర్ఎస్ నాయకత్వం గానీ బీజేపీ కుయుక్తులను ఖండించలేదు. లౌకిక విలువల కోసం ప్రజలను సమాయత్తం చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం శాంతి భద్రతల సమస్యగా మాత్రమే పరిగణించింది. ఒకవైపు బీజేపీ, ఎంఐఎం లాంటి పార్టీలు మతాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు మాత్రం అవకాశ వాదం ప్రదర్శిస్తున్నారు. ఇలాంటి కీలకమైన సందర్భాల్లో లౌకిక విలువల కోసం, ప్రజాస్వామ్యం కోసం నికరంగా నిలబడ్డది కేవలం వామపక్షాలే. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరుబాటలో ఉన్నది ఎర్ర జెండా. ప్రజలను సమీకరిం చి ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్నది కమ్యూనిస్టులు. సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందుంచుతున్నారు. విద్యా, వైద్యం వ్యాపారమయం కాకుండా ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. ధరాభారం నుంచి ప్రజలను కాపాడేందుకు మార్గం చూపుతున్నారు. వ్యవసాయ సమస్యల పరిష్కారానికి నిర్దిష్ట మార్గాలు పాలకుల ముందుంచుతున్నారు.

# జాతీయోద్యమంలో లాలాజీ పాత్ర



లాలా లజపతిరాయ్ జీవితం భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో ఒక మైలురాయి. ఆనాటి భారతీయులను ఎందరినో ఆయన భావాలు, త్యాగాలు ప్రభావితం చేశాయి. ఆయన పిలుపు దేశ ప్రజల గుండెలలో మారుమోగి, లక్షలాది మంది భారతీయులు స్వాతంత్ర్య ఉద్యమంలోకి దిగి, ఆ మహా యజ్ఞంలో సమిధలు కావడానికి ప్రేరణ కలిగించింది. కోట్లాది ప్రజలకు ఆరాధ్య దేవునిగా లాలాజీ పూజలు అందుకున్నా రనడంలో అతిశయోక్తి లేదు. 'నేను మరణించవచ్చు, కాని నానుండి వెలువడే ప్రతి నెత్తురు చుక్క నుండి లక్షలాది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవిస్తారు' అని ప్రకటించారు. లాలా మాట నిజం అయింది. అయన మరణానంతరం స్వాతంత్ర్యోద్యమం మరింతగా విస్తృతం అవుతుందని తెలిసిన భవిష్యత్ దర్శకుని జీవితం భారతీయులకు స్ఫూర్తిదాయకం. స్వదేశీ ఉద్యమం, ఆర్య సమాజాన్ని, అతివాద రాజకీయాలను సమన్వయ పరచిన భారత జాతీయ అగ్ర నాయకులలో లాలా లజపతిరాయ్ ఒకరు. ఒకే భావాలు కలిగిన స్వాతంత్ర్య సమర యోధులైన లాలా లజపత్ రాయ్, బాల గంగాధర తిలక్, బిపిన్ చంద్ర పాల్ లను "లాల్ బాల్ పాల్" అని పిలిచే వారు. లాలా లజపత్ రాయ్ (జనవరి 28, 1865 – నవంబరు17, 1928) పంజాబ్ రాష్ట్రం మోఘా జిల్లా ధుడీకె గ్రామంలో జన్మించారు. భారత స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరులలో ఒకరిగా చిరస్థాయిగా నిలిచి పోయారు. ఆయన "పంజాబ్ కేసరి" బిరుదాంచితులు అయినారు. అయన పంజాబ్ నేషనల్ బ్యాంకు, మరియు లక్ష్మి ఇన్సూరెన్స్ కంపెనీల స్థాపకుడు. లాహోర్‌లో న్యాయవిద్య అభ్యసిస్తున్నప్పుడు స్వాతంత్ర్యోద్యమం వైపు దృష్టి సారించారు. అదే సమయంలో స్వామి దయానంద సరస్వతి భావాలవైపు మొగ్గు చూపారు. 1877లో లాగోర్ ఆర్యసమాజ్ సభ్యుడిగా ఉంటూనే ఆర్య గెజిట్‌కు సంపాదకత్వం వహించారు. 1888, 1889 లలో జరిగిన జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశాలలో ఆయన ప్రతినిధిగా పాల్గొన్నారు. ఆ తర్వాత 1892లో హైకోర్టులో న్యాయవాదిగా లాహోర్ కు వెళ్లారు. 1885వ సంవత్సరంలో ఒక ప్రభుత్వ కళాశాల నుండి రెండవ తరగతి న్యాయవాద పరీక్షలో ఉత్తీర్ణులై హిస్సార్ లో న్యాయవాద వృత్తి ప్రారంభించారు. ఆ తర్వాత 1892లో లాహోర్ కు మకాం మార్చారు. భారత జాతీయ కాంగ్రెస్ లోని ప్రముఖ నాయకులలో లాలా లజపతిరాయ్ ఒకరిగా గుర్తింపు పొందారు. 'స్వేచ్ఛ అనేది అభ్యర్థించడం నుంచి రాదు, కానీ అది పోరాడాలి' అనే బాల గంగాధర్ తిలక్, బిపిన్ చంద్ర పాల్‌ల అభిప్రాయాలతో ఆయన ఏకీభవించారు. అలా భారత జాతీయ కాంగ్రెస్‌లో ప్రవేశించి 1920లో కలకత్తాలో జరిగిన ప్రత్యేక సమావేశానికి అధ్యక్షులుగా ఎన్నికైనారు. 1921లో "సర్వెంట్స్ ఆఫ్ పీపుల్స్ సొసైటి" పేరుతో స్వచ్ఛంద సంస్థను నెలకొల్పారు. జాతీయోద్యమంలో "పంజాబ్ కేసరి"గా పేరు పొందారు. "ఆర్య సమాజం నా తల్లి, వైదిక ధర్మం నా తండ్రి" అంటుండే వారు ఆయన. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో లాలా కూడా పాల్గొన్నారని, ఆయనతో పాటు సురేంద్ర నాథ్ బెనర్జీ, బిపిన్ చంద్ర పాల్, అరవింద్ ఘోష్ లతో కలిసి బెంగాల్ తదితర ప్రాంతాల్లో ప్రజలను ఏకం చేసి స్వదేశీ ఉద్యమాన్ని ఉధృతం చేశారని చరిత్ర చేపుతున్నది. భారత దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఆయన తన పూర్తి శక్తిని వినియోగించారు. చివరికి న్యాయవాద వృత్తిని కూడా వదులు కున్నారు. సైమన్ కమిషన్ లో భారతీయ ప్రతినిధి ఎవరూ లేని అంశం భారతీయుల ఆగ్రహానికి ఆజ్యం పోయగా, ఆ తర్వాత దేశ వ్యాప్తంగా నిరసనలు మొదలైన నేపథ్యంలో లాలా లజపతిరాయ్ నిరసనలో ముందున్నారు. పోలీసు సూపరింటిండెంట్ జేమ్స్ ఎ. స్కాట్ కవాతును ఆపడానికి లాఠీచార్జి చేయాలని ఆదేశించారు. జేమ్స్ స్కాట్ బ్రిటిష్ పోలీసు ఉన్నతాధికారి విచక్షణ రహితంగా కసిగా, ఆవేశంగా లాఠీ దెబ్బలతో ఛాతీపై కొట్టాడు. 'ఇవాళ నా గుండెల మీద పడిన లాఠీ దెబ్బలు బ్రిటిష్ సామ్రాజ్య శవపేటికకి చివరిగా కొట్టిన మేకులవుతాయి.' అని ఆ సందర్భంగా లజపతి రాయ్ అన్న మాటలు. "అమాయక పౌరుల మీద దాడులకు దిగే ప్రభుత్వానికి నాగరిక ప్రభుత్వమని చెప్పుకునే హక్కు లేదు. అలాంటి ప్రభుత్వాలు ఎక్కువ కాలం కొనసాగలేవు!' అంటూ గర్జింపుతో స్వాతంత్ర్య పోరాట చరిత్రలో పంజాబ్ సింహమంటూ కీర్తి పొందిన లాలా లజపతిరాయ్ ఒక సందర్భంలో అన్నమాటలివి. ఆ మాటలు ఆయన కన్నుమూసిన రెండు దశాబ్దాలకు నిజమైనాయి. ఈ సంఘటనలో లజపతి రాయ్ తీవ్రంగా గాయపడి 1928 నవంబర్ 17న గుండె పోటుతో మరణించారు.

# దళిత సాహిత్యోద్యమ రథసారథి



పత్రికా పాఠకులకు సుపరిచితులు డాక్టర్ ఎండ్లూరి సుధాకర్. జీవితాంతం నిజాయితీ బాట లోనే నడిచారు. నిబద్ధతకు మారుపేరు గా నిలిచారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం మూర్తీభవించిన వ్యక్తిత్వం సుధాకర్ కే సొంతం. ఆచార్య ఎండ్లూరి సుధాకర్ జనవరి 21, 1959 న నిజామాబాద్ లోని పాముల బస్తిలో తన అమ్మమ్మ గారి ఇంట్లో జన్మించారు. కేంద్ర సాహిత్య అకాడమీ జ్యూరీ సభ్యులు, తెలుగు సలహా మండలి సభ్య లు, తెలుగు అకాడమీ సభ్య లు, ప్రసిద్ధ హిందీ, ఉర్దూ పద్యాల, లఘు చిత్రాల అనువాదకులు. హైదరాబాద్ విశ్వ విద్యా లయం తెలుగు విభాగంలో సీనియర్ ప్రొఫెసర్ గా పని చేశారు. ఆచార్య ఎండ్లూరి సుధాకర్ జనవరి 21, 1959 లో నిజామాబాద్ లోని పాముల బస్తిలో దేవయ్య, శాంతా బాయిలకు ప్రథమ సంతానంగా జన్మించారు. హైదరాబాద్ వీధి బడిలో ప్రారంభమైన చదువు విశ్వవిద్యాలయం వరకు హైదరా బాద్ లోనే సాగింది. నల్లకుంట ప్రాచ్య కళాశాలలో ఓరియంటల్ విద్య, ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఎం .ఏ . ఎం.ఫిల్, పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వ విద్యాలయం లో పిహెచ్ .డి చేసారు. ఉపాధ్యాయునిగా ఉద్యోగ జీవితం ప్రారంభించి విశ్వవిద్యా లయ ఆచార్య స్థాయికి చేరు కున్నారు. 1985 నుంచి 1990 వరకు సికింద్రాబాద్ లోని వెస్లీ బాయ్స్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్ గా ఉద్యోగం చేసారు. 1990 అక్టోబరు 6 వ తేది నుంచి వివిధ పదవుల్ని నిర్వ హించారు. 2004 సం.నుంచి 2011 సం.వరకు తెలుగు విశ్వ విద్యాలయం ప్రచు రించే 'వాఙ్మయి' సాహిత్య పత్రికకి సహాయ సంపాదకుడిగా, సంపాదకుడిగా వ్యవహరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, అసోసి యేట్ ప్రొఫెసర్ గా, ప్రొఫెసర్ గా ఆధునిక శాఖాధిపతిగా, (1994 నుంచి 2012 వరకు) పదవుల్ని నిర్వహించారు. 2009, సెప్టెంబరు 5వ తేదీ నుంచి రాజమండ్రి సాహి త్య పీఠానికి ఆచార్యులుగా, డీన్ గా బాధ్యతలు నిర్వహించారు. జూలై 2002లో అమెరికా తెలుగు అసోసియేషన్‌లో జరిగిన పలు సాహిత్య సభల్లో ప్రసంగించారు. 2011, డిసెంబర్ 8,9,10 తేదీలలో మారిషస్ లో ప్రపంచ తెలుగు సదస్సులో పాల్గొన్నారు. మే 2017లో అమెరికాలోని న్యూజెర్సీ సిటీలో సిలికాన్ ఆంధ్రా ద్వారా మనబడి కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్నారు. తెలుగు దళిత కవిత్వంలో తనదైన ముద్ర వేసుకున్న ఎండ్లూరి...వర్తమానం, కొత్త గబ్బిలం, నా అక్షరమే నా ఆయుధం, మల్లెమొగ్గల గొడుగు, నల్లద్రాక్ష పందిరి, వర్గీకరణీయం, గోసంగి, కథానాయకుడు జాషువా, తెలి వెన్నెల, తదితర రచనలు గావించి, తెలుగు సాహితీ క్షేత్రంలో తమదైన స్థానాన్ని పదిల పరచు కొన్నారు. నేటికి ఆయనను అనుకరిస్తూ, అనుసరిస్తూ ఆయన బాటలో పయనిస్తున్న వారు ఎందరో కవులు ఉన్నారంటే ఆయన ప్రభావం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సాటి కవుల పట్ల సహృదయతే తప్ప అసూయ ఎరగని వ్యక్తిత్వం, ఎంత ఎత్తు ఎదిగినా అతి సామాన్య జీవితం గడపడం లాంటి ప్రత్యేకతలు ఆయనకే చెందుతాయని ఆయన తో పరిచయమున్న వారు చెపుతా రు. గుర్రం జాషువా అనంతరం అంతటి విశాల హృదయం, భావుకత లాంటి బహుముఖీన ప్రజ్ఞ సుధాకర్ లోనే కనబడుతుంది అంటే అతిశయోక్తి కాదు. దళిత సాహితీ రథసారథి ఎండ్లూరి సహ దర్మచారిణి దివంగత హేమలత, రచయిత్రి సామాజిక సేవకురాలు కాగా, వారి కూతురు ఎండ్లూరి మానస కథా రచయిత్రి, ఆమె రాసిన కథా సంపుటి "మిళి%శీ%ద" కు 2020 సం.పు కేంద్ర సాహిత్య యువ పురస్కారం లభించడం విశేషం. లలిత కళా పరిషత్ పురస్కారం, నల్గొండ, స్లిష్టల వెంకటల్లు దీక్షితులు స్మారక సాంస్కృతిక సాహితీ కళా సమితి , యల మంచిలి, ఫ్రీవర్స్ ఫ్రంట్, ఉదయ భారతి జాతీయ అవార్డు, భువనే శ్వర్, కవికోకిల జాషువా, తిలక్ అవార్డు, బెంగళూరు, గరిక పాటి సాహిత్య పురస్కారం కాకినాడ, సమతా రచయితల పురస్కారం అమలాపురం, రాజ మండ్రి ప్రతిభాపురస్కార్, రాజ మండ్రి, జాసిస్ అవార్డు, రాజ మండ్రి, మ్యాన్ ఆఫ్ ది ఇయర్, రాజమండ్రి, తెలుగు విశ్వ విద్యాలయం ధర్మనిధి పురస్కారం, బి.ఎస్. రాములు కథా పురస్కారం, ఎన్.జి. రంగాసెంటరీ అవార్డు, డెట్రాయిట్ తెలుగు అసో సియేషన్ సిల్వర్ జూబ్లీ అవార్డు, అమెరికా తెలుగు అసోసియేషన్ ఆటా, డల్లాస్ , సినారె పురస్కారం – కరీంనగర్ , నేదురుమల్లి జనార్ధన రెడ్డి ట్రస్ట్ ప్రకాశం, నెల్లూరు, సహృ దయ సాహితీ పురస్కారం, వరంగ ల్, కొండెపూడి శ్రీనివాసరావు కవితా పురస్కారం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్ అధికారభాషా సంఘ పుర స్కారం, ఆంధ్రప్రదేశ్ ఉగాది విశిష్ట సాహిత్య పురస్కారం, గాడే పల్లి కుక్కుటేశ్వరరావు స్మారక పురస్కా రం, అద్దంకి, తపన ఫౌండేషన్ అవార్డు రాజమండ్రి, ప్రతిభా వంతులైన విశ్వవిద్యాలయ ఉపా ధ్యాయులకు రాష్ట్ర అవార్డు, కవి జాషువా సాహిత్య ఆం.ప్ర. ప్రభుత్వ అవార్డు, రాజహంస కృష్ణ శాస్త్రి కవితా పురస్కారం, పిఠా పురం, ఎన్టీఆర్ విజ్ఞాన్ ట్రస్ట్ ద్వారా ఎన్టీఆర్ ప్రతిభా పుర స్కారం, యువకళా వాహిని ద్వారా డాక్టర్ జి ఎన్ రెడ్డి మెమోరియల్ అవార్డు, అరుణ్ సాగర్ ట్రస్ట్ ద్వారా కవి అరుణ్ సాగర్ మెమోరియల్ అవార్డు, లెక్క లేనన్ని అందు కున్నారు. 28 జనవరి 2022 (శు క్రవారం) తెల్లవారు జామున హైదరాబాద్ లో తుది శ్వాస విడిచారు. 63వ పుట్టిన రోజు తర్వాత వారం రోజుల కే ఈ లోకాన్ని వదిలి వెళతారని ఎవరూ హిస్తారు. సుధాకర్ ఆకస్మిక అకాల మరణం ఆధునిక తెలుగు సాహిత్యానికి తీరని లోటు.

# బాల గేయ సాహిత్య ఆద్యులు

బాల సాహిత్య రచయితల్లో ప్రథముడిగా, ప్రముఖుడిగా భావిం చ బడతారు గిడుగు వెంకట సీతాపతి. 1800 సంవత్సరానికి పూర్వం బాల సాహిత్యమనేది ఎక్కువగా కనిపించేది కాదు. ఉన్నా అది లిఖితం కానిదే. జానపద సాహిత్యంలో అంతర్భాగమై ఉండేది. 1819లో పిల్లల కోసం విక్రమార్కుని కథలు పుస్తకం అచ్చయ్యింది. ఆనాటి నుంచి బాలసాహిత్యం ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన సాహిత్యంగా వచ్చింది. 20వ శతాబ్ది ప్రారంభంలో అధునిక తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రి యలు ఆంగ్ల భాషా సాహిత్య ప్రభావ కారణంగా పరిణమించినట్లే బాలసాహిత్య ప్రక్రియ కూడా ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల వచ్చింది. పిల్లలు చదివి అర్థం చేసుకో గల సాహిత్యం ఈ వికాస దశలోనే వెలువడింది. బాల సాహిత్యంతో గిడుగు వెంకట సీతాపతికి విడదీయ రాని సంబంధం ఉంది. సీతాపతి 1885వ సంవత్సరం జనవరి28 వ తేదీన విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం తెలుగు వ్యావ హారిక భాషోద్యమసారధి అయిన గిడుగు వెంకటరామ మూర్తి దంప తులకు జన్మించారు. మద్రాసు క్రైస్తవ కళాశాలలో చరిత్రలో పట్ట భద్రులై కొంతకాలం పర్లాకిమిడిలో చరిత్ర ఉపన్యాసకులుగా పని చేశారు. వ్యావహారిక భాషోద్యమం లోను, సవర భాషోద్ధరణ లోను తండ్రికి కుడిభుజంగా నిలిచి విశేషా నుభవం గడించారు. రైతుబిడ్డ, స్వర్గసీమ, పల్నాటి యుద్ధం, భక్తిమాల వంటి కొన్ని చలన చిత్రాల్లోను మరియు కొన్ని నాటకా ల్లోను నటించారు. మాగంటి బాపినీడు సంపాదకత్వంలో వెలు వడిన ఆంధ్ర సర్వస్వానికి అనేక వ్యాసాలు రాశారు. తెలుగులో భాషాసమితి ఏర్పడినప్పుడు తెలుగు విజ్ఞాన సర్వస్వానికి ప్రధాన సంపాదకుడిగా నియమితు లయ్యారు. చరిత్ర – రాజనీతి శాస్త్ర సంపుట సంపాదక వర్గంలో ప్రముఖ పాత్ర పోషించారు. సూర్యరాయాం ధ్ర నిఘంటువు చివరి దశలో ఆయన సంపాదకత్వం వహిం చారు. ఆయన రచనల్లో ముఖ్య మైనవి భారతీ శతకం, సరస్వతీ విలాసం, కొద్దిమొర్ర కువలయావళీ నాటిక మొదలై నవి. బైబిల్ మూడు సువార్తల్ని సవర భాషలోకి అనువదించారు. కేంద్ర సాహిత్య అకాడమీ వారి అభ్యర్థనపై తెలుగు సాహిత్య చరిత్రను ఇంగ్లీషులోకి అనువదించారు. " తెలుగులో చంధోరీతులు' అనే గ్రంథానికి ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి పురస్కా రం లభించింది. ఆయనను ఆంధ్ర విశ్వకళా పరిషత్ కళా ప్రపూర్ణ బిరుదుతో గౌరవించింది. గిడుగు ఇంగ్లీషు రచనల్లోని విశిష్టతను గుర్తించి వాషింగ్టన్‌లోని అంతర్జాతీయ అకాడమీ డి.లిట్ ప్రదానం చేసింది. సీతాపతి రాసిన రచనలన్నీ ఒక ఎత్తు కాగా, బాలల కోసం సృష్టించిన సాహిత్యం మరొక ఎత్తు. ఈయన చిలకమ్మ పెళ్లి, ఎలుకా – పిల్లి, రైలుబండి, ఈగా–సాలీడు మొదలైన రచనలు 1907–1909 మధ్యకాలంలో 'వివేకవతి' పత్రికలో ప్రచురిత మయ్యాయి. ఆనాడు బాలగేయాలకు అసలు ఆదరణే వుండేది కాదు. రాతలు కాకుండా పిల్లలు మెచ్చేవి చిరకాలం మనసు లో నిలిచే కథలు, కబుర్లు తేలిక భాషలో చెప్పాలనేవారు సీతాపతి. తర్వాత 1940 సంవత్సరంలో సీతాపతి "భారతి' సాహిత్య మాస పత్రికకు సంపాదకులై నప్పుడు బాలలకోసం ఉపయుక్త రచనలు చేయమని కవులకు, రచయితలకు ప్రబోధించారు. అలా ప్రేరేపితులైన, నూతనోత్సాహ భరితులైన కవులు, రచయితలు బాలల కోసం రాసిన గేయాల్ని గేయకథల్ని, చిన్న కథల్ని 1955 సంవత్సరంలో 'బాలానందం' అనే అనే శీర్షికతో పుస్తకరూపంలో ముద్రించారు. 1958 సం.లో బాలవినోదం అనే గేయసంపుటాన్ని ప్రచురించారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం స్థాపించిన బాలసాహిత్య రచనాల యాల్ని నిర్వహించి యువ రచయితలకు శిక్షణ కూడా యిచ్చా రు. ఎందరో, కవులకు రచయిత లకు మార్గ దర్శకులయ్యారు.

# అన్నదాతల కంట కన్నీరు

**పంటను విక్రయించుకునేందుకు నానా అవస్థలు.. కొనుగోలు లేక లబోదిబోమంటున్న రైతులు**

**ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలువుదోపిడీ చేస్తున్న దళారులు.. పొలాల్లో , ఇండ్ల లో దర్శనమిస్తున్న వందలాది బస్తాలు**

**వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్,రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు**





**పొందూరు , జనవరి 27 :**
ఆరుగాలం కష్టపడి పండించిన రైతన్నలకు కూటమి ప్రభుత్వం కన్నీటినే మిగిల్చిందని ,పండించిన పంట సరైన గిట్టుబాటు ధర లేక దళారుల చేతికి చిక్కి రైతులు విలవిలలాడుతున్నారని వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్,రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు( లక్ష్మణరావు ) కూటమి పాలన పై ధ్వజమెత్తారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా రైతులను వంచించడం చంద్రబాబు నాయుడు కు కొత్తేమీ కాదని అన్న మాటను నేడు చంద్రబాబు నిజం చేశారన్నారు. గత వైకాపా ప్రభుత్వం లాంఛనంగా అందజేసిన రైతు భరోసా పథకం ఊసే లేకపోగా ఉచిత పంటల భీమా కు కూటమి ప్రభుత్వం మంగళం పాడిందన్నారు. పెట్టుబడి సాయం అందక రైతన్నలు అష్టకష్టాలు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రతీ రైతుకు ఏడాదికి వ్యవసాయ పెట్టుబడి సాయం కింద రూ. 20 వేలు అందజేస్తామని ఇచ్చిన హామీ గురించి ఊసే లేదన్నారు. ప్రతి పక్ష నేత హెూదాలో ఉన్న సమయంలో బహిరంగ సభలలో అదికారంలోకి వస్తే రైతులను ఆదుకుంటామని చంద్రబాబు నాయుడు పలికిన ప్రగల్భాలు నేడు ఏమయ్యాయని ప్రశ్నించారు. గత వైసిపి ప్రభుత్వం హయంలో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రతీ ఒక్క రైతుకు పెట్టుబడి సాయం కింద రూ. 10 వేలు నేరుగా రైతుల ఖాతాలలోనే జమచేయడం జరిగేది అన్నారు.

**పోలాలలో , ఇండ్లలో దర్శనమిస్తున్న ధాన్యం బస్తాలు :**
మొదట్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక రైతులు తాము పండించిన పంటలను వేరే జిల్లాల మిల్లర్లకు విక్రయించారు. కొంతకాలం తర్వాత కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసినప్పటికీ వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడం తో సకాలంలో నూర్పులు చేయలేకపోయారు.వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండి పంట చేతికి అందివచ్చాక ధాన్యం కొనుగోలు కోసం రైతులు రైతు భరోసా కేంద్రాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఏర్పద్దాయి. కేంద్రాల చుట్టూ తిరిగినప్పటికి టార్గెట్ లు అయిపోయాయని సిబ్బంది చెప్పడం తో రైతులు ఉసూరుమంటున్నారని వాపోయారు. పొలాల్లో ఉంచిన ధాన్యం వర్షాలకు తడిచి మొలకలు ఎత్తితే కొనుగోలు చేసే నాథుడు ఎవరని అవేదన వ్యక్తం చేశారు.

**జిల్లాలో కేవలం 4.10 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు :**
జిల్లాలో 5,25,000 మంది రైతులు ఉన్నారని 10 లక్షల టన్నుల ధాన్యాన్ని పండిస్తే కేవలం నేటి వరకు 4,10,000 మాత్రమే కొనుగోలు చేశారు. మిగిలిన ధాన్యాన్ని ఎప్పుడు కొనుగోలు చేస్తారని ఈలోగా ధాన్యాన్ని నిల్వ చేయలేక రైతులు ఆందోళన చెందుతున్నారు. మార్కెట్ లో కనీస మద్దతు ధర కూడా 200 నుండి 300 తక్కువగా ఉంది. టార్గెట్లను పెంచి సరైన మద్దతు ధర కల్పించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

**పంట నష్ట పరిహారం ఎక్కడ ....?**
ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులకు ఇప్పటికీ కూటమి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించలేదు. గతంలో వైకాపా హయంలో ఏ సీజన్లో నష్టపోయిన రైతులకు ఆ సీజనులోనే వ్యవసాయ శాఖ సిబ్బంది తో క్షేత్రస్థాయిలో పంట నష్ట అంచనా వేయించి అందించడం జరిగిందన్నారు. కూటమి పాలనలో రైతులకు ఎదురుచూపులే మిగిలాయి.

**ధాన్యాన్ని గిట్టుబాటు ధర లేదు :**
రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేక రైతులు రోడెక్కాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకుంది.

**నాడు అడుగుడుగునా సాయం :**
గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం రైతాంగానికి పెద్ద పీట వేసిందన్నారు. గడిచిన ఐదేళ్లలో రైతులకు ప్రతీ ఏటా పెట్టుబడి సాయం , గ్రామ సచివాలయాలకు అనుబంధంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. నాణ్యమైన విత్తనాలు , ఎరువులు , రైతులకు కావల్సిన అన్ని రకాల క్రిమి సంహారక మందులు అందజేసింది. ప్రభుత్వమే ఉచితంగా భీమా చెల్లించి , పంటనష్టం ఏర్పడితే ఆయా సీజన్ల లోనే పంట నష్ట పరిహారం చెల్లించింది.

**పండిన ధాన్యాన్ని పొలాలలో ఉంచలేకపోతున్నాం : గొర్రెల అప్పలనాయుడు రైతు**



వాతావరణ పరిస్థితులు అనుకూలించక కోతలు అయిన వెంటనే నూర్పులు చేయడానికి వీలు కాలేదు.పండగ ముందే నూర్పులు అయినప్పటికీ కొనుగోలు చేసేందుకు మార్గాలు కనబడటం లేదు. రోజూ కొనుగోలు కేంద్రాల చుట్టూ తిరిగినా టార్గెట్లు అయిపోయాయి అని అంటున్నారు. ఇంట్లో నిల్వ చేసుకునేంత స్థలం లేదు.పొలాల్లో ఉంచుదామంటే ఏ క్షణం ఏమీ జరుగుతుంది అనే భయం. టార్గెట్లు పెంచి ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధర కల్పించాలి

**నష్ట పరిహారాన్ని చెల్లించి ప్రభుత్వమే ఆదుకోవాలి : టి రామకృష్ణ ( రైతు )**



అకాల వర్షాల కారణంగా పంట నష్ట పోయామని , అప్పులు చేసి మరీ పెట్టుబడి పెట్టమన్నారు. పక్క రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం అమ్మకాలు చేపట్టి సంతోషంగా ఉన్నారని తమకు మాత్రం ప్రభుత్వం పుట్టెడు దుఃఖాన్ని మిగిలిస్తుంది. తమ ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి నష్టపోయిన రైతులకు పరిహారాన్ని అందించాలని అవేదన వ్యక్తం చేశారు.



వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు

## సూర్య నమస్కారాల ప్రాముఖ్యతను వివరిస్తున్న పాతపట్నం మండల ప్రత్యేక అధికారి..





**పాతపట్నం జనవరి27, ప్రజా జ్యోతి న్యూస్..** ప్రతి ఒక్కరూ సూర్య నమస్కారాలు చేసి ఆరోగ్యం పొందేలా దినచర్య ఉండాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు.కరుణాకర్ రావు మండల స్థాయి అధికారులకు ప్రజలకు కోరారు. మండలంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో మండల స్థాయి అధికారులు మరియు యోగ అభ్యాసకులతో సూర్య నమస్కారాలు అభ్యాసం చేశారు .ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ రథసప్తమికి ముందస్తుగా ఈ సూర్య నమస్కారాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి రెండో తారీఖున జిల్లాస్థాయిలో పదివేల మందితో ఈ సూర్య నమస్కారాల ప్రక్రియ ఉంటుందని చెప్పారు. దాని కొరకు ఇ ప్పటినుండే ప్రతిరోజు సూర్య నమస్కారాలు అభ్యాసం చేసి జిల్లా స్థాయి ప్రక్రియకు అందరూ సిద్ధం కావాలన్నారు .ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్ర కుమారి ,డిప్యూటీ తాసిల్దార్ రమణ ,ఏపీఓ సురేషు , స్థానిక పెద్దలు శాసనపురి మధుబాబు, స్థానిక లైబ్రేరియన్ మరియు యోగా అభ్యాసకులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ను కార్పొరేట్ దిగ్గజాల్లో బలంగా నాటిన సీఎం..



**పాతపట్నం జనవరి27, ప్రజా జ్యోతి న్యూస్..** ఒక్క జూమ్ కాల్ తోనే ఆర్సెలార్ మిట్టల్/నిప్పన్ స్టీల్ కంపెనీతో మాట్లాడి రాష్ట్రానికి 1.46 లక్షల కోట్లు పెట్టుబడి తీసుకొచ్చిన ఘనత నారా లోకేష్ బాబు దని ఎమ్మెల్యే తెలియజేశారు..గత వైసిపి ప్రభుత్వం వచ్చాక బ్రాండ్ ఏపీ గా ఉన్న మన రాష్ట్రాన్ని బిల్డప్ ఏపీ గా జగన్ రెడ్డి మారిస్తే తిరిగి సన్ రైజ్ ఏపీగా నేడు చంద్రబాబు నాయుడు మార్చారని,ఏపీ బ్రాండ్ ఇమేజ్ను పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడం కోసం నెట్వర్క్ను ఏర్పాటు చేసుకోవడం లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగు రోజుల దావోస్ పర్యటన విజయవంతంగా ముగిసింది.ఈ నాలుగు రోజులు ఒకవైపు ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సీఈవోలు–అధిపతులతో, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే మరోవైపు రౌండ్ సమావేశాలు,సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొని ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ను కార్పొరేట్ దిగ్గజాల్లో బలంగా నాటారని పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అన్నారు .ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా ఏపీ బ్రాండ్ ఇమేజ్ను పెంచటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషిని అభినందించాలని రాష్ట్రంలోని వనరులతో పాటు నైపుణ్యం కలిగిన మానవవనరులు, పౌరసేవల్లో టెక్నాలజీ వినియోగం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తదితర అంశాలను సీఎం బృందం కార్పొరేట్ దిగ్గజాలముందుంచిందని తెలియజేశారు.ప్రపంచం దేశాల నుంచి దావోస్కు వచ్చిన పెట్టుబడిదారులను ఆకట్టుకోవడంలో చంద్రబాబు సంపూర్ణంగా సఫలమయ్యారన్నారు ...

## యువగళం పాదయాత్ర రెండేళ్ల సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఎంజిఆర్



పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు వారి కార్యాలయంలో యువగళం పాదయాత్ర రెండేళ్ల ముగించుకున్న సందర్భంగా శాసనసభ్యుల వారి కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సరిగ్గా రెండేళ్ల క్రితం యువగళం తొలి అడుగు పడింది.ఎన్నో ఆటంకాలు,అవంతరాలు ఎదురైనా,ఇబ్బందులు సృష్టించినా,అడ్డుకోవాలని కుట్రలు పన్నినా...జనమే బలమై, బలగమై యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర జైత్రయాత్రగా నడిపించరన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి: అఖిలభారత రైతు కూలీ సంఘం.



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** పట్టణంలో నిరుపేదలైన వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి కృష్ణ అన్నారు స్థానిక కసాపురం రోడ్లోని అయ్యప్ప స్వామి గుడి దగ్గర నుంచి ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీగా వచ్చి ధర్నా చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ సహాయ కార్యదర్శి కృష్ణ ,రాయుడు ,జిల్లా కమిటీ సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ, వీరందరూ చిన్నచిన్న కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు ఈ నిరుపేదలైన వారికి ఇంటి స్థలాలు కేటాయించాలని ఎన్నిసార్లు అధికారులకు అర్జీలు ఇచ్చుకున్న ఫలితం లేకుండా పోయింది . అన్నారు ఇప్పటికైనా కూటమి, అధికారులు ప్రభుత్వం వీరికి ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా చూడాలని అన్నారు అనంతరం ఆర్డీవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కసాపురం కమిటీ జక్కన్న, ఆదినారాయణ, బాలాంజనేయులు, ఎస్ వల్లి, శేఖర్ ,ఎస్ జహీరా ,ఎం కుమారి ,సూర్యనారాయణ ,బి. లక్ష్మీదేవి ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## మహీంద్రా జూనియర్ కళాశాలలో యోగ గురువు కిల్లంపల్లి రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగాసనాలలో మెలుకువలు.





**పాతపట్నం జనవరి 27, ప్రజా జ్యోతి న్యూస్.** రానున్న రథసప్తమి పర్వదినం సందర్భంగా మానవాళి కి ఆరోగ్య ప్రదాయిని అయిన సూర్య నమస్కారాలు స్థానిక మహేంద్ర జూనియర్ కళాశాల లో ఘనంగా సాధన చేశారు, యోగా గురువు కీల్లంపల్లి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ శాసనపురి మధుబాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు, సుమారు 200 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో సంస్కృత ఉపన్యాసకులు ఆచార్యులు గారు మంత్రం పఠించగా గురువుగారు 12 సెట్ల ఆసనాలు సూచనలు చేసి సాధన చేయించారు, మధుబాబు ఈ సూర్యనామస్కారాల వలన ప్రయోజనాలు వివరించారు , అనంతరం ఉపాధ్యాయులు అంతా కలసి గురువుగారికి జ్ఞాపికతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో అమర జయకృష్ణ, ప్రిన్సిపాల్ ఆంజనేయులు, బి.వి.రమణ, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం.

**లోకేష్ యువ గళం పాదయాత్ర చారిత్రాత్మకం**

**రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు.**

**పాలకొల్లు. జనవరి 27. ప్రజాజ్యోతి. (కొట్టి రామం).** మన రాష్ట్రానికి భారీ పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నాలుగు రోజులపాటు జరిగిన దావోస్ పర్యటన పూర్తిగా విజయవంతమయ్యిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పాలకొల్లులో సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి నిమ్మల మాట్లాడుతూ చంద్రబాబు దావోస్ పర్యటన ఫలితంగానే ప్రపంచంలోని ప్రముఖ సంస్థలు, అధిపతులు బడా కంపెనీలు, పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు బలమైన అడుగులు పడ్డాయి అన్నారు. మన రాష్ట్రంలో ఉన్న అపారమైన వనరులను పారిశ్రామికవేత్తలకు వివరించి మౌలిక వసతులు కల్పిస్తామని భరోసా ఇచ్చి రాష్ట్రానికి రమ్మని ఆహ్వానించారన్నారు. దావోస్ వేదికగా ప్రపంచ దేశాల ఆర్థిక సదస్సులో ఆంధ్రప్రదేశ్ బ్రాండును చంద్రబాబు నాయుడు చాటి చెప్పారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. నాడు జగన్ ప్రభుత్వంలో లూలు, జాకీ, అమర్ రాజా, కియో, విస్తరణ వంటి పరిశ్రమలు ఎన్నో రాష్ట్రం వదిలి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయని, పారిశ్రామికవేత్తలు



సైతం రావాలంటే భయపడే వారని మంత్రి తెలిపారు. దీనిని బట్టి గత ప్రభుత్వంలో విధ్వంసం ఏవిధంగా జరిగిందో అర్థమవు తుందన్నారు. నేడు మన రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నా భవిష్యత్తులో మళ్లీ జగన్ రారనే గ్యారెంటీ ఇవ్వగలరా అనే అనుమానం వ్యక్తం చేశారని, దీనికి ప్రజలంతా సంసిద్ధులుగా ఉండి రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమాన్ని కోరుకునే ప్రజా ప్రభుత్వం కూటమి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ అండగా నిలవాలన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు రావడం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు లక్షలాది ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి నిమ్మల పేర్కొన్నారు.

**లోకేష్ కి అభినందనలు తెలిపిన మంత్రి నిమ్మల.**

రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వ రాక్షస పాలన రాజ్యమేలుతున్న తరుణంలో ప్రజలు భయంకపితులై ఆందోళనలో ఉన్నప్పుడు నారా లోకేష్ యువగళం పేరిట జరిపిన పాదయాత్ర ఎంతో సాహసోపేతం చారిత్రాత్మకమని మంత్రి రామానాయుడు పేర్కొన్నారు. లోకేష్ జరిపిన యువ గళం తో రాష్ట్ర రాజకీయ చిత్రపటం మారడమే కాకుండా నేటి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడంలో కీలకపాత్ర పోషించిందన్నారు. రాష్ట్రంలో 226 రోజులు పాటు 3132 కిలోమీటర్ల మేర జరిగిన పాదయాత్ర నేటికి రెండేళ్లు పూర్తయింది అన్నారు. యువతకు ఐదేళ్లలో 20 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తానని లోకేష్ ఇచ్చిన హామీ హామీ అమలకు కృషి జరుగుతుందన్నారు. పోలీసు వలయాలు పరదాల మాటలు కాకుండా అనుక్షణం ప్రజల్లో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే లోకేష్ నేటి తరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు అని మంత్రి రామానాయుడు తెలిపారు. యువ గళం పాదయాత్రకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా లోకేష్ కు మంత్రి నిమ్మల ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు వ్యక్తపరిచారు.

## నవగ్రహ ఆలయానికి 25 వేల రూపాయలు వితరణ. చేసిన రామరాజు మాష్టారు.



**పాతపట్నం జనవరి27, ప్రజా జ్యోతి న్యూస్..** శ్రీకాకుళం జిల్లా, సారవకోట మండలం, గోవర్ధనపురములో గ్రామస్తులు సహకారముతో నిర్మించబడుచున్న నవగ్రహ ఆలయ నిర్మాణమునకు విగ్రహాలకు , పాతపట్నంనకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు 25 వేల రూపాయలు గ్రామస్తుల సమక్షంలో ఆలయ కమిటీ వారికి సమర్పించడమైనది. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో ఇట్లాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ,మమ్మల్ని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసినందుకు గ్రామస్తులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్. నారాయణరావు,ఎల్. కారునాయుడు,ఎల్. కృష్ణారావు,కె. తారకేశ్వరరావు, వై. రాజు,కె. మన్మధరావు,ఎల్. మనోజ్ , ఎన్. మురళి,జై. సింహాచలం,జె. సురేష్ ,జి. వినోద్,టి. హరి,ఎల్. శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## 36 లక్షల రూపాయల ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో స్కూల్ కాంపౌండ్ వాల్ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు.



**పాతపట్నం జనవరి 27 ప్రజా జ్యోతి న్యూస్.** పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం మండలంలో గల పెద్ద సీది జిల్లా పరిషత్ హై స్కూల్లో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధుల సహకారంతో కాంపౌండ్ వాల్ శంకుస్థాపన చేసిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు కోసం కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు, అధికారులు,విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## 267 సార్లు రక్తదాతకి గుంతకల్ లో ఘనంగా సన్మానం



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గుంతకల్ గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ నందు హైదరాబాద్ వాసి బ్లడ్, ప్లేట్లెట్స్, వైట్ బ్లడ్ సెల్స్, మరియు ప్లాస్మా మొత్తం కలిపి 267 సార్లు దానం చేసిన వ్యక్తి గోపరాజు శ్రీనివాస రావ్ 2025 నుండి తెలుగు రాష్ట్రంలలో ప్రతి నెల ప్రతి జిల్లా రక్తదాతలను కలవనున్నారు ఈ రాష్ట్ర పర్యటన లో భాగంగా అత్యధిక రక్తదాతలు కల్గిన మన అనంతపురం జిల్లా గుంతకల్ నుండి ప్రారంభించారు. ఈరోజు సోమవారం గుంతకల్ గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ నందు రెడ్ డ్రాప్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గోపరాజు శ్రీనివాస్ రావ్ కి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్ డ్రాప్ ఫౌండర్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి షఫీ, గౌరవ సలహాదారులు,సమాజ సేవకులు ఇస్మాయిల్ , సభ్యుడు తిమ్మానచర్ల స్టేషన్ మాస్టర్ హరి ప్రసాద్, సభ్యుడు రామకృష్ణ,భారత రాజ్యాంగ అవగాహన వేదిక అధ్యక్షులు ఏ. చంద్రశేఖర్,జింకల వేణుగోపాల్, భగత్ సింగ్ బ్లడ్ డోనార్స్ అధ్యక్షుడు సాకే నాగరాజు, లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్, ప్రాణదాత సేవా సమితి సభ్యుడు తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధంమెరుగుపరచాలని మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా: సిపిఎం



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు గుంతకల్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయి ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారు. పారిశుద్ధ సమస్యలు పరిష్కరించాలి, ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ రోజురోజుకు పట్టణం విస్తారం పెరుగుతుంది కానీ కార్మికుల సంఖ్య మాత్రం తగ్గుతూ వస్తుంది, మరియు గతంలో క్లాప్ ఆటోల ద్వారా పారిశుద్ధ కార్మికులు ఇంటింటికి వచ్చి చెత్తను సేకరించేవారు మరి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్లాప్ ఆటోలను రద్దు చేయడం కార్మిక సంఖ్యను పెంచకపోవడంతో పట్టణంలో అనేక కాలనీలో ఎక్కడ చెత్త అక్కడ పేరుకుపోయి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు కావున తక్షణమె మున్సిపల్ అధికారులు స్పందించి పలు కాలనీలో పేరుకుపోయిన చెత్తను తొలగించి ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్యాన్ని అందించాలని కోరుతున్నాము లేనిపక్షంలో పట్టణ ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కసాపురం రమేష్ సురేంద్ర రంగమ్మ పట్టణ కమిటీ సభ్యులు అబ్దుల్లా, షాషా, సూరి, రాము, ఓబులేసు, నాగార్జున, దాసరి శివయ్య, ఈరన్న, రాజు, నాగరాజు, రియాజ్, భాష తదితరులు పాల్గొన్నారు

## ఆమదాలవలస జెడ్పీటీసీ సతీమణి కన్నుమూత - ప్రగాఢ సానుభూతి తెలిపిన వైకాపా నాయకులు



**ఆమదాలవలస , జనవరి 27 :** వంజంగి గ్రామ సర్పంచ్,ఆమదాలవలస జెడ్పీటీసీ బెండి గోవింద రావు సతీమణి అయినటువంటి బెండి సత్యవతి అనారోగ్యం కారణంగా సోమవారం మృతి చెందారు. వంజంగి గ్రామ సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి కొరకు ఆమె అహర్నిశలు కృషి చేశారు. గ్రామంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తూ ప్రజల మన్ననలను పొందారు. ఆమె మరణం ఒక్కసారిగా గ్రామ ప్రజలను కలిచివేసింది. సత్యవతి మరణ విషయం తెలిసిన వైసిపి రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ,వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు,పొందూరు మండలానికి చెందిన జెడ్పీటీసీ లోలుగు కాంతా రావు , మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ , ఉప ఎంపీపీ వం డాన సూరపు నాయుడు , పి. ఎ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి , పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు ,రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి కూన రమణమ్మ ,పలువురు వైఎస్సార్సీపీ నాయకులు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యానికి మేలు

**- ఎంపిడిఓ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు**

**- ప్రారంభించిన ఎంపిడిఓ ఎం. మన్మథ రావు, ఏపియం గురుగుబెల్లి శ్యామలరావు**





**పొందూరు , జనవరి 27 :** ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తుల తో ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందని ఎంపిడిఓ ఎం మన్మథ రావు, ఏపియం గురుగుబెల్లి శ్యామలరావు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో ప్రకృతి వ్యవసాయం డి.ఎం.ఎం.పి వై భాస్కర రావు ,ఎన్.ఎఫ్.ఎఫ్ బి గోవింద రెడ్డి , తండ్యాం ప్రకృతి వ్యవసాయం సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించిన వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ను మన్మథ రావు , శ్యామల రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన కూరగాయలను ,ఆకు కూరలను ప్రదర్శించి అమ్మకాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ సోమవారం ఎంపిడిఓ కార్యాలయం ఏర్పాటు చేసే ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన జీవితానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎటువంటి రసాయనిక ఎరువులు,క్రిమి సంహారక మందులు వాడకుండా సేంద్రియ ఎరువులతో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఈ ఉత్పత్తులను కొనుగోలు చేసి రైతులకు ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ సునీల్ కుమార్ , ప్రకృతి వ్యవసాయం సిబ్బంది కళ్యాణ్ , హైమావతి , విజయలక్ష్మీ ,ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా పొందూరు పట్టుశాలి సంక్షేమ సంఘం ఎన్నిక

**అధ్యక్షులుగా పూండ్రు రామకృష్ణారావు**

**అభినందనలు తెలిపిన టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్**



**పొందూరు , జనవరి 27 :** పొందూరు మండల కేంద్రంలో నిర్వహించిన పట్టుశాలి సంక్షేమ సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షులుగా పూండ్రు రామకృష్ణారావు , ఉపాధ్యక్షులు కోరుకొండ రాజశేఖర్ , కార్యదర్శిగా పాలిశెట్టి సూర్యం , సహాయ కార్యదర్శిగా మాడుగుల కృష్ణా రావు , కోశాధికారి గా బండారు గణేష్ ,ఇతర సభ్యులు ఎన్నుకోబడ్డారు. వీరి ఎన్నిక పట్ల టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## పర్యాటక ,సినిమాటోగ్రఫీ మంత్రిని కలిసిన పేడాడ రామ్మోహన్

శ్రీకాకుళం జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని వినతి



**ఆమదాలవలస , జనవరి 27:** టూరిస్ట్ ఇన్వెస్టర్స్ సదస్సు లో భాగంగా విశాఖపట్నంలో రాష్ట్ర పర్యాటక , సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ను శ్రీకాకుళం జిల్లా నాయకులు, ఆముదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లాలో ఉన్న వివిధ పర్యాటక ప్రాంతాలను వివరిస్తూ, వాటిని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని రామ్మోహన్ కోరారు. జిల్లాలో పర్యాటక ప్రదేశాలకు కొదవలేదని ,అరసవిల్లి ,శ్రీకూర్మం , శాలిహుండం , శ్రీముఖలింగం , రావివలస వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు, బారువ, తేలినీలాపురం , దంతపురి,పొందూరు , గొట్టా బ్యారేజి వంటి చారిత్రక ప్రదేశాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలోనే అత్యంత పొడవైన తీరరేఖ జిల్లా లోనే ఉందని , జిల్లాలో విస్తరించిన తీరంలో పర్యాటకులు విహరించడానికి కళింగ పట్నం , మొగదల పాడు , బారువ , గనగల్లవాని పేట వంటి అనువైన ప్రదేశాలు ఎన్నో ఉన్నాయని , శ్రీకాకుళం జిల్లా ని ఒక అందమైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## కంచి కామాక్షి సంక్షేమ సేవా సంఘం దాతృత్వం

- వికలాంగులకు రెండు రైస్ బ్యాగ్స్ అందజేత



**పొందూరు , జనవరి 27 :** శ్రీ కంచి కామాక్షి సంక్షేమ సేవా సంఘం సభ్యులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పొందూరు మండల కేంద్రంలో కొంతమంది వికలాంగులకు రెండు రైస్ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అరసవిల్లి వెంకటరావు , శ్రీ కంచి కామాక్షి సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## 83052: 50 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన పచ్చారి సూర్య ప్రసాద్



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో 10 సంవత్సరాల క్రితం కార్మిక సంఘ నాయకులు పత్రి రమణ స్థాపించిన మదర్ థెరిసా సంక్షేమ సేవా సంఘం ద్వారా ప్రముఖ వ్యాపారవేత్త పచ్చారి సూర్యప్రసాద్ వారి కుమార్తెలు హరిత సుస్మితలతో కలిసి సుమారు 50 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పత్రి రమణ మాట్లాడుతూ గతంలో మదర్ థెరిసా సంక్షేమ సేవా సంఘం ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టామని మళ్లీ ఇప్పుడు ప్రతి నెల దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని పునః ప్రారంభించిన ఈ కార్యక్రమానికి మొదటగా శ్రీకారం చుట్టిన పచ్చారి సూర్య ప్రసాద్ కి ధన్యవాదాలు తెలియజేశారు ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని మినర్వా కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ జోషి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నాలకోట శ్రీను మాట్లాడుతూ పేద ప్రజలకు మదర్ థెరిసా సంక్షేమ సేవా సంఘం ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాల్లో తాము పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో గుడాల మరియదాసు జెడ్డా రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ దొమ్మేటి శ్రీను అధ్యక్షతన లేగ దూడలకు అందాల పోటీలు.



పోడూరు జనవరి 27 ప్రజాజ్యోతి న్యూస్ : పోడూరు మండలం మట్టపర్రు గ్రామంలో సర్పంచ్ దొమ్మేటి శ్రీను అధ్యక్షతన లేగ దూడల అందాల పోటీలను, ఉచిత పశు వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. కాగా ఈ అందాల పోటీల్లో 35 లేక దూడలు పాల్గొన్నాయి,వీటిలో కడలి సత్యనారాయణ లేగ దూడకు మొదటి బహుమతి రాగా బండారు నాగేశ్వరరావు, దూడకి రెండవ బహుమతి, అడ్డాల ప్రసాద్ లేక దూడకు మూడవ బహుమతి లభించాయి. పోటీలలో గెలుపొందిన దూడల యజమానులకు పాలకొల్లు వాటర్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ పెనుమత్స రామభద్ర పెనుమత్స రామభద్రరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదగా బహుమతులను అందించారు,అలాగే పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ జయకర్యూడా బహుమతులను అందించారు.అదేవిధంగా కేత హరికృష్ణ, కడలి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి పెదపాటి శేఖర్ బాబు, దొమ్మేటి హరికృష్ణ, చేతుల మీదగా మరికొన్ని బహుమతులను అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దొమ్మేటి శ్రీను మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా పశు వైద్య శిబిరంలో ఉచితంగా చూడు పరీక్షలు 45 రోజుల్లోపు వాటికి అల్ట్రా సౌండ్ పరికరముల ద్వారా సూడిని నిర్ధారించడం జరిగిందని తెలియజేశారు, మొత్తం 50పశువులకు ఉచితంగా వ్యాధి నిరోధక టీకాలు వేసి, వైద్య పరీక్షలు నిర్వహించచి వాటికి తగిన మందులను పశుసంవర్ధక శాఖ ద్వారా పంపిణీ చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోడూరు మండల పశువైద్యాధికారి డాక్టర్ మహేష్ కుమార్, గోపాల మిత్రులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మానవతా దృక్పథంతో వ్యవహరించిన జిల్లా ఎస్పీ





**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** అర్జీ దారుల పట్ల సహృదయ భావనతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులకు సూచించారు జనవరి 27న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు గత నెల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్న బాపట్ల జిల్లా ఈపురుపాలెం గ్రామానికి చెందిన మురళి ప్రసాద్ నడవలేని స్థితిలో ఉండి విల్ చైర్ లో తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నాడు అతడి పరిస్థితిని పోలీస్ అధికారుల ద్వారా తెలుసుకున్న ఎస్పీ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ క్రింద ఉన్న అర్జీ దారుడి వద్దకు స్వయంగా వెళ్లి యోగ క్షేమాలు శస్త్ర చికిత్స గురించిన వివరాలు అడిగి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు అతని సమస్యను కూలంకషంగా విని ఇచ్చిన అర్జీని పరిశీలించారు చట్ట పరిధిలో సమస్య పరిష్కరానికి కృషి చేస్తామని వారికి భరోసా ఇచ్చారు పిజిఆర్ఎస్ ద్వారా వచ్చే అర్జీలు పునరావృతం కాకుండా చట్టపరిధిలో సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు అర్జీ దారుల పట్ల సహృదయ భావనతో వ్యవహరించినప్పుడే వారి సమస్య వారు పడే ఆవేదన మనకు అర్థం అవుతుందన్నారు అప్పుడే వేగంగా స్పందించి వారి సమస్యలు పరిష్కరించగలమని తెలిపారు పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలు నిర్ణిత గడువులోగా పరిస్కారం చూపాలని చెప్పారు అర్జీ దారుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని ఎస్పీ పోలీస్ అధికారులను హెచ్చరించారు వివిధ సమస్యల పరిష్కరానికి మొత్తం 51 అర్జీలు వచ్చాయి అని తెలిపారు ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్ పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఎస్ ఐ శ్రీనివాస్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## స్విమ్మింగ్ లో జాతీయ స్థాయిలో సత్తా చాటిన జిల్లా కానిస్టేబుల్ ను అభినందించిన ఎస్పీ



**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** పోలీస్ సిబ్బంది క్రీడలలో కూడా సత్తాచాటాలని క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు జనవరి 27 న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాపట్ల జిల్లా చుండూరు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నాగ బ్రహ్మారెడ్డిని జిల్లా ఎస్పీ అభినందించి స్విమ్మింగ్ లో సాధించిన మెడల్స్ ను ప్రశంసా పత్రాలు అందజేశారు చుండూరు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పిట్టు నాగ బ్రహ్మారెడ్డి 2025 జనవరి నెలలో గుజరాత్ రాష్ట్రంలోని పోరుబందర్ లో జాతీయ స్థాయిలో జరిగిన ఆల్ ఇండియా సీ స్విమ్మింగ్ కాంపిటీషన్ లో 2 కిలోమీటర్ల దూరాన్ని 40 నిమిషాలలో 5 కిలోమీటర్ల దూరాన్ని 2 గంటల 2 నిమిషాలలో ఈదుకుంటూ వెళ్లి సత్తా చాటాడు గత సంవత్సరం నవంబర్ నెలలో స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపి లో జరిగిన 4వ నేషనల్ ఓపెన్ వాటర్ ఛాంపియన్షిప్ పోటీలలో 5 కిలోమీటర్ల దూరాన్ని 1 గంట 34 నిమిషాలలో ఈది సిల్వర్ మెడల్ పొందాడు గత సంవత్సరం డిసెంబర్ నెలలో మహారాష్ట్ర స్టేట్ అమెచ్యూర్ అక్వాటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాల్వాన్ లోని చివల్ బీచ్ లో జరిగిన 10 కిలోమీటర్ల ఓపెన్ సి స్విమ్మింగ్ రేస్ ను 2 గంటల 7 నిమిషాలలో పూర్తి చేసి జాతీయ స్థాయిలో బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ఖ్యాతిని విస్తరించాడు స్విమ్మింగ్ లో మొత్తం 4 మెడల్స్ సాధించాడు బాపట్ల జిల్లా ఖ్యాతి జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయడం ఏంతో సంతోషంగా ఉందని ఎస్పీ తెలిపారు బ్రహ్మారెడ్డి అంతర్జాతీయ స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో పాల్గొని సత్తాచాటాలని ఎస్పీ ఆకాక్షించారు పోలీస్ శాఖ విధులు ఎంతో ఒత్తిడితో కూడుకుని ఉంటాయని పేర్కొన్నారు పోలీస్ విధులలో విశ్రాంతి సమయం అనేది ప్రత్యేకంగా ఉండదన్నారు శాంతి భద్రతల సమస్యలు ఎదురైతే వాటిని అడ్డుకొనేందుకు పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వివరించాలని చెప్పారు క్రీడల ద్వారా మానసిక ఒత్తిడిని సులభంగా జయించవచ్చు అని తెలిపారు అంతేకాకుండా క్రీడల వలన శరీరం దృఢంగా తయారవడంతోపాటు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు పోలీస్ శాఖలో విధులు నిర్వహించేవారు కానిస్టేబుల్ బ్రహ్మారెడ్డిని ఆదర్శంగా తీసుకొని క్రీడా పోటీలలో పాల్గొని సత్తా చాటాలని పిలుపునిచ్చారు క్రీడలలో మంచి ప్రతిభ కలిగిన పోలీస్ అధికారులను సిబ్బందిని ప్రోత్సహిస్తామని ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు

## రాష్ట్రాన్ని ఐటి హబ్ గా మార్చేందుకు నారా లోకేష్ కృషికి హర్షం వ్యక్తంచేసిన ఎమ్మెల్యే



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** : ప్రపంచ దేశాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త తలెత్తుకొని చేసేలా యువగళం పాదయాత్రతో చరిత్ర సృష్టించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ రియల్ టైం గవర్నెన్స్ మంత్రివర్యులు నారా లోకేష్ యువగళం పాదయాత్రకు నేటితో రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పులకు కారణమైన ఈనాటి ప్రజా ప్రభుత్వం ఏర్పడటానికి జగన్ వైసీపీ పార్టీ ఓడి పోవడానికి రెండేళ్ల క్రితం ఇదే రోజున యువగళం తొలి అడుగు పడింది ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఇబ్బందులు సృష్టించినా అడ్డుకోవాలని కుట్రలు పన్నినా జనమే బలమై బలగమై యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర జైత్రయాత్రగా నడిచిందని ఎమ్మెల్యే తెలిపారు చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం కుప్పంలోని వరదరాజస్వామి దేవస్థానం నుండి యువగళం పాదయాత్ర పరమమైందని చెప్పారు విశాఖ జిల్లా విశాఖపట్నం అగనంపూడి లో పూర్తి చేశారని తెలిపారు 3,132 కిలోమీటర్లు 226 రోజులు పాదయాత్ర సాగిందాని సూచించారు నాటి వైసీపీ పాలకులు యువనేత యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు టీడీపీ నాయకులపై అనేక అక్రమ కేసులు పెట్టినా రాళ్లు విసిరినా దాడులు చేసినా వాటి నిలకచేయకుండా యువగళం పాదయాత్రను ముందుకు తీసుకువెళ్లారని తెలిపారు చివరకు కూటమి ఘన విజయానికి కీలకపాత్ర నారా లోకేష్ నేతృత్వంలో జరిగిందని చెప్పారు యువత పెద్ద ఎత్తున నారా లోకేష్ కి ఆకర్షితులౌతున్నారు పాదయాత్రలో ప్రజలు విన్నవించుకున్న సమస్యలను పరిష్కరించేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు యువత భవిష్యత్తుకు రాష్ట్ర అభివృద్ధికి ఆయన అన్ని విధాల పాటుపడుతున్నారు తండ్రికి తగ్గ తనయుడిలా సీఎం చంద్రబాబు వలే ప్రతి క్షణం పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా లోకేష్ అడుగులు వేస్తున్నారని తెలిపారు విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేపట్టి విద్యార్థులను ఉన్నత మార్గంలో నడిపించేందుకు ప్రయత్నిస్తున్నారు రాష్ట్రాన్ని ఐటీ హబ్ గా మార్చేందుకు ఏఐ టెక్నాలజీకి దేశంలో ఏపీని కేంద్రంగా మార్చేందుకు లోకేష్ చేస్తున్న కృషి హర్షణీయమని వేగేశన నరేంద్ర వర్మ రాజు కొనియాడారు

## ఉత్తమ గేయ రచయితగా డా. బాలచందర్ కు ప్రశంసలు.



పెనుగొండ జనవరి 27 ప్రజాజ్యోతి న్యూస్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలుగు వెలుగు సాహిత్య వేదిక అంతర్జాలం ద్వారా నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో పెనుగొండకు చెందిన కవి గాయకుడు డా.బాలచందర్ పాల్గొని కవితా గానం చేసి ఉత్తమ విజేతగా నిలిచారు వేదిక ఇచ్చిన గణతంత్ర రణభేరి మ్రోగించుదాం అంశానికి జపించాలి ఈ మంత్రం శీర్షికతో రాసిన గేయం గణతంత్రం గణతంత్రం గణతంత్రం పొందాము మనమంతా స్వాతంత్రం పాలన సాగిస్తున్నది మన యంత్రం జపించాలి ప్రజలంతా ఈ మంత్రం సర్వ సత్తాక సామ్యవాద ప్రజాస్వామ్య మీ దేశం సమానత్వ భావనలకు నిలయమేర మన దేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగినదే మన దేశం పర దేశాలకు ఆదర్శం కావాలిర ఈ దేశం... కులమత భేదాలు వీడి ఒక్కటిగా నడవాలి అసమానత ఆనవాళ్లు లేకుండా తుడవాలి దౌర్జన్యం దోపిడీలు ధరపై నశియించాలి ఆనందం కలిగి ప్రజలు ఇలపై వసియించాలి ... అంటూ శ్రావ్యంగా ఆలపించి వీక్షకులను పరవశింప చేశారు....సమీక్షలు కిలపర్తి దాలినాయుడు విశ్లేషిస్తూ.. రాజ్యాంగ పీఠికకు పాట రాస్తే బాలచందర్ గేయం సరిగ్గా సరిపోతుందని ప్రాథమిక హక్కులను పొందు పరుస్తూ చక్కని రచన చేసి మధురంగా ఆలపించి వేదికను అలరించారని ప్రశంసించారు సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పక్కి రవిశేఖర సత్యనారాయణమూర్తి మోటూరి నారాయణరావు న్యాయనిర్ణేత గౌరవరాజు సతీష్ కుమార్ బాలచందర్ ను ఉత్తమ విజేతగా ప్రకటిస్తూ ప్రశంసాపత్రం అందించారు ఈ సందర్భంగా యస్ వి కె పి కళాశాలల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. కె రామచంద్రరాజు డిగ్రీ కళాశాల ఆంగ్ల విభాగాధిపతి కాకర శశికుమార్ ఇంగ్లీష్ లెక్చరర్ పి వై కృపావరం తెలుగు శాఖాధిపతి షేక్ అదమ్ షా తెలుగు అధ్యాపకులు కర్ని సురేష్ బాబు ఐ టి ఇన్స్పెక్టర్ చెల్లుబోయిన భరత్ తదితరులు బాలచందర్ కు అభినందనలు తెలియజేశారు

## గీత కులాల వారికి మద్యం దుకాణాలు కేటాయింపు.

**జిల్లాకు18 గాను ఆచంట, పోడూరు మండలాలకు ఒక్కొక్కటి**



**పాలకొల్లు జనవరి 27 ప్రజాజ్యోతి న్యూస్ :** 2024 -26 సంవత్సరాలకు గాను రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం మద్యం దుకాణాలను గీత కులాల వారికి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా 18 దుకాణాలలో 10 శెట్టిబలిజ కులానికి, మిగిలిన దుకాణాలు గౌడ, శ్రీశయిని కులాలకు కేటాయించారు. బిసి వెల్ఫేర్ జిల్లా అధికారి, బిసి కుల సంఘాల ప్రతినిధుల సమక్షంలో లాటరీ ప్రక్రియ ద్వారా మద్యం షాపుల రిజర్వేషన్ ప్రక్రియకు ఈ నెల 27 (సోమవారం) నుండి ఫిబ్రవరి 5వ తారీకు సాయంత్రం 5 గంటల వరకు దుకాణాలకు సంబంధించి దరఖాస్తులు ఆహ్వానించునున్నట్లు తెలిపారు. ఆన్లైన్లో లేదా జిల్లాలో గల 6 ఎక్సైజ్ స్టేషన్లో ఇన్స్పెక్టర్లను సంప్రదించి నేరుగా దరఖాస్తు అందజేయవచ్చునన్నారు. దరఖాస్తు రుసుం రూ. 2 లక్షలు చెల్లించి 7వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రం భీమవరం పిజిఆర్ఎస్ ( ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) హాల్లో కలెక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిలో మద్యం షాపు ఎంపిక చేపడతారన్నారు. ఈ నేపథ్యంలో పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పోడూరు, ఆచంట మండలాలకు సంబంధించి మద్యం దుకాణం ఒక్కొక్కటి చొప్పున శెట్టిబలిజ కులస్తులకు ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పందులను అదుపు చేయకుంటే వేరొక చోటికి తరలిస్తాం : సర్పంచ్ చెట్టు బత్తుల సువర్ణ రాజు.



**పోడూరు జనవరి 27 ప్రజాజ్యోతి న్యూస్ :** పోడూరు గ్రామంలో పందులు బెడద మళ్ళీ మొదలైందని, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గ్రామ సర్పంచ్ చెట్టు బత్తుల సువర్ణ రాజు స్పందించి పందుల బెడద నుంచి గ్రామాన్ని, ప్రజలను కాపాడాలని మనం పేపర్లో ఆదివారం వార్త రాయిగా అది సోమవారం ప్రచురితమైంది. అయితే మనం పేపర్లో వచ్చిన వార్తకు స్పందించిన సర్పంచ్ చెట్టు బత్తుల సువర్ణ రాజు పందుల పెంపకం దారులని పంచాయతీ కార్యాలయమునకు పిలిపించి వారితో మాట్లాడి గ్రామంలో ఎక్కడబడితే అక్కడ పందులు విపరీతంగా తిరుగుతూ కూరగాయల మొక్కలను, పాదులను, అరటి చెట్లను, పంట పొలాలను నాశనం చేయడంతో పాటు, ఇంటి పెరట్లోకి కూడా ప్రవేశించి ప్రజలకు నానా ఇబ్బందులు కలిగిస్తున్నాయని, పందుల ద్వారా ప్రజలకు అనారోగ్యాలు కూడా వచ్చే అవకాశం ఉందని, కాబట్టి పందులను రోడ్లపై తిరగకుండా వెంటనే అదుపు చేసి దొడ్లలో పెంచుకోవాలని, అలా లేని పక్షంలో పంచాయతీ తరపున చర్యలను చేపట్టి రోడ్లపై తిరిగే పందులను పట్టుకుని వేరొక చోటకి తరలిస్తామని హెచ్చరించారు. దీంతో గ్రామంలోని ప్రజలు ఊపిరి పీల్చుకుని పందులు బెడద తగ్గిందని సర్పంచ్ సువర్ణ రాజుకి పందుల వలన ఇబ్బంది పడుతున్న ప్రజలు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అమరావతిలో ఎయిర్ పోర్టు, స్టేడియం

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్లో ఇప్పటికే గన్నవరం (విజయవాడ), విశాఖపట్నం, తిరుపతి, కర్నూలు, రాజమండ్రిలో ఎయిర్పోర్ట్లు ఉన్నాయి. వీటి ద్వారా విమానాల రాకపోకలు సాగుతున్నాయి. అయితే.. ఎయిర్ కనెక్టివిటీని మరింత పెంచాలని కూటమి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగానే మరో కొత్త విమానాశ్రయాన్ని నిర్మించాలని భావిస్తోంది.సీఆర్డీఏ పరిధిలో 3,000 నుంచి 5,000 ఎకరాల విస్తీర్ణంలో కొత్త విమానాశ్రయాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. మంత్రి నారా లోకేష్, ప్రభుత్వ అధికారులు ఎయిర్ ఇండియాతో సహా అనేక కంపెనీల ప్రతినిధులతో దావోస్లో సమావేశమయ్యారు. విమానాశ్రయ నిర్మాణం ప్రణాళికలపై చర్చించారు. దీంతో కొత్త ఎయిర్పోర్ట్ నిర్మాణం అంశం తెరపైకి వచ్చింది.ఈ కొత్త విమానాశ్రయాన్ని అమరావతికి అతి సమీపంలో నిర్మించడానికి ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో గన్నవరం విమానాశ్రయం ఉంది. ఇది విజయవాడ నుంచి 21.3 కిలోమీటర్ల దూరంలో ఉంది. విశాఖపట్నం వెళ్లే జాతీయ రహదారి పక్కనే ఎయిర్పోర్ట్ ఉంది. అయితే.. ఈ జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉంటోంది. ఇక్కడికి చేరుకోవడం కష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో.. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా కొత్త ఎయిర్పోర్ట్ను నిర్మించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది.కొత్త విమానాశ్రయాన్ని అమరావతికి సమీపంలో ప్లాన్ చేయడానికి చాలా కారణాలు ఉన్నాయి. ప్రస్తుతం అమరావతిలో మళ్లీ పనులు జరుగుతున్నాయి. ఇక్కడ భూములు సరిపడా అందుబాటులో ఉన్నాయి. ఎయిర్పోర్ట్ నిర్మిస్తే.. వివిధ కంపెనీలు తమ కార్యాలయాలను అమరావతిలో ఏర్పాటు చేస్తారని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు భూముల ధరలు కూడా భారీగా పెరిగే అవకాశం ఉందిఅమరావతి ప్రాంతంలో ఎయిర్పోర్ట్ను నిర్మిస్తే.. ఇక్కడ ఎలాంటి రద్దీ ఉండదు కాబట్టి వేగంగా పనులు జరిగే అవకాశం ఉంది. పక్కా ప్రణాళికతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మాణం చేపట్టవచ్చు. అలాగే రాజధానిలో విమానాశ్రయం ఉంటుంది. అమరావతికి వచ్చేవారు నేరుగా చేరుకోవచ్చు. అమరావతి అభివృద్ధి కూడా వేగంగా జరిగే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

భారీ స్టేడియం

తెలుగు రాష్ట్రాల్లో క్రికెట్ అభిమానులకు ఏపీ ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయం.. మంచి కిక్ ఇస్తోంది. సకల వసతులతో, అన్ని హంగులతో తీర్చిదిద్దాలని భావిస్తున్న రాజధాని అమరావతిలో దేశంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం నిర్మించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ? ఏసీఏ అధ్యక్షు?, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ప్రకటించారు. ఇప్పటికే.. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అనేక ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపిన ఆయన.. కూటమి ప్రభుత్వం అధికారం ముగిసి ఎన్నికలకు వెళ్లే లోపుగానే జాతీయ స్థాయిలో అతిపెద్ద క్రికెట్ స్టేడియం రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఇప్పుడు ఈ వార్త తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోని యువతకు ఆనందాన్ని కలిగిస్తోందిఏపీ రాజధాని అమరావతిని అంచనాలకు మించి రూపొందించాలని, అక్కడ అభివృద్ధి పనుల్ని పరుగులు పెట్టించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన నిర్మాణాలతో పాటు మిగతా వనరుల్ని ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా.. రెండు వందల ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీని నిర్మాంచాలని ప్రణాళికలు రచిస్తోంది. ఆ స్పోర్ట్స్ సిటీలోనే ఈ భారీ స్టేడియాన్ని నిర్మించాలని ఆలోచిస్తున్న ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్.. ఈ స్టేడియం కోసం 60 ఎకరాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందిస్తే.. విశాఖలోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియానికి దీటుగా తీర్చిదిద్దుతామని అంటున్నారు.దేశంలో ఇప్పటి వరకూ అతి పెద్ద క్రికెట్ స్టేడియం గుజరాత్ లోని అహ్మదాబాద్ లో ఉంది. దీని సిట్టింగ్ సామర్థ్యం 1.10 లక్షలు. కాగా.. ఈ స్టేడియం కంటే పెద్దగా, సిట్టింగ్ సామర్థ్యం 1.25 లక్షలతో అమరావతిలోని స్టేడియాన్ని తీర్చిదిద్దాలన ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవలే స్టేడియాన్ని పరిశీలించిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని (శివనాథ్).. స్టేడియంలో ప్రస్తుతానికి చేపట్టాల్సిన మౌలిక వసతుల కల్పనకు ఏసీఏ నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. అతిపెద్ద క్రికెట్ స్టేడియం నిర్మాణానికి బీసీసీఐ నుంచి సైతం ఆర్థిక సాయం కోరతామని తెలిపిన? ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ బోర్డు.. స్థానికంగా బోర్డు నుంచి కొంత మేర సమీకరిస్తామని తెలిపింది.అన్ని రకాల హంగులతో అమరావతిని నిర్మించాలని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. క్రీడలకు సైతం మంచి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. అమరావతిలో వేగం పుంజుకున్న పనులు.. కూటమి నేతల హయాంలోనే ఓ రూపుదిద్దుకుంటాయని ప్రకటించారు. అమరావతిలో 2029 జాతీయ క్రీడలు నిర్వహించడానికి బిడ్ వేయనున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోషియేషన్ ప్రకటించింది.

## వైసీపీలో ఏం జరుగుతోంది..

**నెల్లూరు :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో రాజీనామాల పరంపరకొనసాగుతోంది. కీలక నేతలు పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. ఈ విషయంలో పార్టీ అధిష్టానం సైలెంట్ ఉందన్న విమర్శలు వస్తున్నాయి. కష్టాల్లో ఉంటే పార్టీ తమను పట్టించుకోవడంలేదని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవం... 11 సీట్లకే పరిమితమవ్వడం వైసీపీని కోలుకోలేని దెబ్బతీసింది. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయిన గ్రాఫ్ ను చక్కదిద్దే పనులు వైసీపీ చేస్తుందా? అంటే లేదనే చెప్పాలి. ఇక తాజా పరిస్థితులు చూస్తుంటే మళ్లీ ఎన్నికల సమయానికి అసలు పార్టీలో ఎవరుంటారో? లేరో? అనే సందేహం కలుగుకుతుంది. ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీలో కీలక నేతలంతా సైలెంట్ అవ్వడం, ఒక్కొక్కరిగా పార్టీని వీడుతుండడంతో...పార్టీ పరిస్థితిపై అంతర్గత చర్చ మొదలైందని సమాచారం.వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు అత్యంత సన్నిహితుడు విజయసాయిరెడ్డి వైసీపీని వీడడం, రాజకీయాలకు గుడ్ బై చెప్పడం..ఆ పార్టీకి అతిపెద్ద దెబ్బ. ఆయన తర్వాత ఇంకెంత మంది పార్టీని వీడుతారో? అనే సందేహాలు మొదలయ్యాయి. వైసీపీలో ఒకప్పుడు విజయసాయి రెడ్డి నెంబర్ 2గా ఉండేవారు.పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శిగా, చాలా కీలకంగా వ్యవహరించారు.

## కూటమి నేతల అరాచకాలపై

# పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలి

మేయర్ మహమ్మద్ వసీం,వైసీపీ నేతలు



**అనంతపురం. జనవరి 27:** అనంతపురం జిల్లా అనంతపురంనగరంలో కూటమి 8 నెలల పాలనలో దాడులు,కబ్జాలు నిత్యకృత్యమయ్యాయని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో సోమవారం నగర మేయర్ మహమ్మద్ వసీం నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్ రెడ్డి,మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్,నగర విభాగం అధ్యక్షులు మన్సూర్ లతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ రాష్టంలో 8 నెలల కూటమి పాలనలో గతంలో ఎన్నడూ లేని రీతిలో దాడులు ,కక్షలు, కక్ష సాధింపు చర్యలు ఎక్కువ అయ్యాయన్నారు .5 ఏళ్ల వైసీపీ పాలనలో నాటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నేతృత్వంలో నగరంలో శాంతియుత పాలన ప్రశాంతత నెలకొని ఉండేదన్నారు.జిల్లా కేంద్రం కావడంతో ప్రశాంతంగా ఉండటంతో అనేక ప్రాంతాల నుండి అనేక వర్గాల ప్రజలు ఇక్కడికి వచ్చి స్థిరపడ్డారన్నారు.8నెలల కూటమి పాలనలో నగరానికి ఉన్న మంచి పేరు పోగొడుతున్నారని విమర్శించారు .నగర ప్రజలు మంచి చేస్తారని టీడీపీని గెలిపించారని,హామీలు అమలు చేయకుండా సెటిల్ మెంట్లు,కబ్జాలు, దౌ ర్జన్యాలు పెరిగాయని, నగరంలో ఎక్కడా చూసినా కూటమి నేతలునగరాన్ని భ్రష్టు పట్టించారనే చర్చ జరుగుతోందన్నారు. ఇన్ని దౌర్జన్యాలు, కబ్జాలు,సెటిల్ మెంట్లు జరుగుతున్నా పోలీసులు ఏమి చేస్తున్నారని,ఉన్నతాధికారులు ఉన్నా ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. నగరంలో నాసిర్ అనే వ్యక్తిపై టీడీపీ నాయకులు రాయల్ మధు దాడి చేసి దూషణలకు పాల్పడటం, కానిస్టేబుల్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ పై దాడి చేయడం,పోలీస్ స్టేషన్ లో న్యాయవాది మృతి చెందడం, యువకుడిపై ట్రాఫిక్ పోలీస్ చితకబాడటం,ఎమ్మెల్యే అనుచరులు దౌర్జన్యాలు,చికెన్ సెంటర్ నిర్వహకులతో వసూళ్లు,చౌక ధాన్యపు బియ్యం కొనుగోలు దారులను కమిషన్ లు అడగటం,బెల్టుషాపులు ఏర్పాటు చేయడం, ఎక్జిభిషన్ నిర్వాహకులను డబ్బులు డిమాండ్ చేయడం కాంట్రాక్టర్లు పనులు చేస్తే కమిషన్లు అడగటం ,ఇళ్ళు కట్టే వారితో వసూళ్లు నిత్యం ఏదో ఒక వీడియో సోషల్ మీడియా లో వైరల్, పతాక శీర్షికలలో కథనాలు వస్తున్నా ఉన్నతాధికారులు ఉదాసీనంగా ఉండటం సమంజసం కాదన్నారు. ప్రతిపక్ష పార్టీ నేతలుగా ప్రజల పక్షాన తాము వీటిపై ప్రశ్నిస్తామని,ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బాధ్యతగా వ్యవహరించి ఆగడాలు చేస్తున్న వారి అనుచరులను కట్టడి చేయాలని ఆయన సూచించారు. నగరాధ్యకులు చింతా సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమకు మేలు చేస్తారని కూటమిని గెలిపించారని మేలు చేయక పోగా ప్రతి రోజు ఒక దాడి,ఒక దౌర్జన్యం, ఒక భూ కబ్జా లకు పాల్పడుతున్నారని విమర్శించారు. నగరంలో ఉండాలంటే ఎమ్మెల్యే మనిషి అయినా అయ్యి ఉండాలి, టీడీపీ కార్యకర్తలు అయినా అయ్యి ఉండాలి, లేదా అణిగిమణిగి అయిన ఉండాలి అన్న రీతిలో టీడీపీ నేతలు వ్యవహరిస్తున్నారని, అధికారం శాశ్వతం కాదు అన్నది వారు గుర్తించాలన్నారసమావేశంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్, రహంతుల్లా, షరీఫ్, కుళ్లాయి స్వామి, కాకర్ల శీనా, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

# రాష్ట్ర కన్వీనర్ గా ఆర్. నారాయణ నాయక్

**అనంతపురం జనవరి 27:** రాష్ట్రంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ను బలోపేతం చేయడానికి, ఉద్యోగుల సమస్య లు పరిస్కారము కోసం, ఉద్యోగులకు ప్రభుత్వ పరంగా దక్కవలసిన హక్కుల సాధన కొరకు, ఉన్నత ఉద్యోగాలలోను, జిల్లా అధికారుల నియామకాలలో రిజర్వేషన్ వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించేందుకు ఒక బలమైన వేదిక అవసరం ఉంది. ఇలాంటి తరుణంలో రాష్ట్రంలో ఉన్న BC, SC, ST, మైనార్టీ ఉద్యోగుల ను ఒక తాటిమీదకు తీసుకొని వచ్చే కార్యక్రమంలో భాగంగానే రాష్ట్ర హడహాక్ కమీటీ ని RPS మరియు REF వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు గారు ప్రకటించడము జరిగింది. రాష్ట్ర కన్వీనర్ గా, ఆర్. నారాయణ నాయక్. కో కన్వీనర్ లుగా :– M. చిట్టయ్య, వైజాగ్, T. హరి కృష్ణ, విజయవాడ, D. అంజి నేయులు, కడప, M. లక్ష్మణ్, కర్నూల్, డా. G. సతీష్ కుమార్, అనంతపురం, శ్రీరాములు, అనంతపురం,పామాన్న యాదవ్, నంద్యాల, రాజశేఖర్, మఠ్రి స్వామి, అనంతపురం, చింతన్న, SKU లను సమావేశం లో ఏక గ్రీవంగా నియమించడము జరిగిందని రిజర్వేషన్ పోరాట సమితి గౌరవాధ్యక్షులు పోతుల నాగరాజు తెలిపారు. ఈ సమావేశంలో రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ముఖ్య నేతలు, రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ముఖ్య నేతలు పాల్గొన్నారు. భవిష్యత్తు ప్రణాళిక కోసం, ప్రతి జిల్లా లో రిజర్వేషన్ ఉద్యోగుల కమీటీ ల ఏర్పాటు కోసం వీరు కృషి చేయడం జరుగుతుంది. ఎన్ని కయిన కమీటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.



# అర్జీల పరిష్కారం కోసం వేగం పెంచండి







– : ఈనెల 31వ తేదీన నిర్వహించే అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ ను విజయవంతం చేయాలి

– : గణతంత్ర దినోత్సవ వేడుకలు బాగా నిర్వహించడం పట్ల జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, అధికారుల బృందానికి ప్రసంశలు, అభినందనలు

– : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

**అనంతపురం, జనవరి 27 :** అనంతపురం జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వచ్చే అర్జీలో పరిష్కారానికి వేగం పెంచి ప్రజలకు మంచి చేయాలని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అధికారులకు ఆదేశించారులిఅనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అర్జీలను స్వీకరించారు.

– జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, శిరీష, మల్లికార్జున, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించి, వారి సమస్యలు సావధానంగా వినడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజల నుంచి 520 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.

– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మధ్యాహ్నం రెండు గంటలలోపు పూర్తిచేసేలా చూడాలన్నారు. కలెక్టరేట్లో పిటిషన్లను క్లుప్తంగా రాయాలని, ఈ ప్రక్రియను మరింత సులభతరం చేయాలని, వేగంగా పిటిషన్లు రాసి ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన సమస్యలను ఎలాంటి ఆలస్యం కాకుండా ఎప్పటికప్పుడు నాణ్యత కలిగిన పరిష్కారం చేయాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం మరింత వేగవంతం అవ్వాలన్నారు.

– అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు బాగా నిర్వహించారన్నారు. మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, మున్సిపల్ కార్పొరేషన్, ఏడిసిసి బ్యాంక్ శకటాలు బాగా తయారు చేసి బహుమతులు గెలుచుకున్నాయని, శకటాలు, స్టాల్స్ ఏర్పాటు బాగున్నాయని, ఇందుకు బాగా పనిచేసిన జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, అయా శాఖల అధికారుల బృందాన్ని జిల్లా కలెక్టర్ ప్రశంసించి, అభినందించారు. స్టాల్స్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, వారికి సర్టిఫికెట్ ఇచ్చామని, పోలీసులు కూడా స్టాల్ ఏర్పాటు చేసి సైబర్ నేరాల గురించి వివరించారని, అన్ని శాఖల అధికారులు స్టాల్స్ చక్కగా ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. ఈ వేడుకల్లో కొన్ని లోపదోశాలు కనిపించాయని, భవిష్యత్తులో ఎలాంటి కార్యక్రమాన్ని అయినా నిర్వహించే సామర్థ్యం అధికారులకు ఉండాలన్నారు, టీం మేనేజ్మెంట్ నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో బాగా పని చేస్తున్న క్షేత్రస్థాయి స్థాయిలో ఉన్న అధికారులను కూడా అభినందిస్తామన్నారు.

**31వ తేదీన అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ :**

– ఈనెల 31వ తేదీన అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ ను నిర్వహించడం జరుగుతోందని, హార్టికల్చర్ డిడి, ఏపీఎమ్ఐపి పిడిలు అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ నిర్వహణ కోసం కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కాంక్లేవ్ కు సంబంధించిన బ్రోచర్స్ తయారు చేయాలన్నారు. హార్టికల్చర్ కాంక్లేవ్ లో ఉత్పత్తిదారులు, కొనుగోలుదారులు, ఎగుమతి దారులు, ప్రొగ్రెసివ్ ఫార్మర్స్, ఎఫ్పిఓలు, యూనివర్సిటీల నుంచి శాస్త్రవేత్తలు, అనుబంధ విభాగాల నిష్ణాతులు, తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి అగ్రికల్చర్ అండ్ కోపరేటివ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని, ఉద్యాన శాఖ డైరెక్టర్ పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కార్పొరేట్ స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

– ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ ఆర్.రామచంద్ర రెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డ్వామా పిడి సలీమ్ భాష, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, ఏపీఎస్పీడిసిల్ ఎస్ఈ సంపత్ కుమార్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిపిఓ నాగరాజునాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, డిటిసి వీర్రాజు, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, సర్వే ఏడి రూప్ల నాయక్, ఎల్డిఎం నర్సింగరావు, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, డీఈవో ప్రసాద్ బాబు, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు యుగేశ్వరి దేవి, వసంతలత, రియాజుద్దీన్, తదితరులు వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో వైసిపి కి
## బిగ్ షాక్ బిజెపిలో చేరిన కృష్ణాపురం జమీర్





**ధర్మవరం జనవరి 27:** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణం 10వ వార్డు కు చెందిన వైసిపీ నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్, తనయుడు శాహిన్షా,వారి అనుచరులు కలసి బిజెపి పార్టీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జి యం శేఖర్,హరీష్ బాబు ,ఆధ్వర్యంలో బిజెపి లోకి పలువురు సోమవారం బిజెపి నాయకులు పార్టీ కండవేసి సాధారణంగా ఆహ్వానించడం జరిగింది.జిల్లా బిజెపి నాయకులు.. జి.ఎం.శేఖర్,స్థానిక బిజెపి నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ధర్మవరం బిజెపి మంత్రి కార్యాలయం ఇంచార్జి కగ్గోలు హరీష్ బాబూ మాట్లాడుతూ దేశానికి రక్షణ బిజెపి పార్టీ ఒక్కటేనని నూతనము గా ఈ పార్టీ లో చేరుతున్న ధర్మవరం 11 వార్డు వై సీపీ కి గుడ్ బై చెప్పి బిజెపి లో చేరడం పట్ల కృష్ణా పురం జమీర్ ను అభినందించారు.

## భద్రాచలంలో భద్రాది
## సీతారాములను దర్శించుకున్న బైరెడ్డి, దారపనేని



**కనిగిరి జనవరి 27 :** కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి సోమవారం భద్రాచలంలోని ఆ భద్రాది సీతారాములను దర్శించుకున్నారు. పుణ్య దంపతులైన ఆ సీతారాముల దర్శనంతో కుటుంబంలో ఇంటిల్లపాది సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వెలుగోందుతారని ,అందరి బంధువు భద్రాచల రామయ్య, ఆదుకునే ప్రభువు, అయోధ్య రామయ్య, అందరికీ చేయూతనిచ్చే సీతారామయ్య, కోర్కెలు తీర్చే కోదండరామయ్య అని భక్తులు అపారమైన నమ్మకంతో భద్రాచలంలోని సీతారాముల వారిని దర్శించుకుంటారని, దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి పేర్కొన్నారు. యడవల్లి వెంకటరెడ్డి, జాజం హరికృష్ణ సీతారాములను దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## హెల్మెట్ ధరించి
## ప్రమాదాలకు దూరంగా ఉండండి

జాతీయ రోడ్డు భద్రతా నెల – 2025 సందర్భంగా అనంతపురంలో వాకథాన్

– : జిల్లా ఎస్పీ పి.జగదీష్





**అనంతపురం, జనవరి 27 :** అనంతపురం జిల్లాలో అందరూ హెల్మెట్ ధరించాలని ప్రమాదాలకు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకారం అందించాలని రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ అనేక చర్యలు తీసుకున్నదని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు

– జాతీయ రోడ్డు భద్రతా నెల–2025ను ఈనెల 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15 వరకు జరుపుకుంటున్న సందర్భంగా సోమవారం వాకథాన్ కార్యక్రమాన్ని అనంతపురం నగరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వీర్రాజు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా వాకథాన్ నగరంలోని కేఎస్ఆర్ కాలేజ్ నుంచి ప్రారంభమై టవర్ క్లాక్ వరకు కొనసాగింది. టవర్ క్లాక్ వద్ద చేరుకున్న తర్వాత, వాకథాన్ లో పాల్గొన్నవారు మానవ హారం ఏర్పాటు చేసి, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మరియు జేఎన్టీయూ ప్రిన్సిపాల్ సమక్షంలో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు మరియు టూ–వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ ధారణ ఎంతో ముఖ్యమన్నారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ రోడ్డు భద్రతా అవసరంపై ప్రాముఖ్యతను చెబుతూ ప్రసంగించారు. జాతీయ రోడ్డు భద్రతా నెల–2025ను ఈనెల 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15 వరకు జరుపుకుంటున్నామని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. డిటిసి వీర్రాజు మాట్లాడుతూ ఈ వాకథాన్ రోడ్డు భద్రతపై అవగాహన కలిగించడం మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తు చేసిందన్నారు. కేఎస్ఆర్ కాలేజ్ ఎన్సీసీ కేడెట్లు, జేఎన్టీయూ కాలేజ్ ఎన్ఎస్ఎస్ కేడెట్లు, పోలీస్ శాఖ అధికారులు, డ్రైవింగ్ స్కూల్ విద్యార్థులు మరియు శిక్షకులు, ఆర్డీటీ మరియు కార్డ్ అనే స్వచ్ఛంద సంస్థలు, ఆటోమొబైల్ డీలర్లు, రవాణా శాఖ అధికారులు వాకథాన్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓలు బి. సురేష్ నాయుడు, ఎస్. రమేష్ మరియు ఈ క్రింది మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు (ఎంవీఐలు) డి. శ్రీనివాసులు, వై.సునీత, డి.మనోహర్ రెడ్డి, జె.శ్రీనివాసులు, సి.రఘునాథ్, సి.లహరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ చారిత్రాత్మక విజయం






**స్కూల్ గేమ్స్ అండర్ 14 జాతీయ సెపక్ తక్రా బాలికల చాంపియన్**

**విజయవాడ జనవరి 27:** 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్,ఎన్టీఆర్ స్కూల్ గేమ్స్ సంయుక్తంగా విజయవాడలోని స్థానిక పటమట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలురు) నందు ఈ నెల 24 నుండి జరుగుతున్న ఈ టోర్నమెంట్ లోబాలికల విభాగంలో ఆంధ్రప్రదేశ్,బాలురు విభాగంలో మణిపూర్ జట్లు విజేతగా నిలిచాయి.సోమవారం జరిగిన బాలికల ఫైనల్ పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్టు మణిపూర్ నీ 15-13,17-15 పాయింట్స్ తేడాతో గెలిచి చాంపియన్ గా నిలిచింది.టోర్నమెంట్ ఆసాంతం ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టు తనదైన అటాకింగ్, డిఫెన్స్ గేమ్ తో ప్రత్యర్థి జట్లుపై పూర్తి ఆధిక్యం కనబరుస్తూనే ఉంది.ఫైనల్ లో కూడా అదే ఆటతో ప్రత్యర్థినీ ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా రెండు సెట్లు పూర్తి ఆధిక్యం కనబరిచి మ్యాచ్ ను సొంతం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ జట్టులో కావ్య అద్భుత ఆటతీరుతో జట్టు చాంపియన్ గా అవతరించడానికి ముఖ్య భూమిక కనబరిచింది.మూడవ స్థానం బీహార్ కి దక్కింది. బాలురు విభాగంలో జరిగిన ఫైనల్ లో మణిపూర్ జట్టు బీహార్ ని 15-2,15-5 పాయింట్స్ తో గెలిచి చాంపియన్ గా నిలిచింది.మణిపూర్ జట్టులో బోరిస్ అటాకింగ్,డిఫెన్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచారు. మూడవ స్థానం ఢిల్లీ చేజిక్కించుకుంది. అంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమంలో విజయవాడ తూర్పునియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ఆటలలో క్రీడాస్ఫూర్తి ముఖ్యం అని, గెలిచిన జట్లుకు శుభాకాంక్షలు తెలియచేశారు,ఈ జాతీయ టోర్నమెంట్ కు విజయవాడ విచ్చేసిన వివిధ రాష్ట్రాల జట్లుకు ధన్యవాదాలు తెలియచేస్తూ,ఓవరాల్ చాంపియన్ గా నిలిచిన మణిపూర్ జట్టుకు శుభాకాంక్షలు తెలియచేశారు,రన్నరప్ సాధించిన మణిపూర్ బాలికల టీంకు 10వేలు రూపాయిలు నగదు బహుమతి అందిస్తున్నట్లు తెలియచేశారు. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మాజీ శాసనసభ్యులు యలమంచిలి రవి విజేత బాలికల ఆంధ్రప్రదేశ్ జట్టుకు 15వేలు రూపాయిలు నగదు బహుమతి ప్రకటించారు.ఈ పోటీలను రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి భానుమూర్తి రాజు,సహాయ కార్యదర్శి రాధాకృష్ణ,రాజు,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పరిశీలకులు గౌతమ్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జి.ఎస్తేర్ రాణి, పోటీల కార్యనిర్వహణ కార్యదర్శి రమేష్, స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు,కృష్ణాజిల్లా %ఖ%19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి రవికాంత తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి నియోజకవర్గంలో శరవేగంతో మంత్రి
## డోలా స్వామితో కలిసి అభివృద్ధిని ఆరంభించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





27
కనిగిరి నియోజకవర్గంలో సోమవారం నియోజకవర్గం లోని పీసీ పల్లి మండలం, కనిగిరి మండలాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి ఆహ్వానం మేరకు విచ్చేసిన మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి అభివృద్ధిని శరవేగంతో శంకుస్థాపన చేశారు. ముందుగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, టిడిపి నాయకులు, కార్యకర్తలు పూర్ణకుంభంతో మంత్రివర్యులు డోల బాల వీరాంజనేయ స్వామికి ఘనంగా స్వాగతం పలికారు. పీసీ పల్లి మండలం లో ఎం జి ఎన్ఆర్ జి నిధులతో 80 లక్షలతో సిసి రోడ్లను, అనంతరం ఆర్ అండ్ బి రోడ్డు నుండి స్కూల్ వరకు 35 లక్షలతో సిసి రోడ్లను, మండలంలోని కమ్మవారి పల్లి గ్రామంలో 25 లక్షలతో అంతర్గత రోడ్లను మంత్రి తోలాబాల వీరాంజనేయ స్వామి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తో కలిసి ప్రారంభించారు. కనిగిరి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే ఉగ్ర, మంత్రి బాల వీరాంజనేయ స్వామి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంలో ఏడు నెలల్లో 23 కోట్లతో రోడ్ల నిర్మాణం జరిగిందని, అభివృద్ధి కోసం ప్రతి నిత్యం కష్టపడే వ్యక్తి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అని, ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ దావోస్ పర్యటనతో ఎన్నో పరిశ్రమలు వస్తాయని, ప్రతి కుటుంబం సాధికారత సాధించాలి అనేది సీఎం చంద్రబాబు ఏకైక లక్ష్యం అని మంత్రి బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు రెండేళ్లు పూర్తి అయిందని రాక్షస పాలన నుంచి విముక్తి కలిగించడానికి యువగళం పాదయాత్ర చేపట్టి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత నారా లోకేష్ కూ దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. కంచర్ల వారి పల్లె హై స్కూల్లో విద్యార్థులతో కలిసి మంత్రి డోలా, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మండల టిడిపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, పామూరు టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, టిడిపి నాయకులు రాచమల్ల శ్రీనివాసులు రెడ్డి, షేక్ షరీఫ్, సానికొమ్ము విజయభాస్కర్ రెడ్డి, జానీ పామూరు మండల టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు, కనిగిరి నియోజకవర్గం లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అహుడ
## అభివృద్ధికి సంపూర్ణ సహకారం..

**అహుడ చైర్మన్ టి సి వరుణ్ కిమంత్రి నారాయణ హామీ**

**వివిధ ప్రణాళికలపై సుదీర్ఘ చర్చ..**



**అనంతపురం జనవరి 27:** అనంతపురము హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ కు తన సంపూర్ణ సహకారం అందిస్తానని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ అన్నారు. సోమవారము మంగళగిరిలో అహుడ చైర్మన్ టీ.సీ.వరుణ్ గారు మంత్రి నారాయణ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అహుడ అభివృద్ధికి సహకారం అందించాలని.. వేగవంతమైన అభివృద్ధికి అవకాశం ఉన్న వివిధ ప్రణాళికలను చైర్మన్ టీ.సీ.వరుణ్ మంత్రి నారాయణ కి వివరించారు. ఇద్దరి మధ్య వివిధ అంశాల గురించి సుదీర్ఘ చర్చ సాగింది. అహుడ అభివృద్ధి విషయంలో మంత్రి నారాయణ గారు సానుకూలంగా స్పందించడం శుభపరిణామం అని చైర్మన్ టీ.సీ.వరుణ్ అన్నారు

## నారా లోకేష్ పాదయాత్ర యువతకు స్ఫూర్తి

**సందర్భంగా సంబరాలు**

**యువగళ పాదయాత్రే టీడీపీని అధికారంలోకి తెచ్చింది**

**రెడ్ బుక్ లో పేరున్న వారిని వదిలేది లేదు..ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



**అనంతపురం జనవరి 27:** నారా లోకేష్ యువగలం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల ముఖచిత్రాన్ని మార్చేసిందని రాజకీయాల్లో రావాలన్న యువతకు స్ఫూర్తి నింపిందని అనంతపురం శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్ అన్నారు వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి అరాచకాలకు వ్యతిరేకంగా ప్రారంభించిన యువగళం పాదయాత్ర... రాష్ట్ర రాజకీయాల్ని మార్చేసిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. యువగళం పాదయాత్రకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున సంబరాలు జరిగాయి. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి లతో కలిసి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు భారీ స్థాయిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అరాచక పాలనను అంతమొందించేందుకు నారా లోకేష్ యువగళం ద్వారా ముందుకొచ్చారన్నారు. ఆ రోజు పాదయాత్రకు అనేక ఇబ్బందులు కలిగించారని గుర్తు చేశారు. కనీసం మాట్లాడేందుకు స్టేజ్ లు కూడా ఏర్పాటు చేయనివ్వలేదని ఎక్కడికి అక్కడ పోలీసుల ద్వారా అడ్డంకులు సృష్టించారని దగ్గుపాటి విమర్శలు చేశారు. అప్పట్లో వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి క్లీన్ స్వీప్ చేయడంతో అప్పటివరకు నిరుత్సాహంలో ఉన్న టిడిపి క్యాడర్ కు ధైర్యం వచ్చిందన్నారు. అప్పటి నుంచి రెట్టింపు ఉత్సాహంతో టీడీపీ క్యాడర్ మొత్తం పని చేసిందన్నారు. యువగళం పాదయాత్ర ద్వారానే టిడిపి అధికారంలోకి వచ్చిందన్నారు. కూటమికి 164 సీట్లు వచ్చాయంటే.. అది నారా లోకేష్ వలనే అని ఎమ్మెల్యే దగ్గుపాటి వ్యాఖ్యానించారు. మా లాంటి యువకులకు అవకాశం ఇచ్చి.. గెలిపించింది కూడా నారా లోకేషేనన్నారు. ఆయన అప్పట్లో రాసిన రెడ్ బుక్ లో పేరున్న ప్రతి ఒక్కర్నీ చట్ట ప్రకారం శిక్షిస్తున్నారని.. జైలుకు కూడా పంపుతున్నారన్నారు. నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తోందని.. యువగళం పాదయాత్ర అనేక సమస్యలకు పరిష్కారం చూపిందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, మాజీ మేయర్ స్వరూప, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోణంకి గంగారామ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, నగర టిడిపి అధ్యక్షుడు ముక్తియార్, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, మహిళా నాయకురాలు వడ్డే భవాని, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, జె.ఎమ్ భాష, తెలుగు రాష్ట్ర నాయకుడు చీరాల నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టెం బాలకృష్ణ, శ్రీధర్ రాయల్, గోపాల్ గౌడ్, కృష్ణమోహన్ నాయుడు, వడ్డే వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, ఓబులేసు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు

## శ్రద్ధతో సకాలంలో
## సమస్యలు లకు పరిష్కారం చూపాలి

**పిజిఆర్ఎస్ కు 196 అర్జీలు**

**ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాచారం అందజేయాలి**

**జిల్లా శాఖ అధికారులు బాధ్యతగా పనిచేయాలి**

**కలెక్టర్ టీఎస్ చేతన్.**





**పుట్టపర్తి, జనవరి 27:** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచివివిధ సమస్యల పరిష్కారంకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) ద్వారా అందిన అర్జీలకు అర్థవంతమైన పరిష్కారం చూపుతూ అర్జీదారుని సంతృప్త స్థాయి పెంచేదిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం పుట్టపర్తి కలెక్టరేట్ లోని PGRS సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆధ్వర్యంలోప్రజా సమస్యల పరిష్కార వేదిక "మీకోసం " నిర్వహించి వివిధప్రాంతాల ప్రజల నుండి అర్జీలు కలెక్టర్ 196వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారధి, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవో సువర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని జిల్లా నలుమూలల నుండి ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి జిల్లా కేంద్రానికి వస్తుంటారని, వారి పట్ల తగినంత శ్రద్ధ చూపి వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ లో అందిన అర్జీల పరిష్కారతీరును సిఎంఓ కార్యాలయ స్థాయినుంచి జిల్లాస్థాయి వరకు పరిశీలించడం జరుగుతుందన్నారు. అధికారులు అర్జీల పరిష్కారంలో ఎటువంటి లోపం లేకుండా క్షేత్రస్థాయిలో విచారించి నాణ్యమైన రీతిలో పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతులకు సరైన , నాణ్యమైన సమాధానాలు రాయాలని, సమాధానం పంపే ముందు అర్జీదారుతో మాట్లాడాలని, అర్జీదారు సంతృప్తి చెందినట్లు సమాధానం ఉండాలని తెలిపారు. పని జరిగిన తర్వాతనే అర్జీ ను డిస్పోజ్ చేయాలనీ, తప్పుడు ఎండార్స్మెంట్ వేసినా, తప్పుడు ఫోన్ నెంబర్లను ఇచ్చినా , సంబంధం లేని సమాధానాలు ఇచ్చినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. %జవీ% ఇచ్చిన హామీలు మీ మీ శాఖల పరిధిలో త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని శాఖల హెచ్ ఓ డి లు బాధ్యతగా పనిచేసే జిల్లా అభివృద్ధి పథంలో పయనించడానికి మీరు కృషి చేయాలని ఆదేశించారు. మీ మీ శాఖలపై మంచి పట్టు కలిగి ఉండాలని ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయుచున్నాయని వాటిని అర్హులైన లబ్ధిదారులకు అందజేయవలసిన బాధ్యత మీ పైన ఉన్నదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, పట్టు పరిశ్రమ శాఖ JD పద్మావతి,APMIP PD సుదర్శన్, సిపిఓ విజయ్ కుమార్, హౌసింగ్ PD వెంకటరమణారెడ్డి, ల్యాండ్ సర్వే AD విజయశాంతి భాయ్ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, DCHO తిపేంద్ర నాయక్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి ఈ మల్లికార్జునయ్య, జిల్లా క్రీడల శాఖ అధికారి ఉదయ్ కుమార్, జెడ్ ఎమ్ సహాని సోని, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ, ఫిరోజ్ బేగం ICDS PD, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి కిరణ్, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద ఎస్ సి పి ఆర్ మురళి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్ అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి జిల్లా బిజెపి పార్టీ
## అధ్యక్షులు జి.ఎం శేఖర్ స్వామికి సత్కారం!

**ధర్మవరం జనవరి 27:** శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షునిగా 2.వ సారి ఎన్నికైన తర్వాత మొదటిసారిగా ధర్మవరం పట్టణానికి విచ్చేసిన సందర్భంగా ధర్మవరం పట్టణానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు శ్రీ సత్య సాయి జిల్లా రాధా - రంగా మిత్రమండలి జిల్లా అధ్యక్షులు మిరియాల అంజి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షకుడు జి ఎం శేఖర్ స్వామి ని శాలవాతో పూల బొకే తో ఘనంగా సన్మానించిన ధర్మవరం పట్టణ బిజెపి నాయకులు మిరియాల అంజి.



## ఎలక్ట్రీషియన్స్ డే
## సందర్బంగా అనాధ ఆశ్రమం లో అన్నదానం!

**ధర్మవరం జనవరి 27:** గొట్లూరు అనాధ ఆశ్రమం లో ఎలక్ట్రీషియన్ డే సందర్భంగా సోమవారం వృద్దులకు అన్నదానం చేసిన గొట్లూరు ప్రయివేట్ విద్యుత్ కార్మికులు పలువురు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్.రాముడు, కొండప్ప, రవి,రాజా, పెద్దన్న, యల్లప్ప, నాగరాజు ,రామాంజి, మస్తాన్, పోతలయ్య బాలయ్య, ,తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నిర్వాహకులు ఎస్.రాముడు మాట్లాడుతూ ప్రతీ ఏటా తాము తమ యూనియన్ తరుపున ఎలక్ట్రీషియన్ డే సందర్భంగా అన్నదానం చేయడం జరుగుతోందని అన్నారు.



# కొబ్బరి నూనె ఆరోగ్య ప్రయోజనాలు..



ఆయుర్వేదంలో కొబ్బరినీళ్లను అమృతంతో పోలుస్తారు. కొబ్బరి నీళ్లే కాదు..కొబ్బరి నూనె కూడా అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉంటుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు..బ్బరి నూనెలో చాలా పోషకాలు ఉన్నాయి. ఇది కేవలం జుట్టు ఆరోగ్యానికి మాత్రమే కాకుండా శరీర ఆరోగ్యం, చర్మానికి కూడా మేలు చేస్తుంది. ఉదయాన్నే పరగడుపున కొబ్బరి నూనెను తాగితే అనేక రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడంలో దివ్యౌషధంలా పనిచేస్తుందని అంటున్నారు. కొబ్బరి నూనెలో మంచి కొవ్వులు ఉంటాయి. ఇది శరీరానికి చాలా ముఖ్యమైనది. కొబ్బరి నూనెను ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇందులో మంచి కొవ్వు శరీరంలో నెమ్మదిగా జీర్ణమవుతుంది. పిసిఓఎస్ లేదా పిసిఒడి సమస్య ఉన్నప్పటికీ వర్జిన్ కొబ్బరి నూనెను ఖాళీ కడుపుతో తీసుకుంటే మంచిది అంటున్నారు నిపుణులు.. ఇది పరిస్థితిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పిసిఒడి సమస్య ఉంటే, వారు ఇన్సులిన్ రెసిస్టెన్స్ సమస్యను ఎదుర్కోవలసి ఉంటుంది. పచ్చి కొబ్బరి నూనెను సేవించినప్పుడు, ఇది జీర్ణక్రియను నెమ్మదిస్తుంది. కొవ్వు నిల్వ కారణంగా శరీరంలో చక్కెర స్పైక్‌లను తగ్గిస్తుంది. ఇది ఇన్సులిన్ నిరోధకత, విచ్ఛిన్నతను తగ్గించడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో కొబ్బరి నూనె తీసుకోవటం వల్ల థైరాయిడ్ సమస్యను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కొబ్బరి నూనెలోని కొవ్వు ఆమ్లాలు ప్రత్యేక లక్షణాలు కలిగి ఉంటాయి. దీనివల్ల జీర్ణక్రియ సమస్య ఉండదు. ఇవి త్వరగా శక్తిగా మారతాయి. శరీరంలోని కొవ్వును తగ్గించడంలో కూడా కొబ్బరి నూనె సహాయపడుతుంది. హేమోరాయిడ్స్ నొప్పితో బాధపడుతుంటే, వర్జిన్ కొబ్బరి నూనెను ఖాళీ కడుపుతో తాగడం వల్ల ఖచ్చితంగా తగినంత ఉపశమనం లభిస్తుంది. పచ్చి కొబ్బరి నూనెను ఖాళీ కడుపుతో క్రమం తప్పకుండా తీసుకుంటే, నొప్పి 3-4 రోజుల్లో తగ్గుతుంది. పచ్చి కొబ్బరి నూనెను ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల పునరావృతమయ్యే కాలానుగుణ వ్యాధులను నివారించవచ్చు. కొబ్బరి నూనెని ఉదయాన్నే తీసుకుంటే ప్రశాంతంగా ఉంటారు. ఇది ఆందోళన, టెన్షన్‌ని తగ్గిస్తుంది. ఇందులో ఎన్నో నాడీ సంబంధిత ప్రయోజనాలున్నాయి. కొబ్బరి నూనెలో ఉండే కొవ్వు ఆమ్లాలు మీ మానసిక స్థితిని మారుస్తాయి. దీనివల్ల ప్రశాంతత కలుగుతుంది.

# రొమ్ము క్యాన్సర్ లక్షణాలు..

రొమ్ము క్యాన్సర్‌తో ఏటా లక్షల మంది మహిళలు ప్రాణాలు కోల్పోతున్నారు. మహిళలు క్యాన్సర్ ప్రారంభ లక్షణాలను అర్థం చేసుకోలేరు.. దీని కారణంగా సరైన సమయంలో చికిత్స అందదు.. రొమ్ము క్యాన్సర్ ప్రారంభ లక్షణాలు ఎలా ఉంటాయి.. ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి.. వైద్య నిపుణులు ఏం చెబుతున్నారు..? మహిళల్లో ఎక్కువగా వచ్చే క్యాన్సర్లలో బ్రెస్ట్ క్యాన్సర్ ఒకటి.. దీంతో ఏటా లక్షల మంది మహిళలు ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే.. రొమ్ము క్యాన్సర్ ప్రారంభ లక్షణాలను గుర్తించడం ద్వారా, మహిళలు ఈ ప్రమాదకరమైన వ్యాధిని నివారించవచ్చు. చాలా సార్లు మహిళలు ప్రాథమిక లక్షణాలను అర్థం చేసుకోలేరు.. అటువంటి పరిస్థితిలో ప్రమాదకర క్యాన్సర్‌కు సరైన సమయంలో చికిత్స జరగదు. దీంతో ప్రాణాలు కోల్పోతున్నారు.. అయితే.. మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ అనేది తరచూ వింటుంటాం.. కానీ ఇది పురుషులకు కూడా రావొచ్చంటూ వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌ను సకాలంలో గుర్తించడం.. సరైన చికిత్స అందించడం ద్వారా ఈ మహమ్మారి నుంచి బయటపడొచ్చు.. బ్రెస్ట్ కాన్సర్ గురించి నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోండి. క్యాన్సర్ లక్షణాలు, చికిత్స, కారణాలను అర్థం చేసుకుంటే.. మన ఆరోగ్యంపై మరింత నియంత్రణను కలిగి ఉండవచ్చని ఆరోగ్య నిపుణులు వివరిస్తున్నారు. రొమ్ము క్యాన్సర్ ప్రారంభ లక్షణాలను పరిశీలిస్తే.. రొమ్ము లేదా చంకలో ఒక గడ్డ లాంటి పరిస్థితిని అనుభవించవచ్చు.. ఇది సాధారణంగా నొప్పిని కలిగించదు.. అయితే, అన్ని గడ్డలూ క్యాన్సర్ కాదు.. కానీ వాటి పరిశోధన అవసరం. బ్రెస్ట్ సైజులో గానీ, షేప్ లో గానీ ఏదైనా మార్పు కనిపిస్తే అది ఏదో సమస్యకు సంకేతంగా ఉంటుందని అంటున్నారు. ఇది కాకుండా, చర్మం ఎర్రగా మారడం, మసకబారడం లేదా నారింజ తొక్కలా కనిపించడం వంటివి రొమ్ము క్యాన్సర్ ప్రారంభ లక్షణాలు. క్యాన్సర్ చికిత్స గురించి వైద్య నిపుణులు మాట్లాడుతూ.. క్యాన్సర్ కు అనేక విధాలుగా చికిత్స చేయవచ్చని చెప్పారు. ఇందులో మొదటిది శస్త్ర చికిత్స. శస్త్రచికిత్స సహాయంతో కణితి తొలగిస్తారు. ఇది కాకుండా రేడియేషన్ థెరపీ ఉంది. దీని కింద, క్యాన్సర్ కణాలను నాశనం చేయడానికి రేడియేషన్ ఉపయోగిస్తారు. దీనితో పాటు, చికిత్స కోసం కీమోథెరపీని కూడా ఉపయోగించవచ్చు. ఇది మందుల ద్వారా క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది లేదా వాటి పెరుగుదలను ఆపుతుంది. అదే సమయంలో, హార్మోన్ థెరపీతో కూడా చికిత్స చేయవచ్చు. దీని కింద, హార్మోన్ ఈస్ట్రోజెన్ లేదా ప్రొజెస్టెరాన్ ప్రభావం తగ్గుతుంది.. తద్వారా క్యాన్సర్ పెరుగుదలను నియంత్రిస్తుంది. 50 ఏళ్లు పైబడిన మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని వైద్య నిపుణులు వివరిస్తున్నారు. కుటుంబంలో ఎవరికైనా బ్రెస్ట్ క్యాన్సర్ ఉంటే, మరొకరికి వచ్చే అవకాశాలు పెరుగుతాయి. దీని వెనుక ఒక్కోసారి హార్మోన్ల కారణాలు కూడా ఉంటాయని అంటున్నారు. ఇందులో బహిష్టు త్వరగా రావడం, ఈస్ట్రోజెన్ అనే హార్మోన్ ఎక్కువసేపు ఉండటం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది.



# అలసటకు ఉపశమనం ఖర్జూరం



మీరు బరువు తక్కువగా ఉన్నట్లయితే, రాత్రి పడుకునేటప్పుడు నెయ్యితో ఖర్జూరం తినండి. తద్వారా బరువు పెరగడం ప్రారంభమవుతుంది. మీ జీర్ణవ్యవస్థ బాగుంటే, మీరు బరువు పెరగాలనుకుంటే రోజూ 4 ఖర్జూరాలు తినండి. రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి పిల్లలలో బరువు పెరగడానికి, ఇనుము లోపాన్ని పెంచడంలో ఇది సహాయపడుతుంది. మారిన జీవనశైలి, ఆహారపుటలవాట్ల వల్ల నేడు చాలా మంది రకరకాల వ్యాధుల బారిన పడుతున్నారు. కాబట్టి పోషకమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినండి. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మనం ప్రతిరోజూ చాలా పండ్లు, కూరగాయలను తీసుకోవాలి. అలాగే డ్రై ఫ్రూట్స్ కూడా తినాలి. డ్రై ఫ్రూట్స్‌లో ఖర్జూరానికి ప్రత్యేక స్థానం ఉంది. ఖర్జూరాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? ఖర్జూరాలను రోజులో ఏ సమయంలోనైనా తినవచ్చు. అయితే చాలా మంది వాటిని బ్రేక్‌ఫాస్ట్ సమయంలో తినడానికి ఇష్టపడతారు. రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయం తినడం వల్ల రోజంతా ఆరోగ్యానికి, శక్తికి సరిపడా పీచు లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు.. ఇందులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఖర్జూరం ఇతర డ్రై ఫ్రూట్స్ లాగా వేడి చేస్తుందని భావిస్తే పొరపాటే, ఎందుకంటే.. దాని ప్రభావం చల్లదనాన్ని కలిగిస్తుంది. ఇది తినడానికి తియ్యగా ఉంటుంది. ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి, ఇది జీర్ణం కావడానికి సమయం పడుతుంది. తద్వారా ఎక్కువసేపు నిండుగా ఉన్న అనుభూతిని ఇస్తుంది. ఇది వాత-పిత్తాన్ని నియంత్రిస్తుంది. మీలో శక్తిని నింపుతుంది.ఖర్జూరం తినడం వల్ల బలహీనత తొలగిపోయి అలసట నుండి ఉపశమనం లభిస్తుంది. మీ మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది మీ చర్మం, జుట్టు ఆరోగ్యానికి కూడా మంచిది. ఇది రక్తహీనత నుండి మిమ్మల్ని ఉపశమనం చేస్తుంది. రక్త లోపాన్ని తొలగిస్తుంది. దీని వినియోగం వల్ల పైల్స్ సమస్య ఉండదు. మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. ఇందులోని పీచు మలాన్ని బరువుగా చేసి శరీరం నుంచి బయటకు పంపుతుంది. ఖర్జూరాలు మీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. ఇది మీ ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఖర్జూరం తీసుకోవడం వల్ల స్త్రీ, పురుషులిద్దరిలో లైంగిక శక్తి పెరుగుతుంది. ఇది ఆరోగ్యకరమైన గర్భధారణకు కూడా మద్దతు ఇస్తుంది.మీరు రోజులో ఎప్పుడైనా ఖర్జూరాన్ని తినవచ్చు. ఇది మీకు బలాన్ని ఇస్తుంది. ఖర్జూరాన్ని సరైన సమయానికి తింటే మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయి.

# జొన్నరొట్టె ఆరోగ్య ప్రయోజనాలు!



ప్రస్తుత కాలంలో ప్రజలు ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తూ.. పాతకాలపు ఆహారపు అలవాట్లను తిరిగి స్వీకరిస్తున్నారు. వాటిలో ఒకటి జొన్న రొట్టెలను తిరిగి ఆహారంలో భాగం చేసుకోవడం. జొన్న రొట్టెలకు ఉన్న పోషకాలతో పాటు మన ఆరోగ్యానికి అందించే ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పుడు వాటి గురించి వివరంగా తెలుసుకుందాం. జొన్న రొట్టెలలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు విరివిగా ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. రోజూ జొన్న రొట్టెలు తినడం వల్ల మన శరీరానికి కావాల్సిన శక్తి చక్కగా అందుతుంది. ఈ రొట్టెలు తినడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉండటమే కాకుండా శారీరక శక్తి తగ్గకుండా ఉంటుంది. జొన్నల్లో ఫైబర్ అధికంగా ఉండటం వలన జీర్ణవ్యవస్థను క్రమబద్ధంగా పనిచేయించే గుణం ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గించి పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియను సజావుగా చేయడం ద్వారా శరీరానికి తేలికగా ఉండే అనుభూతి కలుగుతుంది. జొన్న రొట్టెల్లో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇది త్వరగా ఆకలి వేయకుండా చేయడంతో పాటు కొంచెం తిన్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. దీని ద్వారా అధిక కేలరీల జోగుపై నియంత్రణ సాధించి అధిక బరువును నియంత్రించవచ్చు. అలాగే ఇది అనవసరమైన కొలెస్ట్రాల్ని తగ్గించడంలో దోహదం చేస్తుంది. జొన్న రొట్టెలలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది.

## ఆ సమస్యలకు బ్రహ్మాస్త్రం లాంటిది



బీట్‌రూట్‌ను చాలా మంది దీని రుచిని ఇష్టపడరు.. కానీ దాని పోషక విలువలు తెలిసిన వారు తమ రోజువారీ ఆహారంలో ఖచ్చితంగా చేర్చుకుంటారు. బీట్‌రూట్ తీసుకోవడం వల్ల మలబద్ధకం, ఊబకాయం, అలసట వంటి సమస్యల నుంచి ఉపశమనాన్ని కలిగిస్తుంది.. శరీరాన్ని దృఢంగా చేస్తుంది.భూగర్భంలో పండించే బీట్‌రూట్‌లో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అందుకే.. మంచి ఆరోగ్యం కోసం బీట్‌రూట్ తప్పనిసరిగా తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తుంటారు.. దుంప జాతికి చెందిన బీట్‌రూట్‌లలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి.. ఇవి మన ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో.. రోగాలు రోగాలను దూరం చేయడంలో సహాయపడతాయి.. అయితే.. బీట్‌రూట్‌ను అనేక విధాలుగా తీసుకోవచ్చు.. కూరగా, చట్నీగా.. సలాడ్ లేదా జ్యూస్‌గా తీసుకోవచ్చు.. ఇంకా పలు స్పెషల్ వంటకాలను కూడా తయారుచేసుకోవచ్చు.. అయితే.. బీట్‌రూట్‌ను చాలా మంది దీని రుచిని ఇష్టపడరు.. కానీ దాని పోషక విలువలు తెలిసిన వారు తమ రోజువారీ ఆహారంలో ఖచ్చితంగా చేర్చుకుంటారు. బీట్‌రూట్ తీసుకోవడం వల్ల మలబద్ధకం, ఊబకాయం, అలసట వంటి సమస్యల నుంచి ఉపశమనాన్ని కలిగిస్తుంది.. శరీరాన్ని దృఢంగా చేస్తుంది. బీట్‌రూట్‌లో కాల్షియం, ఐరన్, యాంటీఆక్సిడెంట్‌లతో సహా అనేక పోషకాలు ఉన్నాయి. మీరు 10 గ్రాముల బీట్‌రూట్ తింటే.. మీకు 43 మిల్లీగ్రాముల కేలరీలు, 2 గ్రాముల కొవ్వు మాత్రమే లభిస్తుంది.. అంటే శరీర బరువు పెరగదు. ఇది మన శరీర అభివృద్ధికి చాలా ముఖ్యమైన పోషకమైన ప్రోటీన్లను కూడా పుష్కలంగా అందిస్తుంది.. బీట్ రూట్‌లలో బీటాలైన్లతోపాటు విటమిన్ సి, ఐరన్, పొటాషియం, ఫోలేట్, డైటరీ ఫైబర్ ఉంటాయి.. ప్రతిరోజూ ఉదయం బీట్‌రూట్ జ్యూస్ తాగితే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.. బీట్‌రూట్ తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.. ఇది అనేక రకాల వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని రక్షిస్తుంది. ముఖ్యంగా దాని జ్యూస్.. సలాడ్.. లేదా పచ్చిగా తిన్నా.. చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. తరచుగా మలబద్ధకం, పొట్ట సమస్యలతో బాధపడేవారు బీట్‌రూట్‌ను తప్పనిసరిగా తీసుకోవాలి.. ఎందుకంటే ఇందులో ఉండే ఫైబర్ మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీంతో బరువు కూడా తగ్గవచ్చు..బీట్‌రూట్ సహజ చక్కెరకు గొప్ప మూలం.. ఇది మన శరీరానికి శక్తిని అందించడానికి పనిచేస్తుంది. దీంతో అలసట దూరం అవుతుంది.మీరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నట్లయితే, మీరు బీట్‌రూట్ సలాడ్ లేదా జ్యూస్‌ని తప్పనిసరిగా తీసుకోవాలి.. ఇలా చేయడం ద్వారా మీ బీపీ కొద్ది రోజుల్లోనే అదుపులో ఉంటుంది.తరచుగా అలసట లేదా బలహీనత గురించి ఫిర్యాదు చేసే వారికి బీట్‌రూట్ దివ్యౌషధం కంటే తక్కువ కాదు. బీట్‌రూట్ తినడం వల్ల రక్తం శుద్ధి అవుతుంది. రక్తహీనత సమస్య దూరమవుతుంది. ఇది శరీరంలో ఆక్సిజన్ స్థాయిని పెంచుతుంది. బీట్‌రూట్ మన అందానికి కూడా చాలా ముఖ్యమైనది.. ఇది జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.. ముఖంపై అద్భుతమైన మెరుపును తెస్తుంది. బీట్ రూట్ జ్యూస్ ఉదయం తీసుకోవడం చాలామంచిది.. ఒకవేళ తీసుకోలేకపోతే.. రోజులో ఎప్పుడైనా తీసుకోవచ్చు..

# బిజినెస్

## ఎంఎఫ్‌లకు 'ఈక్విటీ' ధమాకా




గత ఏడాది (2024) దేశంలోని ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ)కు బాగానే కలిసొచ్చింది. ఈ పథకాల ద్వారా ఎంఎఫ్ పరిశ్రమ గత ఏడాది రికార్డు స్థాయిలో రూ. 3.94 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. అంతకు ముందు సంవత్సరం సమీకరించిన రూ. 1.61 లక్షల కోట్లతో పోలిస్తే ఇది రూ. 2.33 లక్షల కోట్లు ఎక్కువ. దీంతో 2024 డిసెంబరు నాటికి ఈక్విటీ పథకాల ఎంఎఫల నిర్వహణలోని ఆస్తుల విలువ (ఏయూఎం) రూ. 30.57 లక్షల కోట్లకు చేరింది. 2023 డిసెంబరుతో పోలిస్తే ఇది రూ. 8.77 లక్షల కోట్లు ఎక్కువ. గత ఏడాది ఈక్విటీ పథకాల్లోకి వచ్చిన రూ. 3.94 లక్షల కోట్ల పెట్టుబడుల్లో రూ. 2.5 లక్షల కోట్లు క్రమానుగత పెట్టుబడుల (సిప్) ద్వారా సమకూరాయి. అయితే ప్రస్తుత సంవత్సరం (2025) ఈ పెట్టుబడులు అంత ఆశాజనకంగా కనిపించడం లేదు. మార్కెట్ ఆటుపోట్ల కారణంగా గత ఏడాది డిసెంబరు నుంచే ఈ పథకాల్లోకి పెట్టుబడుల వేగం తగ్గినట్టు జెర్మినేట్ ఇన్వెస్టర్ సర్వీసెస్ సీఈఓ సంతోష్ జోసెఫ్ చెప్పారు. సాధారణంగా ఈ పథకాల్లోకి పెట్టుబడులు మార్కెట్ పనితీరుపై ఆధారపడి ఉంటాయి. ప్రస్తుతం స్టాక్ మార్కెట్ తీవ్ర ఆటుపోట్లు ఎదుర్కొంటోంది. దీంతో ఈ సంవత్సరం కొత్త ఈక్విటీ పథకాలు కూడా మార్కెట్‌కు పెద్దగా రాకపోవచ్చని భావిస్తున్నారు. అయితే దీర్ఘకాలిక మదుపరులకు మాత్రం ప్రస్తుత మార్కెట్ అత్యంత అనువైందనే అంచనాలు వినిపిస్తున్నాయి.

## ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ప్రారంభమైన ఫైర్ వాటర్ నియో



ఇప్పటికే హైటెక్ సిటీ, మియాపూర్‌లలో కార్యకలాపాలు నిర్వహిస్తోన్న ప్రీమియం ఫైన్ డైనింగ్ రెస్టారెంట్ ఫైర్ వాటర్ నియో తమ తాజా రెస్టారెంట్‌ను ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వద్ద ప్రారంభించింది. ఈ బార్, కిచెన్ భారతీయ, అంతర్జాతీయ వంటకాలతో పాటుగా వైవిధ్యమైన కాక్‌టైల్ మెనూ అందించనుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి తెలిపారు. దాదాపు 150 సీటర్ సామర్థ్యం కలిగిన ఈ రెస్ట్రో బార్‌లో 120 సీటర్ల మల్టీపర్పస్ హాల్ కూడా ఉంది. ఫైర్ వాటర్‌లో లగ్జరీ, సమకాలీన గ్లోబల్ కంఫర్ట్ ఫుడ్‌ను తీసుకువస్తున్నామన్న విష్ణు వర్ధన్ రెడ్డి, యూరోపియన్, ఇండియన్ వంటకాలను అందించనున్నామన్నారు. 2013లో తమ తొలి రెస్టారెంట్ హైదరాబాద్‌లో ప్రారంభమైందన్న ఆయన అసాధారణ భోజన అనుభవాలను నగరవాసులకు అందించడంతో పాటుగా అతిథులకు ఎన్నటికీ నిలిచిపోయే అనుభవాలను తాము సృష్టిస్తున్నామన్నారు. తమ బార్ అండ్ కిచెన్‌లో కాక్‌టైల్స్ ఓ కాన్వాస్‌లా రూపొందిస్తామంటూ ప్రతి కాక్‌టైల్‌నూ కళాత్మకంగా రూపొందిస్తామన్నారు. స్థానికతకు పెద్దపీట వేస్తూనే అంతర్జాతీయ రుచులను వీటిలో అందిస్తామన్నారు. చింతపండు కాస్త జోడించి, అసలైన తెలంగాణా రుచులను అందించేలా 'పోలా, అదిరిపోలా', నిమ్మ, తేనె తో పాటుగా చాయ్%-%స్పైస్డ్ బోర్బన్‌తో చేసిన 'వీడు మగాడురా బుజ్జి' వంటి ప్రాంతీయ కాక్‌టైల్స్‌తో పాటుగా పికెల్ టికెల్, స్మోకీ మనహటన్ వంటి సిగ్నేచర్ డ్రింక్స్ కూడా అందిస్తున్నామన్నారు. నానక్‌రామ్‌గూడాలోని ద డిస్ట్రిక్ట్ లెవల్ 12లో ఉన్న ఈ ప్రీమియం లగ్జరీ రెస్ట్రో బార్ మధ్యాహ్నం 12.30 గంటల నుంచి రాత్రి 11.30 గంటల వరకూ తెరిచి ఉంటుంది.

# టిక్‌టాక్ కొనుగోలు రేసులో యూట్యూబర్, సాఫ్ట్‌వేర్ కంపెనీ

టిక్‌టాక్‌ను కొనాలని తనకు చాలా ఆసక్తిగా ఉందని ప్రముఖ అమెరికన్ యూట్యూబర్ మిస్టర్ బీస్ట్ ప్రకటించారు. అమెరికాలో చైనా సోషల్ మీడియా యాప్ టిక్‌టాక్ వ్యాపారాన్ని కొనేందుకు చాలామందే పోటీపడుతున్నారు. ఈ జాబితాలో ప్రఖ్యాత అమెరికా కంపెనీలు, బిలియనీర్లతో పాటు ఒక విఖ్యాత యూట్యూబర్ కూడా ఉన్నాడు. ఆ వివరాలు తెలియాలంటే ఈ కథనాన్ని చదవాల్సిందే. టిక్‌టాక్‌ను కొనాలని తనకు చాలా ఆసక్తిగా ఉందని ప్రముఖ అమెరికన్ యూట్యూబర్ మిస్టర్ బీస్ట్ ప్రకటించారు. టిక్‌టాక్‌కు కొత్త సీఈఓగా అవకాశం లభిస్తే తాను సంతోషిస్తానన్నారు.ఒక ప్రైవేట్ జెట్‌లో కూర్చుని మిస్టర్ బీస్ట్ ఈ కామెంట్స్ చేశారు. మిస్టర్ బీస్ట్ ప్రపంచంలోని టాప్ యూట్యూబర్లలో ఒకరు. ఆయన యూట్యూబ్ ఛానల్‌కు కోట్లాది మంది సబ్‌స్క్రయిబర్లు ఉన్నారు. ఆయన పోస్ట్ చేసే ఒక్కో వీడియోకు కోట్లాది వ్యూస్ వస్తుంటాయి. మిస్టర్ బీస్ట్ తన కొత్త ఫాలోవర్లలో పలువురిని ఎంపిక చేసి లక్షలాది రూపాయల ప్రైజులు ఇస్తుంటారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు ఎలాన్ మస్క్. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం కోసం డొనాల్డ్ ట్రంప్‌కు భారీగా విరాళాలను మస్క్ ఇచ్చారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యారు. అమెరికా ప్రభుత్వంలోని గవర్నమెంట్ ఎఫిషియెన్సీ విభాగం (డోజ్) సారథిగా మస్క్ నియమితులు అయ్యారు. ట్రంప్‌కు సన్నిహితుడు కావడంతో మస్క్‌కే టిక్‌టాక్‌ను అమ్మేయాలని చైనా ప్లాన్ చేస్తోందట. ఇప్పటికే మస్క్ చేతిలో ఎక్స్ (ట్విట్టర్) ఉంది. దానికి టిక్‌టాక్ తోడైతే .. అపర కుబేరుడు మస్క్ సోషల్ మీడియా వ్యాపారం మరింత జోరును అందుకుంటుంది. ఒరాకిల్.. ప్రపంచ ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ కంపెనీ. ఇది మొదటి నుంచీ ట్రంప్ బాగా మద్దతు అందిస్తోంది. ట్రంప్‌కు అత్యంత సన్నిహితుల్లో ఒరాకిల్ చైర్మన్ లారీ ఎలిసన్ ఒకరు. టిక్‌టాక్ కంపెనీ ప్రధాన సర్వర్ ప్రొవైడర్‌లలో ఒరాకిల్ కంపెనీ ఒకటి. బిలియన్ల కొద్దీ టిక్‌టాక్ వీడియోలను స్టోర్ చేసేది ఒరాకిల్ కంపెనీ డేటా సెంటర్‌లోనే. అందుకే తాము సైతం టిక్‌టాక్‌ను కొనేందుకు రెడీ అని ఒరాకిల్ చైర్మన్ లారీ ఎలిసన్ ప్రకటించారు. తమకు సొంత డేటా సెంటర్లు, సర్వర్ల వ్యవస్థలు ఉన్నందున.. టిక్‌టాక్ నిర్వహణ చాలా ఈజీని అని ఆయన వెల్లడించారు. టిక్‌టాక్ పూర్తి బ్యాన్ చేయడం కంటే, తమ లాంటి కంపెనీకి ఇస్తే బెటర్ అని లారీ ఎలిసన్ వాదిస్తున్నారు. టిక్‌టాక్‌పై అమెరికాలో బ్యాన్ పడకుండా ఆపిన వ్యక్తుల్లో ఈయన కూడా ఉన్నారట. ఒకవేళ టిక్‌టాక్ బ్యాన్ అయితే, దాని నుంచి వచ్చే సర్వర్ల నిర్వహణ ఆర్డర్ ఆగిపోతుందని ఒరాకిల్ కంపెనీ పెద్దలకు బాగా తెలుసు. టిక్‌టాక్ పేరెంట్ కంపెనీ బైట్‌డాన్స్ చైనా కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తుంటుంది. అమెరికాలోని టిక్ టాక్ వ్యాపారాన్ని ఏదైనా అమెరికా కంపెనీకి అమ్మేయాలని ఓ కోర్టు ఆదేశాలిచ్చింది. దీనికి ఈ ఏడాది జనవరి 19 వరకు గడువు ఇచ్చింది. అయితే ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే ఇందుకోసం టిక్‌టాక్‌కు 75 రోజుల గడువు ఇస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను విడుదల చేశారు. అంటే ఈ ఏడాది ఏప్రిల్ 10లోగా టిక్‌టాక్ అమెరికా వ్యాపారాన్ని అమ్మేయాలి. దాని 50 శాతం యాజమాన్య హక్కులు అమెరికా కంపెనీకే ఉండాలని ట్రంప్ స్పష్టం చేశారు. దీన్ని ఎవరు కొంటారో వేచిచూడాలి.




# ద్విచక్ర వాహనాలు లగ్జరీ కాదు



ప్రస్తుత భారత మార్కెట్లో ద్విచక్ర వాహనాలు లగ్జరీ వస్తువు ఏ మాత్రం కాదని, వాటిపై పన్ను తగ్గించాలని హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్‌ఎంఎస్‌ఐ) డైరెక్టర్ (సేల్స్, మార్కెటింగ్) యోగేశ్ మాథుర్ అన్నారు. భరించగల స్థాయి అనేది ఒక సమస్య కావడంతో వచ్చే ఏడాది పరిశ్రమ ఒక అంకె వృద్ధికి దిగజారే ముప్పును ఎదుర్కొంటున్న విషయం ఆయన గుర్తు చేశారు. మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి ఆదాయపు పన్ను రేట్లను హేతుబద్ధీకరించడం కూడా అవసరమని ఆయన నొక్కి చెప్పారు. గ్రామీణ మార్కెట్లలో డిమాండ్ తగ్గినందు వల్ల ఈ ఏడాది స్కూటర్, మోటార్ సైకిళ్ల అమ్మకాలు ప్రోత్సాహకరంగా లేవని మాథుర్ చెప్పారు. 350 సీసీ వరకు టూ వీలర్లను ప్రభుత్వం 28 శాతం జీఎసటీ శ్లాబ్‌లో పెట్టగా ఆ పై సామర్థ్యం గల వాహనాలకు 3 శాతం సెస్ కూడా అదనంగా విధిస్తోంది. ఫలితంగా అధిక సామర్థ్యం గల టూ వీలర్లపై పన్ను 31 శాతం వరకు ఉంటోంది. ఈ పన్ను భారాన్ని తగ్గించడం వల్ల టూవీలర్ పరిశ్రమకు భారీ ఊరట లభిస్తుందని మాథుర్ అన్నారు. గత ఏడాది ఆటో మొబైల్ ఎగుమతుల్లో 19 శాతం వృద్ధి నమోదైంది. ద్విచ క్ర వాహన ఎగుమతులు పెరగడం ఇందుకు కారణం. 2023 లో 42,85,809 వాహనాలు విక్రయించగా 2024లో మొత్తం 50,98,810 వాహనాలు విక్రయించినట్టు భారత ఆటోమొబైల్ ఉత్పత్తిదారుల సంఘం (సియామ్) గణాంకాలు తెలుపుతున్నాయి. ప్రధానంగా లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాల్లో భారత వాహనాలకు డిమాండ్ పెరిగిందని సియామ్ డైరెక్టర్ జనరల్ రాజేశ్ మీనన్ అన్నారు.

# స్పోర్ట్స్

## మైదానంలోకి గబ్బర్..! టీమిండియా తరఫున బరిలోకి దిగనున్న శిఖర్ ధవన్



శిఖర్ ధవన్ తన కెరియర్‌లో 164 వన్డే మ్యాచులు ఆడాడు. 44 సగటు, 91.35 స్ట్రయిక్ రేట్‌తో 6,793 పరుగులు చేశాడు. ఇందులో 17 సెంచరీలు, 39 హాఫ్ సెంచరీలున్నాయి. అత్యధిక వ్యక్తిగత స్కోర్ 143. ఇక 38 టెస్టుల్లో 40.61 సగటు, 67 స్ట్రయిక్ రేట్‌తో 2,315 పరుగులు చేశాడు. ఇందులో ఏడు సెంచరీలు, మరో ఐదు హాఫ్ సెంచరీలున్నాయి. టెస్టుల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు 190. ఇక 68 టీ20ల్లో మ్యాచులు డాడు. 126.36 స్ట్రయిక్ రేట్‌తో 1,759 పరుగులు చేశాడు. ఇందులో 11 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. త్యధిక వ్యక్తిగత స్కోరు 92. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో 221 మ్యాచులు ఆడాడు. 6,769 పరుగులు సాధించాడు. ఇందులో రెండు సెంచరీలు, మరో 51 హాఫ్ సెంచరీలున్నాయి. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన శిఖర్ ధవన్ మళ్లీ వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ జట్టులో భారత జట్టు తరఫున ఆడనుండడంపై జట్టు కో ఓనర్ సుమంత్ బహల్ హర్షం వ్యక్తం చేశారు. ధవన్ చేరికతో జట్టు మరింత స్ట్రాంగ్‌గా మారిందన్నారు. వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ తొలి టైటిల్‌ను భారత్ గెలిచిన విషయం తెలిసిందే. ఈ సారి టైటిల్‌ను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తామన్నారు. పాత ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడంతో పాటు కొత్త ఆటగాళ్లను తీసుకోవడం ద్వారా మరింత బలోపేతం అవుతుందన్నారు. ఇక డబ్ల్యూసీఎల్ వ్యవస్థాపకుడు హర్షిత్ తోమర్ సైతం ధవన్ ఎంట్రీపై ఆనందం వ్యక్తం శారు. ధవన్ రాకతో లీగ్ ప్రాముఖ్యత పెరుగుతుందన్నారు. క్రికెట్ పునరుత్తేజమవుతుందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులను ఆకట్టుకునేలా టోర్నీని నిర్వహిస్తామని తెలిపారు. ధవన్ మాట్లాడుతూ క్రికెట్ పట్ల తనకున్న ప్రేమను కొనసాగించేందుకు ఇలాంటి టోర్నీలు ప్రేరణ ఇస్తాయని తెలిపాడు.

రెండో ఎడిషన్‌లో వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ మ్యాచులు జులైలో జరుగనున్నాయి. తొలి మ్యాచ్ ఇంగ్లాండ్ పాకిస్థాన్ మధ్య జరుగనున్నది. జులై 20న భారత జట్టు పాకిస్థాన్‌తో తొలి మ్యాచ్ ఆడుతుంది. మ్యాచులన్నీ యూకేలో జరుగనున్నాయి. ఇక టీమ్‌లో యువరాజ్ సింగ్, యూసుఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్, ఆర్పీ సింగ్, హర్భజన్ సింగ్, ధావన్ కులకర్ణి, పవన్ నేగి, వినయ్ కుమార్, రాబిన్ ఊతప్ప, నమన్ ఓజా, సౌరభ్ తివారి, సురేశ్ రైనా, అంబటి రాయుడు తదితర క్రికెటర్లు ఉన్నారు.

## వెండీస్ స్పిన్నర్ సూపర్ షో.. రెండో టెస్టులో పాక్ ఓటమి




ముల్తాన్: పాకిస్తాన్‌తో జరిగిన రెండో టెస్టులో 120 రన్స్ తేడాతో వెస్టిండీస్ విజయం సాధించింది. ఇవాళ ఆట మూడవ రోజున పాకిస్థాన్‌ను 133 రన్స్‌కే ఆలౌట్ చేసింది విండీస్. స్పిన్నర్ జోమెల్ వారికన్ అద్భుత బౌలింగ్‌తో పాక్ బ్యాటర్లు తోకముడిచారు. దాదాపు 34 ఏళ్ల తర్వాత పాకిస్థాన్ గడ్డపై టెస్టు మ్యాచ్‌లో వెస్టిండీస్ విజయాన్ని నమోదు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో వారికన్ 27 రన్స్ ఇచ్చి అయిదు వికెట్లు తీసుకున్నాడు. దీంతో ఈ సిరీస్‌లో అతని ఖాతాలోకి 19 వికెట్లు చేరాయి. ఈ ఓటమితో పాకిస్థాన్.. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ టేబుల్‌లో దిగువ స్థానానికి పడిపోయింది. సోమవారం 4 వికెట్లకు 76 రన్స్ వద్ద బ్యాటింగ్ ప్రారంభించిన పాకిస్థాన్.. ప్రారంభంలోనే ఓవర్‌నైట్ బ్యాటర్లను కోల్పోయింది. ముల్తాన్ మైదానంలో జరిగిన ఫస్ట్ టెస్టులో.. వెస్టిండీస్ 127 రన్స్ తేడాతో ఓడిన విషయం తెలిసిందే. అయితే రెండో టెస్టును అదే వేదికపై ఆడినా.. విండీస్ స్పిన్నర్ వారికన్ ఉచ్చులో పాక్ బ్యాటర్లు పడిపోయారు. ఈ ఓటమితో డబ్ల్యూటీసీ టేబుల్‌లో పాక్ 9వ స్థానాన్ని, విండీస్ 8వ స్థానాన్ని ఖరారు చేసుకున్నాయి. ఇప్పటికే ఆస్ట్రేలియా, సౌత్ ఆఫ్రికా ఫైనల్‌కు క్వాలిఫై అయిన విషయం తెలిసిందే.

## స్మృతి మందానాకు ఐసీసీ వన్డే మహిళా క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు




ముంబై: భారత మహిళా బ్యాటర్ స్మృతి మందానాకు.. 2024 ఐసీసీ వన్డే క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు దక్కింది. గత ఏడాది వన్డే క్రికెట్‌లో స్మృతి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. 2024లో ఆమె రన్‌మెషీన్‌లా స్కోర్ చేసింది. కేవలం 13 వన్డేల్లో 747 రన్స్ చేసిందామె. భారత జట్టు విజయాల్లో బ్యాటర్ స్మృతి కీలక పాత్ర పోషించింది. జూన్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో ఇండియా 3-0 తేడాతో గెలవడంలో స్మృతి కీలకంగా నిలిచింది. అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో.. తుది వన్డేల్లో సెంచరీతో చెలరేగింది. డిసెంబర్‌లో ఆస్ట్రేలియాతో పెర్త్‌లో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసి తన సత్తా చాటిందామె. మహిళ వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో .. స్మృతి మందానా కొత్త స్టాండర్డ్‌ను నెలకొల్పింది. ఓ క్యాలెండర్ సంవత్సరంలో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా నిలిచింది. 2024లో ఆమె 13 మ్యాచుల్లో 747 రన్స్ చేసింది. దీంతో మహిళల వన్డేల్లో లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ మందానా.. లీడింగ్ రన్ స్కోరర్‌గా నిలిచింది. లౌరా వోల్వార్డ్ 697, టమ్మీ బీమౌంట్ 554, హేలే మాథ్యూస్ 469 రన్స్‌తో ఆ తర్వాత స్థానాల్లో ఉన్నారు. మందానా 57.86 సగటుతో బ్యాటింగ్ చేసింది. ఆమె స్ట్రయిక్ రేట్ 95.15గా ఉంది. దూకుడు ఆటతీరుతో ఇండియన్ టాప్ ఆర్డర్ బ్యాటర్లలో ఆమె ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకున్నది. గత ఏడాది స్మృతి మందానా.. నాలుగు వన్డే సెంచరీలు నమోదు చేసింది. మహిళల క్రికెట్‌లో ఇదో కొత్త రికార్డు. 2004లో వన్డేల్లో వందకుపైగా బౌండరీలను బాదింది. వీటిల్లో 95 ఫోర్లు, ఆరు సిక్సర్లు ఉన్నాయి.






# గెట్ రెడీ..

## నాగచైతన్య, సాయిపల్లవి తండేల్ ట్రైలర్ లాంచ్ ఎక్కడో తెలుసా..?

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య -సాయిపల్లవి కాంబోలో వస్తోన్న రొమాంటిక్ డ్రామా ప్రాజెక్ట్ తండేల్ చందూ మొండేటి డైరెక్ట్ చేస్తోన్న ఈ మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక్కొక్క పాటలను విడుదల చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇక మూవీ లవర్స్, అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తండేల్ ట్రైలర్ అప్‌డేట్ అందించారు మేకర్స్. తండేల్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను వైజాగ్ శ్రీరామ పిక్చర్ ప్యాలెస్ (రామ టాకీస్ రోడ్) వద్ద నిర్వహించనున్నారు. జనవరి 28 సాయంత్రం 5 గంటల నుంచి ఈవెంట్ ఉండబోతుందని తెలియజేశారు మేకర్స్. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న తండేల్ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## 'హరి హర వీరమల్లు' నుంచి బాబీ డియోల్ ఫస్ట్ లుక్ రిలీజ్

నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా రెండు పార్ట్‌లుగా రాబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఫస్ట్ పార్ట్ శరవేగంగా షూటింగ్ కంప్లీట్ చేసుకుంటుంది. మరోవైపు ఈ సినిమాను 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. ఇక విడుదల తేదీ దగ్గర పడడంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు మేకర్స్. ఇప్పటికే మూవీ నుంచి పవన్ కళ్యాణ్ పాడిన ఫస్ట్ సింగిల్ 'మాట వినాలి' అనే పాటను వదిలిన చిత్రబృందం తాజాగా విలన్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమాలో విలన్ పాత్రలో నటిస్తున్న బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ బర్త్‌డే నేడు. ఈ సందర్భంగా మూవీ నుంచి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. బాబీ ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



## బ్రిటిష్ కాలంనాటి కథ

### రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. 'వీడీ 14' వర్కింగ్ టైటిల్‌తో రూపొందిస్తున్న ఈ సినిమా తాలూకు సెట్‌వర్క్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ సోషల్‌మీడియా ద్వారా స్పందిస్తూ 'పీరియాడిక్ యాక్షన్ డ్రామా ఇది. బ్రిటిష్ పాలన కాలం నేపథ్యంలో వచ్చిన చిత్రాల్లో ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయని కథాంశం. విజయ్ పాత్ర నవ్యరీతిలో సాగుతుంది. యథార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కించబోతున్నాం' అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, రచన-దర్శకత్వం: రాహుల్ సంకృత్యాన్.




## ప్రభాస్ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్.. 'కన్నప్ప' నుంచి ఫస్ట్ లుక్ అప్‌డేట్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు కుటుంబం నుంచి వస్తున్న ఈ మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ని ప్రకటించింది. ఈ మూవీ నుంచి ప్రభాస్ ఫస్ట్ లుక్‌ని ఫిబ్రవరి 3న విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ అందుకుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com